VELTHURU TELUGU DAILY

# వెలుతురు

తెలుగు దిన పత్రిక

రంగారెడ్డి, నల్గొండ : శనివారం 19.09.2026

సంపుటి : 09 సంచిక : 98, పేజీలు : 12 , వెల:రూ . 5/-

SRI SHANTHI PUBLICATIONS PUBLISHED FROM TELANGANA | ANDHRAPRADESH

www.velthuru.com

## రైతన్నకు ప్రభుత్వం వెన్నుదన్ను

హైదరాబాద్, వెలుతురు సెప్టెంబర్ 18:

## కేంద్ర మంత్రి శివరాజ్‌సింగ్
# చౌహాన్‌తో సీఎం రేవంత్ రెడ్డి భేటీ

- మిగిలిన 9.56 లక్షల పీఎంఏవై-జీ ఇళ్లను మంజూరు చేయాలని విజ్ఞప్తి
- ఎల్నినో ప్రభావం నేపథ్యంలో రాష్ట్రానికి కేంద్ర సహకారం కోరిన ముఖ్యమంత్రి

**హైదరాబాద్, వెలుతురు సెప్టెంబర్ 18:**
హైదరాబాద్‌లోని మాదాపూర్‌లో కేంద్ర గ్రామీణాభివృద్ధి, వ్యవసాయ శాఖ మంత్రి శివరాజ్‌సింగ్ చౌహాన్‌ను ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా రాష్ట్రానికి సంబంధించిన పలు కీలక అంశాలపై కేంద్ర మంత్రితో సీఎం చర్చించారు. రాష్ట్ర మంత్రులు పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, తుమ్మల నాగేశ్వరరావు, ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి సంజయ్ జాజు తదితరులు సమావేశంలో పాల్గొన్నారు.ప్రధాన మంత్రి ఆవాస్ యోజన–గ్రామీణ్ (PMAY-G) కింద తెలంగాణకు తొలి విడతగా 2 లక్షల ఇళ్లను కేటాయించినందుకు కేంద్ర మంత్రికి సీఎం రేవంత్ రెడ్డి కృతజ్ఞతలు తెలిపారు.

▶ మిగతా 2లో

## ఎల్ నినో హెచ్చరికలను
# విస్మరించిన రాష్ట్ర ప్రభుత్వం

- రైతుల కష్టాలకు ప్రభుత్వ వైఫల్యమే కారణం: బీజేపీఎల్పీ నేత ఏలేటి మహేశ్వర్ రెడ్డి

**హైదరాబాద్ వెలుతురు సెప్టెంబర్ 18:**
రాష్ట్రంలో రైతులు ఎదుర్కొంటున్న తీవ్ర సంక్షోభం, కరెంటు కోతలు, ప్రాజెక్టుల నిర్వహణ వైఫల్యాలపై రాష్ట్ర ప్రభుత్వంపై బీజేపీ శాసనసభా పక్ష (బీజేపీఎల్పీ) నేత ఏలేటి మహేశ్వర్ రెడ్డి తీవ్ర స్థాయిలో ధ్వజమెత్తారు.ఎల్ నినో వస్తుందని కేంద్ర వాతావరణ శాఖ 6 నెలల ముందే హెచ్చరించినా ప్రభుత్వం ఎలాంటి ముందస్తు చర్యలు తీసుకోలేదని ఆరోపించారు.ఎల్ నినో ప్రభావంపై డాక్టర్ చిన్నారెడ్డి ఆధ్వర్యంలో 27 మందితో ఏర్పాటు చేసిన ఎక్స్‌పర్ట్ కమిటీ రూ.802.92 కోట్లతో ప్రతిపాదనలు చేసినా, ప్రభుత్వం వాటిని అమలు చేయలేదని

మండిపడ్డారు.మహబూబ్‌నగర్, గద్వాల, నారాయణపేట, నిజామాబాద్, నిర్మల్, ఆదిలాబాద్, కామారెడ్డి జిల్లాలలో సరైన ప్రణాళిక అమలు చేయకపోవడం వల్లే రైతులు తీవ్రంగా నష్టపోయారని తెలిపారు. రాష్ట్రంలో భూగర్భ జలాలు పాతాళానికి పోయినా, రైతులు లక్షలు వెచ్చించి వేసుకున్న బోరు బావులను నమ్ముకుంటే కరెంటు కోట్లు తీవ్ర ఇబ్బందికరంగా మారాయని విమర్శించారు.

## ఏప్రిల్ నాటికి పనులు పూర్తి కావాల్సిందే...

- గత పుష్కరాల్లో తలెత్తిన సవాళ్లు ఈసారి పునరావృతం కావొద్దు
- ప్రత్యేక కార్యాచరణను సిద్ధం చేసుకుని సమష్టిగా ఏర్పాట్లు చేయండి
- గోదావరి పుష్కరాలు-2027" కేబినెట్ సబ్ కమిటీ సమావేశంలో అధికారులకు మంత్రి శ్రీధర్ బాబు ఆదేశాలు

**హైదరాబాద్ వెలుతురు సెప్టెంబర్ 18:**

కుంభమేళా తరహాలోనే రాబోయే గోదావరి పుష్కరాలను నిర్వహించాలన్నది రాష్ట్ర ప్రభుత్వ సంకల్పమని, అందుకు అనుగుణంగా వచ్చే ఏప్రిల్ నాటికి పనులు పూర్తయ్యేలా ప్రత్యేక కార్యాచరణను సిద్ధం చేసుకుని సమష్టిగా ముందుకెళ్లాలని అధికారులను మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు ఆదేశించారు.

## ఫాస్ట్ ట్రాక్ లో 22-ఏ పరిష్కారం

- ఉన్నత స్థాయి కమిటీ ఏర్పాటు
- 118 జీవో ప్రకారం 19నుంచి రెగ్యులరైజేషన్
- అసెంబ్లీలో రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి

**హైదరాబాద్ వెలుతురు సెప్టెంబర్ 18:**
గౌరవ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గారు శాసన సభలో చేసిన ప్రకటనకు

అనుగుణంగా 22–ఏ కు సంబంధించిన అన్ని అంశాలను ఫాస్ట్ ట్రాక్ లో పరిష్కరించడానికి ఉన్నత స్థాయి కమిటీని ఏర్పాటు చేసినట్లు శుక్రవారం నాడు శాసనసభలో రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి ప్రకటించారు.

## ల్‌నినో ప్రభావాన్ని ఎదుర్కొనేందుకు ప్రభుత్వం సమగ్ర కార్యాచరణ రూపొందించాలి

- రాజకీయ విమర్శలకు ఇది సమయం కాదు.. రాష్ట్ర ప్రయోజనాల కోసం ఐకమత్యంగా పనిచేయాలి
- బీజేఎల్పీ డిప్యూటీ ఫ్లోర్ లీడర్, ఎమ్మెల్యే పాయల్ శంకర్

**హైదరాబాద్, వెలుతురు సెప్టెంబర్ 18:**

## దానం నాగేందర్ పై హైకోర్టు అనర్హత వేటు ప్రజాస్వామ్య విజయం

- శాసన వ్యవస్థను అడ్డుపెట్టుకుని ప్రజాస్వామ్యాన్ని అపహాస్యం చేయాలనుకున్న కాంగ్రెస్ కు చెంప పెట్టు
- శాసన వ్యవస్థ విచక్షణాధికారంలో న్యాయ వ్యవస్థ జోక్యం చేసుకోవడం ప్రజాస్వామ్యానికి మంచిది కాదు
- కాంగ్రెస్ ప్రభుత్వానికి స్పీకర్ తలొగ్గడంవల్లే ఈ పరిస్థితి ఏర్పడింది
- కానీ శాసనసభ స్పీకర్ నిష్పక్షపాతంగా వ్యవహరించి ఉంటే నేడు ఈ పరిస్థితి తలెత్తేది కాదు
- పట్టపగలు దేశమంతా చూస్తుండగా హత్య చేసిన వ్యక్తిని నిర్దోషిగా ప్రకటించడం ఎంత తప్పో....ఒక పార్టీ నుండి గెలిచి ఆ పార్టీకి రాజీనామా చేయకుండా మరో పార్టీ నుండి పోటీ చేసినా అనర్హత వేటు వేయకపోవడం అంతే తప్పు
- ప్రజాస్వామ్యంలో పార్లమెంటరీ/శాసన వ్యవస్థే అత్యున్నతం
- ఆ వ్యవస్థే పక్షపాతంగా వ్యవహరించి తప్పుడు నిర్ణయాలు తీసుకుంటే అనివార్యంగా న్యాయ వ్యవస్థ జోక్యం చేసుకుని సరిదిద్దుతుందనడానికి ఇదే నిదర్శనం
- కాంగ్రెస్ పార్టీ తన స్వార్థ రాజకీయ ప్రయోజనాల కోసం మొత్తం వ్యవస్థలనే ధ్వంసం చేసేందుకు వెనుకాడటం లేదనేది తేట తెల్లమైంది
- ఇకనైనా రాజకీయాలకు, పార్టీలకు అతీతంగా శాసనసభ స్పీకర్ వ్యవహరించాలి
- పార్టీ ఫిరాయింపులకు పాల్పడిన ఎమ్మెల్యేలను అనర్హులుగా ప్రకటించాలి
- రాజ్యాంగ బుక్ ను పట్టుకుని షో చేసినంత మాత్రాన రాహుల్ గాంధీ

రాజ్యంగ పరిరక్షకుడు కాలేరు?

- రాజ్యాంగం ఏం చెబుతుందో దానిని అనుసరించాలనే సోయిుండాలి కదా
- తెలంగాణలో కాంగ్రెస్ ప్రభుత్వం స్పీకర్ పై ఒత్తిడి తెచ్చి శాసనసభ పరువు తీస్తుంటే పట్టించుకోరా?
- శాసనసభ వ్యవస్థను కాపాడేందుకు ప్రజాస్వామ్యవాదులంతా ముందుకు రావాలి
- కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్

**కరీంనగర్ వెలుతురు సెప్టెంబర్ 18:**

## గిరిజన ప్రాంతాలలో పోలీస్ నియామకాల్లో 75 శాతం రిజర్వేషన్ అమలు చేయాలి

- 2026 సివిల్ కానిస్టేబుల్ నియామకాల్లో ప్రత్యేక నిబంధనలు కొనసాగించాలి
- ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డికి వినతిపత్రం సమర్పించిన మంత్రి అడ్లూరి లక్ష్మణ్‌కుమార్, గిరిజన ఎమ్మెల్యేలు

**హైదరాబాద్, వెలుతురు సెప్టెంబర్ 18:**
గిరిజన ప్రాంతాల యువతకు ప్రభుత్వ ఉద్యోగాల్లో తగిన ప్రాతినిధ్యం కల్పించి, వారి సామాజిక, ఆర్థిక అభివృద్ధికి మరింత తోడ్పాటునందించాలనే ఉద్దే

శంతో 2026 పోలీస్ కానిస్టేబుల్ (SCT Civil Constable) నియామకాల్లో గిరిజన ప్రాంతాలకు సంబంధించిన పోస్టుల్లో 75 శాతం రిజర్వేషన్ అమలు చేయాలని రాష్ట్ర సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ ముఖ్యమంత్రి ఎ. రేవంత్‌రెడ్డి గారిని కోరారు.

## ఎల్‌నినోపై రాజకీయాలు వద్దు.. రైతులకు అందరం అండగా నిలవాలి

- మంత్రి పొన్నం ప్రభాకర్

**హైదరాబాద్ వెలుతురు సెప్టెంబర్ 18:**
శాసనసభలో బీజేపీ నేతల విమర్శలకు మంత్రి పొన్నం ప్రభాకర్ కౌంటర్ ఇచ్చారు.ఎల్‌నినో ప్రభావంతో తెలంగాణలో నెలకొన్న వర్షాభావ పరిస్థితులు రాష్ట్రం తెచ్చుకున్న సమస్య కాదని,త్యమని అన్నారు.

## రైతు సంక్షేమంలో దేశానికే ఆదర్శంగా తెలంగాణ మోడల్

- పలు పథకాల్లో దేశంలోనే ప్రథమస్థానంలో తెలంగాణ
- రైతు నేస్తం సేవలను ప్రశంసించిన కేంద్ర వ్యవసాయ మంత్రి శివరాజ్‌సింగ్ చౌహాన్
- 100 ఎపిసోడ్ల పూర్తి సందర్భంగా కాఫీ టేబుల్ బుక్ ఆవిష్కరణ
- రాష్ట్రవ్యాప్తంగా ఎఫ్ఎఫ్ఎస్ అమలు చేస్తున్న ఏకైక రాష్ట్రం తెలంగాణ

**హైదరాబాద్, వెలుతురు సెప్టెంబరు 18:**

# మోదీజీ థ్యాంక్స్

- గ్రామీణ ప్రాంతాలకు మరో 2 లక్షల ఇండ్లు మంజూరు చేయడంపట్ల కేంద్ర మంత్రి బండి సంజయ్ హర్షం
- ఇప్పటికే పట్టణాలకు 1.13 లక్షలు ఇండ్లు మంజూరు చేసిన కేంద్రం
- గత బీఆర్ఎస్ ప్రభుత్వం పేదవాడికి ఇండ్లు రాకుండా అడ్డుకుంది

- కేంద్రం ఇచ్చిన నిధులను సైతం దారి మళ్లించింది

**హైదరాబాద్ వెలుతురు సెప్టెంబర్ 18:**

## అసెంబ్లీలో చర్చ ఏకపక్షం.. రూ.23 లక్షల కోట్ల భూముల అక్రమాలపై శ్వేతపత్రం విడుదల చేయాలి

- బీజేపీ డిమాండ్

**హైదరాబాద్ వెలుతురు సెప్టెంబర్ 18:**
తెలంగాణ అసెంబ్లీలో 22ఏ మరియు నిషేధిత భూముల అంశంపై జరిగిన లఘుచర్చ సందర్భంగా ప్రభుత్వం వ్యవహరించిన తీరుపై భారతీయ జనతా పార్టీ (బీజేపీ) తీవ్ర అభ్యంతరం వ్యక్తం చేసింది. ఈ మేరకు భూ అక్రమాలు, ధరణి పోర్టల్ లోపాలు మరియు ప్రభుత్వ తీరును ఎత్తిచూపుతూ విడుదల చేశారు. అసెంబ్లీలో రెవెన్యూ మంత్రి 4 గంటలు, ముఖ్య మంత్రి 3 గంటలు మాట్లాడినప్పటికీ, ప్రతిపక్ష

బీజేపీకి క్లారిఫికేషన్‌లు అడగడానికి అవకాశం ఇవ్వకపోవడం సభా నియమాలను ఉల్లంఘించడమే. ఇది ప్రభుత్వం అసెంబ్లీని ఏకపక్షంగా నిర్వహిస్తోందనడానికి నిదర్శనం.

# రైతన్నకు ప్రభుత్వం వెన్నుదన్ను

- పదేళ్ల బీఆర్ఎస్ వైఫల్యాలకు ఇప్పుడు ఎల్ నినో తోడు
- వాతావరణ ముప్పుపై ముందుగానే అన్న దాతలను అప్రమత్తం చేశాం
- ప్రజల దాహార్తి తీర్చడానికే తొలి ప్రాధాన్యం
- కృష్ణా జలాల్లో తెలంగాణ న్యాయమైన వాటాను సాధించి తీరుతాం
- గత పాలకుల తప్పిదాలతోనే మేడిగడ్డ నిరుపయోగం
- పాలమూరు–రంగారెడ్డిని పూర్తి చేయలేదు..
- పెండింగ్ ప్రాజెక్టులన్నింటినీ పూర్తిచేస్తాం
- శాసనసభలో మంత్రి కెప్టెన్ ఎన్. ఉత్తమ్‌కుమార్‌రెడ్డి

**హైదరాబాద్, వెలుతురు సెప్టెంబర్ 18:**

ఆకాశం కరుణించకపోయినా అన్నదాత ఆశలు ఎండి పోనివ్వబోమని, వర్షాభావం ఎంతటి పరీక్ష పెట్టినా రైతాంగానికి రాష్ట్ర ప్రభుత్వం వెన్నుదన్నుగా నిలుస్తుందని నీటిపారుదల, పౌర సరఫరాల శాఖ మంత్రి కెప్టెన్ ఎన్. ఉత్తమ్‌కుమార్‌రెడ్డి స్పష్టం చేశారు. ప్రస్తుత నీటి సంక్షోభం వెనుక ఒక్క ప్రకృతి ప్రతికూలత మాత్రమే లేదని, పదేళ్ల బీఆర్ఎస్ పాలనలో సాగునీటి రంగానికి జరిగిన అన్యాయం, అసంపూర్ణంగా మిగిలిన పథకాలు, లోపభూయిష్ట నిర్మాణాలు, అస్తవ్యస్త జల నిర్వహణకు ఇప్పుడు ఎల్ నినో తీవ్రత తోడైందని పేర్కొన్నారు. పరిస్థితిని సాకుగా చూపి బాధ్యత నుంచి తప్పుకోబోమని, తాగునీటి భద్రత, నిలిచిన పంటల పరిరక్షణ, కృష్ణా జలాల్లో తెలంగాణ హక్కుల సాధన లక్ష్యంగా చిత్తశుద్ధితో పనిచేస్తున్నామని ప్రకటించారు.శుక్రవారం రాష్ట్ర శాసన సభలో ఎల్ నినో ప్రభావంపై జరిగిన స్వల్పకాలిక చర్చలో మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి మాట్లాడారు. ఎల్ నినో కారణంగా వర్షాలు ఆలస్యం కావడం, వానల మధ్య సుదీర్ఘ విరామాలు ఏర్పడటం, జలాశయాలు–చెరువుల్లో నిల్వలు తగ్గిపోవడం వల్ల పంటలు, గ్రామీణ ఆర్థిక వ్యవస్థ, ప్రజల తాగునీటి భద్రత ఒకేసారి ఒత్తిడిని ఎదుర్కొంటున్నాయని వివరించారు. విత్తనాలు వేసే కీలక సమయంలో వాన అందకపోవడం రైతుకు కేవలం ప్రకృతి సమస్య కాదని, అది పెట్టుబడి, అప్పు, కుటుంబ భవిష్యత్తుతో ముడిపడిన జీవన ప్రశ్న అని అన్నారు."ఎల్ నినో ప్రకృతి సహజమైన వాతావరణ పరిణామం. దానిని ఆపడం మన చేతుల్లో లేకపోయినా, దాని ప్రభావాన్ని తగ్గించేందుకు ముందుగానే సిద్ధపడటం బాధ్యతాయుత పాలనకు నిదర్శనం. అందుకే అంతర్జాతీయ వాతావరణ సంస్థల హెచ్చరికలు అందిన వెంటనే వ్యవసాయ, నీటిపారుదల శాఖలను అప్రమత్తం చేశాం. వర్షపాతం తగ్గే అవకాశం, సాగునీటి లభ్యత, పంటల ఎంపికపై రైతులకు ముందస్తు సమాచారం అందించాం" అని తెలిపారు.ఈ ఏడాది నైరుతి రుతుపవనాలు రాష్ట్రంలోని మొత్తం 33 జిల్లాలకు విస్తరించడానికి దాదాపు 15 రోజులు పట్టిందని, వర్షాలు అన్ని ప్రాంతాల్లో సమానంగా కురవలేదని చెప్పారు. జిల్లా స్థాయి సాగునీటి సలహా సమావేశాల్లో ప్రజాప్రతినిధులు, వ్యవసాయ–నీటిపారుదల అధికారులు, రైతు ప్రతిని ధులతో చర్చించి ఆయకట్టు వారీ పరిస్థితిని వివరించా మన్నారు. ప్రతి మంగళవారం నిర్వహించే 'రైతు నేస్తం' కార్యక్రమం ద్వారా జలాశయాల్లోని వినియోగయోగ్యమైన నీరు, పంటలకు అందించగల పరిమాణం, ఆరుతడి పంటల ఆవశ్యకతపై అవగాహన కల్పిస్తున్నామని వెల్లడించారు. నీరు సరిపోని చోట సాగు చేయమని ప్రోత్సహించి, పంట కీలక దశకు చేరిన తరువాత చేతులె త్తేయడం బాధ్యతారాహిత్యమని వ్యాఖ్యానించారు.జలా శయంలో కనిపించే మొత్తం నీరు సాగుకు తక్షణమే అందుబాటులో ఉంటుందనే అభిప్రాయం సరికాదని మంత్రి వివరించారు. సెప్టెంబర్ 17 నాటికి శ్రీశైలంలో వినియోగయోగ్యమైన నిల్వ గత ఏడాది 153.56 టీఎంసీలు ఉండగా, ప్రస్తుతం 61.65 టీఎంసీలకే పరిమి తమైందన్నారు. నాగార్జునసాగర్‌లో గత సంవత్సరం 174.25 టీఎంసీలు అందుబాటులో ఉంటే, ఈసారి 44.89 టీఎంసీలు మాత్రమే ఉన్నాయని చెప్పారు. సింగూరులో 16.69 టీఎంసీల నుంచి 3.48 టీఎంసీలకు, దిగువ మానేరులో 21.39 టీఎంసీల నుంచి 8.95 టీఎంసీలకు నిల్వలు పడిపోయాయని తెలిపారు.రా ష్ట్రంలోని 44,034 చెరువుల్లో దాదాపు 40 శాతం జలవ నరులు తమ సామర్థ్యంలో నాలుగో వంతు కన్నా తక్కువగా నిండాయని, 75 నుంచి 100 శాతం నీరు చేరినవి కేవలం 18 శాతమేనని వెల్లడించారు. ఈ గణాంకాలు సమస్య తీవ్రతకు అద్దం పడుతున్నాయని, వాస్తవాలను దాచకుండా ప్రజల ముందుంచడమే తమ విధానమని పేర్కొన్నారు.ప్రస్తుత పరిస్థితుల్లో ప్రజల తాగునీటికే అగ్రస్థానం ఇస్తున్నామని ఉత్తమ్‌కుమార్‌రెడ్డి ప్రకటించారు. మిషన్ భగీరథ, పట్టణ–గ్రామీణ అవసరాలు, రాబోయే వేసవికి కావాల్సిన నిల్వలను భద్రప రిచిన తరువాతే మిగులు జలాలను సాగుకు విడుదల చేస్తామని తెలిపారు. పంటలను కాపాడటం ఎంత ముఖ్యమో, వచ్చే వేసవిలో ఒక్క గ్రామం కూడా దాహంతో అల్లాడకుండా చూడటం అంతే బాధ్యత అని అన్నారు. ప్రతి ప్రాజెక్టుకు ప్రత్యేక నీటి బడ్జెట్, జిల్లాల వారీ తాగునీటి భద్రతా ప్రణాళిక రూపొందిస్తున్నామని చెప్పారు. జలాశయాల స్థితి, కొత్తగా వచ్చే ప్రవాహాలను పది రోజుల కోసారి సమీక్షిస్తూ అవసరమైన నిర్ణయాలు తీసుకుంటా మన్నారు.ప్రకృతి సృష్టించిన ఎల్ నినోకు గత బీఆర్ఎస్ పాలకులు మిగిల్చిన వైఫల్యాల భారం జతకలిసిందని మంత్రి విమర్శించారు. లక్షల కోట్ల రూపాయలు ఖర్చు చేసినట్లు ప్రచారం చేసుకున్నప్పటికీ, రైతు పొలానికి నిరంతరంగా నీరు అందించే సమగ్ర వ్యవస్థను నిర్మించలే కపోయారని ఆరోపించారు. సాగునీటి రంగాన్ని శాస్త్రీయ ప్రణాళిక కంటే రాజకీయ ఆర్భాటానికి పరిమితం చేయడంతోనే ప్రస్తుత వర్షాభావాన్ని ఎదుర్కొనే సామర్థ్యం బలహీనపడిందన్నారు.మేడిగడ్డ బ్యారేజీ ప్రస్తుత దుస్థితి గత ప్రభుత్వ నిర్మాణ వైఫల్యానికి నిలువెత్తు నిదర్శనమని ఉత్తమ్‌కుమార్‌రెడ్డి పేర్కొన్నారు. మేడిగడ్డలోని ఏడో బ్లాక్ దెబ్బతినడంతో బ్యారేజీ నీటి మళ్లింపునకు పనికిరాని స్థితికి చేరిందని, అన్నారం–సుందిళ్ల నిర్మాణాలు కూడా సురక్షిత నిల్వకు అనుకూలంగా లేవని జాతీయ డ్యామ్ భద్రతా సంస్థ నివేదిక స్పష్టం చేసిందన్నారు. మూడు బ్యారేజీల నిర్మాణ సమగ్రత, పునాది స్థితి, నీటి ఊట, అప్‌లిఫ్ట్ ప్రెజర్, ఎనర్జీ డిసిపేషన్ వ్యవస్థలను నిర్ధారించకుండా నీటిని నిల్వ చేయడం ప్రజల భద్రతతో చెలగాటమాడటమే అవుతుందని చెప్పారు."మేడిగడ్డ వద్ద చిన్న మరమ్మతు చేసి వెంటనే కాళేశ్వరాన్ని నడపవచ్చని చెప్పడం సాంకేతిక వాస్తవాలను వక్రీకరించడమే. శాస్త్రీయ పరిశోధన, పునరు ద్ధరణ డిజైన్, భద్రతా ఆమోదం, నిర్మాణ పనులు, నియంత్రిత ప్రారంభం అనే క్రమాన్ని తప్పనిసరిగా పాటించాలి. ప్రజల ప్రాణాల కంటే రాజకీయ ప్రచారం గొప్పది కాదు" అని తేల్చిచెప్పారు. కాళేశ్వరం వ్యవస్థ మొత్తాన్ని పక్కన పెట్టలేదని, భద్రంగా ఉపయోగించగల లింక్–2 వంటి భాగాల ద్వారా నీటిని పంపింగ్ చేస్తున్నామని వివరించారు. దెబ్బతిన్న బ్యారేజీలను ఎన్‌డీఎస్‌ఏ, సీడబ్ల్యూసీ మార్గదర్శకాల ప్రకారమే పునరుద్ధ రిస్తామని తెలిపారు.పాలమూరు–రంగారెడ్డి ఎత్తిపోతల పథకం 90 శాతం పూర్తయిందన్న బీఆర్ఎస్ వాదన సాంకేతికంగా నిలబడదని మంత్రి అన్నారు. కొన్ని పంప్‌హౌస్‌లు లేదా రిజర్వాయర్ల నిర్మాణాన్ని చూపించి మొత్తం పథకం పూర్తయిందని చెప్పలేమన్నారు. ఇంటేక్‌వెల్, విద్యుత్–యాంత్రిక వ్యవస్థలు, ప్రెజర్ మెయిన్‌లు, కాలువల పంపిణీ నెట్‌వర్క్, భూసేకరణ, నిర్వాసితుల పునరావాసం, పర్యావరణ అనుమతులు సమగ్రంగా సిద్ధమైనప్పుడే రైతుకు ప్రయోజనం చేరుతుందని వివరించారు. ప్రజాధనం వృథా కాకుండా మిగిలిన పనులు, చట్టబద్ధ అనుమతులు, పునరావాస ప్రక్రియను పూర్తి చేసి పథకాన్ని ఫలప్రదం చేస్తామని హామీ ఇచ్చారు.కృష్ణా జలాల్లో తెలంగాణకు దక్కాల్సిన న్యాయమైన వాటాపై రాజీపడే ప్రసక్తే లేదని ఉత్తమ్‌కుమార్‌రెడ్డి స్పష్టం చేశారు. గతంలో అమలైన 66:34 తాత్కాలిక నిష్పత్తిని రాష్ట్ర శాశ్వత హక్కుగా అంగీ కరించలేదని, 50:50 పంపిణీ కోసం తెలంగాణ తన వాదనను బలంగా వినిపించిందని గుర్తుచేశారు. కృష్ణా నదీ యాజమాన్య బోర్డు, ట్రిబ్యునల్, కేంద్ర ప్రభుత్వం, అవ సరమైన న్యాయ వేదికలన్నింటి ముందు పరీవాహక

ప్రాంత భాగస్వామ్యం, కరువు పీడిత ప్రాంతాల అవసరాలు, సాగునీటి డిమాండ్, సమన్యాయ పంపిణీ సూత్రాల ఆధారంగా రాష్ట్ర హక్కులను సాధించి తీరుతామని ప్రకటించారు."తెలంగాణకు రావాల్సిన ఒక్క చుక్క నీటినీ వదులుకోం. ఇతర రాష్ట్రాలకు అనుకూలంగా వ్యవహరిస్తున్నామన్న ఆరోపణల్లో వాస్తవం లేదు. అంతర్రాష్ట్ర జలాల విషయంలో నినాదాల కంటే న్యాయప రమైన వాదన, సాంకేతిక ఆధారాలు, చట్టబద్ధ పోరాటమే శాశ్వత ఫలితాన్ని ఇస్తాయి" అని మంత్రి అన్నారు.గత పాలకులు అర్ధాంతరంగా వదిలిన సాగునీటి పథకాలను ప్రాధాన్య క్రమంలో పూర్తిచేస్తామని తెలిపారు. కాలువల్లో అడ్డంకుల తొలగింపు, పంపింగ్ వ్యవస్థల మరమ్మతులు, చెరువుల పునరుద్ధరణ, నీటి పొదుపు సాగు విధానాలను వేగవంతం చేస్తున్నామని చెప్పారు. అందుబాటులో ఉన్న ప్రతి చుక్కను వివేకంతో వినియోగించి, నిలిచిన పంటలను రక్షించడంతోపాటు యాసంగి, రాబోయే వేసవి అవసరాలకు ఇప్పటి నుంచే ప్రణాళిక సిద్ధం చేస్తున్నామని వివరించారు."ఇది రైతు ప్రభుత్వం. అన్నదాత కష్టాన్ని రాజకీయ గణాంకంగా కాకుండా కుటుంబ వేదనగా చూస్తున్నాం. ఎల్ నినో పరీక్షను సమష్టిగా ఎదుర్కొంటాం. తాగునీటిని భద్రపరుస్తాం. సాగులో ఉన్న పంటలకు సాధ్యమైనంత రక్షణ కల్పిస్తాం. పెండింగ్ ప్రాజెక్టులను పూర్తి చేస్తాం. కృష్ణా–గోదావరి జలాల్లో తెలంగాణ హక్కులను కాపాడతాం. రైతాంగాన్ని ఒంటరిగా వదిలే ప్రశ్నే లేదు" అని ఉత్తమ్‌కుమార్‌రెడ్డి స్పష్టం చేశారు.

## ఎల్ నినో హెచ్చరికలను విస్మరించిన రాష్ట్ర ప్రభుత్వం..

**హైదరాబాద్ వెలుతురు సెప్టెంబర్ 18:**

రాష్ట్రంలో భూగర్భ జలాలు పాతాళానికి పోయినా, రైతులు లక్షలు వెచ్చించి వేసుకున్న బోరు బావులను నమ్ముకుంటే కరెంటు కోట్లు తీవ్ర ఇబ్బందికరంగా మారాయని విమర్శించారు. 24 గంటల ఇస్తామన్న ఉచిత విద్యుత్ కనీసం 6 నుంచి 8 గంటలు కూడా ఇవ్వడం లేదన్నారు. డిస్కామ్‌లకు రూ.35,000 కోట్లు, సింగరేణికి రూ.65,000 కోట్ల ప్రభుత్వ బకాయిల వల్ల విద్యుత్ ఉత్పత్తికి ఆటంకం కలుగుతోందని తెలిపారు. స్వయానా ముఖ్యమంత్రి సొంతూరైన కొండారెడ్డిపల్లిలోనే రైతులు కరెంటు కోట్లపై రోడ్డెక్కి ధర్నా చేశారంటే మిగతా ప్రాంతాల పరిస్థితి ఏంటని ప్రశ్నించారు.ప్రాజెక్టుల రిపేర్లలో కాలయాపన: శ్రీరాంసాగర్ (SRSP), దేవాదుల, నెట్టెంపాడు, కల్వకుర్తి, భీమా ప్రాజెక్టుల నిర్వహణలో ప్రభుత్వం విఫలమైందని పేర్కొన్నారు. అధికారంలోకి వచ్చి 34 నెలలవుతున్నా, NDSA నిపుణుల నివేదికలు ఇచ్చినా.. యుద్ధప్రాతి పదికన రిపేర్లు చేసి ఒక్క ఎకరా కొత్త ఆయకట్టుకైనా నీళ్లు ఇవ్వలేదని విమర్శించారు. తెలంగాణ బడ్జెట్‌లో ఉపాధి హామీ నిధులను 2024–25లో రూ.4,341 కోట్ల నుంచి 2026–27 నాటికి రూ.1,500 కోట్లకు తగ్గించడంపై తీవ్ర అభ్యంతరం వ్యక్తం చేశారు. కాంగ్రెస్ మేనిఫెస్టో హామీలను ప్రభుత్వం అటకెక్కించిందని మండిపడ్డారు.

**ఏలేటి మహేశ్వర్ రెడ్డి ప్రధాన డిమాండ్లు:**

ఎల్ నినో మరియు ప్రభుత్వ నిర్లక్ష్యం వల్ల ఎండిపోయిన ప్రతి ఎకరా పంటకూ కనీసం రూ.15,000 తక్షణ పరిహారం ఇవ్వాలి. వ్యవసాయానికి 24 గంటల నాణ్యమైన ఉచిత విద్యుత్ అందించాలి. ప్రతి మండ లంలో విత్తనాలు, ఎరువులు తగినంత నిల్వ ఉంచాలి. NDSA నివేదిక ప్రకారం శాశ్వత మరమ్మతులు చేపట్టి, పంపుల ద్వారా రిజర్వాయర్లు, చెరువులను నింపాలి.డ్రిప్, స్ప్రింక్లర్లను ప్రోత్సహిస్తూ తక్కువ నీటితో పండే పంటలపై రైతులకు విస్తృత అవగాహన కల్పించాలనీ ఏలేటి మహేశ్వర్ రెడ్డి డిమాండ్ చేశారు.

## కేంద్ర మంత్రి శివరాజ్‌సింగ్ చౌహాన్‌తో సీఎం రేవంత్ రెడ్డి భేటీ

**పీఎంఏవై-జీ ఇళ్లకు కృతజ్ఞతలు**

ప్రధాన మంత్రి ఆవాస్ యోజన–గ్రామీణ్ (PMAY-G) కింద తెలంగాణకు తొలి విడతగా 2 లక్షల ఇళ్లను కేటాయించినందుకు కేంద్ర మంత్రికి సీఎం రేవంత్ రెడ్డి కృతజ్ఞతలు తెలిపారు. రాష్ట్రంలోని అర్హులైన 11,56,915 గ్రామీణ కుటుంబాలకు ఇళ్లు మంజూరు చేయాలని గత జూలైలో ఢిల్లీలో కేంద్ర మంత్రికి వినతిపత్రం అందజేసిన విషయాన్ని గుర్తుచేశారు. రాష్ట్ర డిమాండ్‌కు అనుగుణంగా మిగిలిన 9.56 లక్షల ఇళ్లను కూడా త్వరితగతిన మంజూరు చేయాలని కోరారు.

**ఎల్నినో ప్రభావంపై ముందస్తు చర్యలు**

ఎల్నినో ప్రభావం, వర్షాభావ పరిస్థితుల కారణంగా రాష్ట్రంలో వ్యవసాయ రంగంలో విద్యుత్ వినియోగం పెరిగిందని సీఎం వివరించారు. తాగునీరు, విద్యుత్ కొరత తలెత్తకుండా ప్రభుత్వం ముందస్తు ప్రణాళికలు సిద్ధం చేసిందని తెలిపారు. వ్యవసాయ రంగాన్ని ఆదుకునేందుకు కేంద్రం నుంచి అవసరమైన సహకారం అందించాలని విజ్ఞప్తి చేశారు.

**సన్నబియ్యం పంపిణీ.. రైతులకు రూ.500 బోనస్**

రాష్ట్రంలో పేదలకు రేషన్ షాపుల ద్వారా నాణ్యమైన సన్నబియ్యాన్ని పంపిణీ చేస్తున్నామని సీఎం తెలిపారు. సన్న వడ్లకు క్వింటాలుకు రూ.500 బోనస్ అందిస్తూ రైతులను ప్రోత్సహిస్తున్నట్లు కేంద్ర మంత్రికి వివరించారు.

**ప్రత్యామ్నాయ పంటలకు ప్రోత్సాహం**

ఎల్నినో పరిస్థితుల నేపథ్యంలో రైతులను ప్రత్యామ్నాయ పంటలు, పంట మార్పిడి వైపు ప్రోత్సహిస్తు న్నామని సీఎం తెలిపారు. ఇందులో భాగంగా 250 ఎకరాల్లో అంతర్జాతీయ ప్రమాణాలతో ఫ్రూట్స్, వెజిటెబుల్ మార్కెట్‌ను ఏర్పాటు చేస్తున్నట్లు వివరించారు. పంట మార్పిడిని ప్రోత్సహించేందుకు రైతులకు మరింత సహకారం అందించాలని కేంద్రాన్ని కోరారు.

## ఫాస్ట్ ట్రాక్ లో 22-ఏ పరిష్కారం

**హైదరాబాద్ వెలుతురు సెప్టెంబర్ 18:**

ఇందుకు సంబంధించి జీ.ఓ.ఆర్.టి నెం. 564 ను , జారీచే సినట్లు తెలిపారు. ఈ కమిటీకి చైర్మన్ గా సిసిఎల్ఎ డి.ఎస్. లోకేష్ కుమార్ వ్యవహరిస్తారు. లా సెక్రటరీ, పాపి రెడ్డి, స్టాంప్స్ అండ్ రిజిస్ట్రేషన్, ఐ.జీ. రాజీవ్ గాంధీ హనుమంతు సభ్యులుగా ఉంటారని తెలిపారు. గౌరవ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గారు మల్కాజిగిరి పార్లమెంటు సభ్యులుగా ఆనాడు ఎల్ బి నగర్ నియోజకవర్గంలోని పలు కాలనీల్లో ఉన్న రెగ్యులరైజేషన్ సమస్యను పరిష్కరిస్తానని ఇచ్చిన హామీ మేరకు రంగారెడ్డి జిల్లాలోని ఎల్.బి. నగర్ నియోజకవర్గంలో 118 జీ.ఓ. ప్రకారం 9,700 ప్లాట్ల రేగ్యులరైజేషన్ కు సంబంధించిన మెమోను శుక్రవారం నాడు జారీ చేయడం జరిగిందన్నారు. ఈ జీ.ఓ. ప్రకారం ఆ ప్రాంతంలో రేపటి నుంచి రెగ్యులరైజేషన్ ప్రక్రియ ప్రారంభిస్తున్నామని, ఇది నిరంతర ప్రక్రియ. ఈ సమస్య పరిష్కారం అయ్యే వరకు ప్రభుత్వం చిత్తశుద్దితో పనిచే స్తుందన్నారు. దశాబ్దాల కాలంగా అక్కడ ప్లాట్లు తీసుకొని ఇండ్ల నిర్మాణం చేసుకొని నివాసం ఉంటున్న ఇండ్ల యజమానులు 118 జీ.ఓ. ప్రకారం స్థానిక అధికారులను సంప్రదించి నిబంధనల ప్రకారం రెగ్యులరైజ్ చేసుకోవాలని విజ్ఞప్తి చేసారు.సింగరేణి ప్రాంతంలో ఇండ్ల స్థలాల రెగ్యులరైజేషన్‌కు సంబంధించి దివంగత ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖరరెడ్డి గారు హయాంలో జీవో 76ను జారీ చేశారని ఆ జీవోను అనుసరించి శనివారం నాడు డిప్యూటీ సిఎం భట్టి విక్రమార్కగారి ఆధ్వర్యంలో సింగరేణి ప్రాంత ఎమ్మెల్యేలతో సమావేశం నిర్వహించి రెగ్యులరైజేషన్ ప్రక్రియను ప్రారంభిస్తామని తెలిపారు.అలాగే రెవెన్యూ రికార్డులలో 22ఎలో ఉండి హెచ్ఎండిఎ ,డిటిసిపి,జిహెచ్ఎంసీ అనుమతులతో లేఅవుట్లు వేసిన ప్రాంతాలను 22ఎ నుంచి తొలగించే విషయంలో ఒకటి రెండు రోజుల్లో నిర్ణయం తీసుకుంటామని ప్రకటించారు. గౌరవ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గారు శాసనసభలో ప్రకటించిన 10-12 అంశాలపై నెలరోజుల వ్యవధిలోనే నిర్ణయం తీసుకొని 22ఎ దరఖాస్తుద ారులకు ఉపశమనం కల్పిస్తామని సభలో ప్రకటించారు.

## గిరిజన ప్రాంతాలలో పోలీస్ నియామకాల్లో 75 శాతం రిజర్వేషన్ అమలు చేయాలి

**హైదరాబాద్, వెలుతురు సెప్టెంబర్ 18:**

ఈ మేరకు గిరిజన ఎమ్మెల్యేలు వెడ్మ బొజ్జు, రామదాసు నాయక్ , ఆది నారాయణ, పాయం వెంకటేశ్వర్లు తో కలిసి శుక్రవారం ముఖ్యమంత్రి శ్రీ రేవంత్ రెడ్డి గారిని కలిసిన మంత్రి, సంబంధిత అంశాలపై సమగ్రంగా వివరించి వినతి పత్రాన్ని సమర్పించారు.2026లో విడుదల చేసిన పోలీస్ కానిస్టేబుల్ (SCT Civil Constable) నియామక నోటిఫి కేషన్‌లో గిరిజన ప్రాంతాలకు సంబంధించిన పోస్టుల్లో 75 శాతం రిజర్వేషన్ అమలు చేయకపోవడంతో ఆయా ప్రాంతా లకు చెందిన గిరిజన నిరుద్యోగ యువతలో ఆందోళన నెలకొం దని ముఖ్యమంత్రి గారి దృష్టికి తీసుకెళ్లారు. గతంలో అమల్లో ఉన్న ప్రత్యేక నిబంధనల ప్రకారం గిరిజన ప్రాంతాల యువత కు లభిస్తున్న ఉద్యోగ అవకాశాలను కొనసాగించాల్సిన అవస రం ఉందని మంత్రి అడ్లూరి పేర్కొన్నారు.2022లో జరిగిన పోలీస్ కానిస్టేబుల్ నియామకాల్లో గిరిజన ప్రాంతాలకు 75 శాతం రిజర్వేషన్ అమలు చేసిన విషయాన్ని మంత్రి గుర్తుచేశారు. అదే విధానాన్ని 2026 నియామకాల్లోనూ కొన సాగించడం ద్వారా ఆయా ప్రాంతాల గిరిజన యువతకు ఉద్యోగ అవకాశాల్లో న్యాయం చేయవచ్చని తెలిపారు.అయితే, G.O.Ms.No.3, తేదీ 22.04.2020 ఆధారంగా 75 శాతం రిజర్వేషన్ అమలు చేయలేదని సంబంధిత అధికారుల ద్వారా తమ దృష్టికి వచ్చిందని మంత్రి అడ్లూరి వివరించారు. ఈ అంశాన్ని సమగ్రంగా పరిశీలించి, పోలీస్ శాఖలో సివిల్ కానిస్టేబుల్ నియామకాలకు సంబంధించి ఇప్పటికే అమల్లో ఉన్న ప్రత్యేక నిబంధనల ప్రకారం తగిన నిర్ణయం తీసుకో వాలని కోరారు.ముఖ్యంగా Police Civil Constable నియామకాలకు సంబంధించి G.O.Ms.No.109, తేదీ 17.06.1988, అలాగే Gazette Notification No.49, తేదీ 10.05.2018 ద్వారా గిరిజన ప్రాంతాల్లో 75 శాతం రిజర్వేషన్‌కు సంబంధించిన ప్రత్యేక నిబంధనలు అమల్లో ఉన్నాయని మంత్రి అడ్లూరి వినతిపత్రంలో ప్రస్తావించారు. ఈ నిబంధనలను పరిగణనలోకి తీసుకుని 2026 పోలీస్ కానిస్టేబుల్ నియామకాల్లోనూ గిరిజన ప్రాంతాల పోస్టులకు 75 శాతం రిజర్వేషన్ అమలు చేసేలా చర్యలు తీసుకోవాలని ముఖ్యమంత్రి గారిని కోరారు.గిరిజన ప్రాంతాల యువతకు రాజ్యాంగబద్ధంగా, గతంలో అమల్లో ఉన్న నిబంధనల మేరకు ఉద్యోగ అవకాశాలు అందేలా ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని మంత్రి అడ్లూరి లక్ష్మణ్‌కుమార్ విజ్ఞప్తి చేశారు. ఈ అంశంపై సంబంధిత అధికారులతో సమీక్షించి, గిరిజన యువతకు న్యాయం జరిగేలా తగిన చర్యలు తీసుకుంటామని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి గారు సానుకూలంగా స్పందించినట్లు మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ గారు తెలిపారు.

## ఎల్‌నినోపై రాజకీయాలు వద్దు.. రైతులకు అందరం అండగా నిలవాలి: మంత్రి పొన్నం ప్రభాకర్

**హైదరాబాద్ వెలుతురు సెప్టెంబర్ 18:**

. ఎల్‌నినో ప్రభావంతో తెలంగాణలో నెలకొన్న వర్షాభావ పరిస్థితులు రాష్ట్రం తెచ్చుకున్న సమస్య కాదని, ఇది ప్రకృతి వైప రీత్యమని అన్నారు. ఇలాంటి సమయంలో రాజకీయాలకు అతీతంగా రైతాంగానికి అండగా నిలవాల్సిన అవసరం ఉందని పేర్కొన్నారు.ఈ సందర్భంగా గతంలో పార్లమెంట్‌లో మాజీ ప్రధాని అటల్ బిహారీ వాజపేయి చేసిన ప్రసంగానికి సంబంధించిన వీడియోను శాసనసభలో ప్రదర్శించారు. వాజపేయి ప్రతిపక్ష నేతగా ఉన్న సమయంలో అప్పటి ప్రధాని ఇందిరాగాంధీ ఆయనను ప్రతినిధి బృందంలో భాగంగా పాకిస్తాన్‌కు పంపారని, ప్రతిపక్ష నేతను ఎందుకు పంపారని అక్కడి ప్రతినిధులు ఆశ్చర్యం వ్యక్తం చేసినప్పుడు అది భారత ప్రజాస్వామ్య సంప్రదాయమని వాజపేయి పేర్కొన్న విషయాన్ని మంత్రి గుర్తుచేశారు.రైతులను ఆదుకునేందుకు ప్రభుత్వం పలు కార్యక్రమాలు చేపడుతోందని పొన్నం ప్రభాకర్ తెలిపారు. 'ఇంటికో ఇంకుడు గుంత.. పంటకు పంట కుంట.. ఊరుకో ఊట కుంట' వంటి కార్యక్రమాలను అమలు చేస్తున్నామని చెప్పారు. వ్యవసాయ రంగంలో రైతులకు అవగాహన కల్పించేలా చైతన్య కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని వెల్లడించారు.వర్షాలు సమృద్ధిగా కురవాలని కోరుతూ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి యాదగిరిగుట్టలో, తాను సహా ప్రజా ప్రతినిధులు కొండగట్టులో గిరి ప్రదక్షిణ చేసినట్లు తెలిపారు. ధర్మపురి, యాదగిరిగుట్ట, వేములవాడలో పూజలు నిర్వహిం చామని చెప్పారు. బోనాల సందర్భంగా ఉజ్జయిని మహంకాళి, బల్కంపేట ఎల్లమ్మ, సింహవాహిని అమ్మవారి ఆలయాల్లో పూజలు నిర్వహించిన విషయాన్ని ప్రస్తావించారు.తెలంగాణ రైతాంగం కష్టాల్లో ఉన్న సమయంలో బీజేపీ నేతలు కేంద్రానికి రాష్ట్ర ప్రతినిధి బృందాన్ని తీసుకెళ్లి అవసరమైన నిధులు

విడుదల చేయించేలా కృషి చేయాలని మంత్రి కోరారు. రైతులకు ఉపయోగపడే కార్యక్రమాలపై బీజేపీ నేతలు ఇప్పటి వరకు ఏమైనా ప్రకటన చేశారా అని ప్రశ్నించారు. ఎల్‌నినో ప్రభావంతో వర్షాభావ పరిస్థితులను ఎదుర్కొంటున్న తెలంగాణ రైతులకు బీఆర్ఎస్, బీజేపీ నేతలు అండగా నిలవాలని పొన్నం ప్రభాకర్ కోరారు.

सत्यमेव जयते
భారత ప్రభుత్వం

## వికసిత భారత్ దార్శనికతను ముందుకు తీసుకువెళ్తున్న

# యువ శక్తి

ప్రభుత్వ సేవల ద్వారా దేశ నిర్మాణంతో
యువతను అనుసంధానించే కార్యక్రమం

# రోజ్‌గార్ మేళా

దేశవ్యాప్తంగా 45 కేంద్రాలలో, ప్రభుత్వ ఉద్యోగాలకు ఎంపికైన
51,000+ మంది అభ్యర్థులకు
నియామక పత్రాలు పంపిణీ చేయబడతాయి

(వీడియో కాన్ఫరెన్సింగ్ ద్వారా)

# నరేంద్ర మోదీ

ప్రధానమంత్రి

ద్వారా

శనివారం, 19 సెప్టెంబర్ 2026 మ.12:30 గం.కు

- భారత ప్రభుత్వం మరియు పాల్గొంటున్న రాష్ట్ర ప్రభుత్వాలచే ఉద్యోగ నియామక పత్రాల భారీ పంపిణీ
- 13 ప్రాంతీయ భాషలలో నియామక పరీక్షల ద్వారా సమాన అవకాశాలు
- పేపర్ లీక్‌లపై కఠినమైన చట్టం – ప్రత్యేక ఫాస్ట్-ట్రాక్ కోర్టుల ఏర్పాటు, కాలపరిమితితో దర్యాప్తు, మరియు వేగవంతమైన విచారణ
- UPSC వారి 'ప్రతిభా సేతు' పోర్టల్ ద్వారా ప్రతిభావంతులైన యువతకు ప్రైవేట్ రంగంలో ఉపాధి అవకాశాలు
- UPSC, SSC, రైల్వే రిక్రూట్‌మెంట్ బోర్డులు (RRBs) మరియు IBPS వంటి ప్రముఖ నియామక సంస్థల ద్వారా నియామకాలు
- పారదర్శకమైన, సకాలంలో జరిగే మరియు ప్రతిభ ఆధారిత నియామక ప్రక్రియ ద్వారా యువత ఆకాంక్షలకు సాధికారత
- ఆధార్ ఆధారిత ధృవీకరణ మరియు ఫేస్ అథంటికేషన్‌తో పరీక్ష విశ్వసనీయతను బలోపేతం చేయడం
- కొత్తగా నియమితులైన సిబ్బంది కొరకు 'కర్మయోగి ప్రారంభ్' ఆన్‌లైన్ మాడ్యూల్ తో పాటు IGOT కర్మయోగి ప్లాట్‌ఫామ్‌పై 6,700కు పైగా ఇ-లెర్నింగ్ కోర్సులు అందుబాటులో ఉన్నాయి.

DD NEWS
డిడి వార్తలు లో ఈ కార్యక్రమ ప్రత్యక్ష ప్రసారాన్ని వీక్షించండి

శిక్షణకు సంబంధించిన మరింత సమాచారం కోసం కర్మయోగి మాడ్యూల్ వెబ్‌సైట్ https://portal.igotkarmayogi.gov.in ను దర్శించండి లేదా క్యూఆర్ కోడ్‌ను స్కాన్ చేయండి

CBC 15401/13/0004/2627

# UPI తో చెల్లిస్తే ప్రజలు, చిరు వ్యాపారులపై భారం ఉండదు

కేంద్ర ప్రభుత్వం త్వరలో ప్రవేశపెట్టే నూతన విధానంతో ఇకపై ప్రతి యూపీఐ చెల్లింపులు పై సామాన్యులు రుసుములు చెల్లించాలి అంటూ చేస్తున్న విస్తృత ప్రచారం కేవలం అబద్ధం మాత్రమే అని అక్టోబర్ 15, 2026 నుండి అమలు కానున్న నూతన విధానంలో కేవలం పెద్ద వ్యాపార సంస్థలు ₹2000 దాటి చేసే లావాదేవీలపై MDR ని ఆయా బ్యాంకులకు చెల్లిస్తారని దీన్ని వినియోగ దారుడు కట్టవలసిన అవసరం లేదని బిజెపి రాష్ట్ర అధికార ప్రతినిధి పెద్దిరెడ్డి రవికిరణ్ స్పష్టం చేశారు.MDR అంటే మర్చంట్ డిస్కౌంట్ రేట్. ఇది వ్యాపారస్తుడు తన లావాదేవీలను డిజిటల్ రూపంలో జరిగే విధంగా సాంకేతికతని అందిస్తున్న బ్యాంకులు వివిధ సంస్థలకి కట్టి రుసుము. ఇది కేంద్ర ప్రభుత్వానికి కట్టే రుసుము కాదు. ఉదాహరణకి క్రెడిట్ మరియు డెబిట్ కార్డుల ద్వారా వ్యాపార చెల్లింపు జరిపితే ఆ చెల్లింపులు సక్రమంగా జరగటానికి సహకరించిన బ్యాంకులు మరియు వీసా, మాస్టర్ కార్డ్ సంస్థలకి వ్యాపారస్తుడు చెల్లించే దాన్నే MDR అంటారు.యుటిలిటీ పేమెంట్ ఇంటర్ఫేస్ – UPI ఇది ప్రపంచంలో అత్యధిక మంది వినియోగిస్తున్నటువంటి లావాదేవీల డిజిటల్ వ్యవస్థ దీన్ని అభివృద్ధి చేసింది భారతదేశం. అయితే ఈ వ్యవస్థని ఉపయోగించాలి అంటే దీన్ని బ్యాంకులకు, పేమెంట్ గేట్ వేలకు, పేమెంట్ అగ్రికెటర్లకు అనుసంధానం చేయాలి. వినియోగదారుడు ఒక చెల్లింపు చేశాడు అంటే దాన్ని విజయవంతం చేయటానికి పెద్ద వ్యవస్థ నడుస్తుంది. వేలాదిమంది ఉద్యోగులు, వందలాది సర్వర్లు, సాఫ్ట్వేర్, సైబర్ సెక్యూరిటీ వంటి అనేక వ్యవస్థల అనుసంధానం అయితేనే గానీ ఒక పేమెంట్ విజయవంతం కాదు. వినియోగదారుడు ఉచితంగా పేమెంట్ చేస్తున్నప్పటికీ వెనక నడుస్తున్న వ్యవస్థ ఉచితంగా రాదు కదా..?? దానికి వేలాది కోట్లు ఖర్చు అవుతుంది. UPI విధానం తొలిత ఆగస్టు 2016లో భారత దేశంలో ప్రవేశపెట్టినప్పుడు ₹2000 లోపు చెల్లింపులకు MDR 0.25% తీసుకునేవారు అదే ₹2000 దాటితే 0.65% MDR తీసుకునేవారు. ఈ రుసుముని వ్యాపార సంస్థలు బ్యాంకులు మరియు ఇతర వ్యవస్థలకి చెల్లించేవారు. ఈ విధానం భారత దేశంలో 2019 డిసెంబర్ వరకు అమల్లో ఉంది. అయితే జనవరి 2020లో కరోనా నేపథ్యంలో ప్రజలు ఇబ్బంది పడకూడదన్న సదుద్దేశంతో MDR నీ రద్దుచేసి ఆ ఖర్చుని కేంద్ర ప్రభుత్వమే వారికి జమ చేసింది. కేంద్ర ప్రభుత్వం 2020 నుంచి ఇప్పటివరకు సుమారు 12 వేల కోట్ల రూపాయలు ఆయా సంస్థలకి చెల్లించింది.ఇటీవల మార్చి 2026లో పార్లమెంట్ ఫైనాన్స్ కమిటీ యూపీఐ చెల్లింపులు పై తమ నివేదికని సమర్పించింది. ఈ కమిటీలు కాంగ్రెస్ పార్టీ నుంచి మాజీ ఆర్థిక శాఖ మంత్రి చిదంబరం గారు, కాంగ్రెస్ డిప్యూటీ ఫ్లోర్ లీడర్ తరుణ్ గగోయ్ గారు, మనీష్ తివారి గారు మొదలగు కాంగ్రెస్ ఎంపీలు కూడా

ఉన్నారు. ఈ నివేదిక చాలా స్పష్టంగా చెప్పింది ఏంటంటే కేంద్ర ప్రభుత్వం MDR రద్దు చేయడం తొందరపాటు నిర్ణయమని ఈ నిర్ణయం కారణంగా వ్యవస్థ ఏదో ఒక రోజు గొప్ప కూలిపోతుందని మళ్లీ పాత MDR వ్యవస్థ పునరుద్ధించకపోతే నష్టం వాటిల్లుతుందని చాలా స్పష్టంగా చెప్పింది. UPI, బ్యాంకులు, పేమెంట్ గేట్ వే, పేమెంట్ అగ్రికెటర్ వంటి వ్యవస్థల నిర్వాణకి ఏటా 23 వేల కోట్ల రూపాయలు ఖర్చు అవుతుంది. భవిష్యత్తులో ఈ ఖర్చు మరింతగా పెరిగే అవకాశం ఉంది. ఇప్పటివరకు కేంద్ర ప్రభుత్వం కొంత ఖర్చు భరిస్తోంది అయితే ఈ పద్ధతిలో ఎల్లకాలం కొనసాగించటం ప్రమాదకరం. ఈ వ్యవస్థ మనుగడలో ఉండాలి మరింత విస్తృతంగా పనిచేయాలంటే తన కాళ్ళ మీద తను నిలబడవలసిన ఆవశ్యకత ఉంది.




**కేంద్ర ప్రభుత్వం ఫైనాన్స్ కమిటీ ఇచ్చిన నివేదికని జరుగుతున్న పేమెంట్ల విధానాన్ని పరిశీలిస్తే 96% చెల్లింపు దారులు యూపీఐ ద్వారా చెల్లించేది 2000 రూపాయల లోపే ఉందని గమనించింది. అందుకని కేంద్ర ప్రభుత్వం తీసుకొచ్చే కొత్త విధానం అక్టోబర్ 15, 2026 నుంచి అమలు అయ్యే దానిలో కొన్ని విధానాలు ప్రవేశపెడుతోంది:**

**1. ఒక వ్యక్తి మరో వ్యక్తికి చేసే చెల్లింపులు పై ఎటువంటి ఎండిఆర్ ఉండదు. అంటే మన కుటుంబ సభ్యులు కానీ మన స్నేహితులు గాని మనం ఎంత చెల్లింపులు ఈరోజు చేస్తున్నాము అదే ఇకపై ఉంటుంది. దానిలో ఎటువంటి మార్పు ఉండదు**

**2. ఒక వ్యక్తి చిన్న వ్యాపార సంస్థకి చేసే చెల్లింపుల పై కూడా ఎటువంటి MDR ఉండదు**

**3. పెట్రోల్ బంకులు చెల్లింపులు, ఇన్సూరెన్స్ చెల్లింపులు, స్కూల్ ఫీజులు వంటివి 2000 లోపు ఉంటే ఎటువంటి ఎన్డీఆర్ ఉండదు అదే 2000 దాటి ఎంతైనా ఒక ట్రాన్సాక్షన్ కి కేవలం ఐదు రూపాయలు చెల్లించాలి**

**4. పెద్ద వ్యాపార సంస్థలు రెండు వేలు దాటి చెల్లిస్తే దానిపై 0.4% MDR ఆ వ్యాపారస్తుడు బ్యాంకులకి చెల్లించాలి**

**5. ₹75000 దాటి ఎన్ని లక్షలు చెల్లించినా కేవలం ₹300 ఎండిఆర్ చెల్లిస్తే సరిపోతుంది.పై వివరించిన ఎండిఆర్ ఖర్చు ఇప్పుడు ఉన్న క్రెడిట్ మరియు డెబిట్ కార్డ్ వ్యవస్థలతో పోలిస్తే చాలా చాలా తక్కువ. డెబిట్ కార్డ్ ఉపయోగిస్తే ఒక లాభాదేవికి 0.9% నుండి 1.5% ఎండిఆర్ తీసుకుంటారు అది క్రెడిట్ కార్డు ఉపయోగిస్తే 1.5% 3.0% వరకు MDR వసూలు చేస్తారు. అంటే ఉదాహరణకి ఐదు లక్షల చెల్లింపు క్రెడిట్ కార్డ్ ద్వారా చేస్తే గరిష్టంగా ₹15000 చెల్లించాలి అదే యూపీఐ ద్వారా చేస్తే చెల్లించేది కేవలం ₹300 మాత్రమే. కేంద్ర ప్రభుత్వం తీసుకొస్తున్న నూతన యూపీఐ చెల్లింపుల విధానం ద్వారా ప్రజలందరికీ ఇబ్బంది ఉండదు ఇది వ్యవస్థ మరింత పటిష్టంగా పనిచేయటానికి ఉపయోగపడేది మాత్రమే అంతేకాక MDR వ్యాపార సంస్థలు ఆయా బ్యాంకులకు కట్టి స్వల్ప సొమ్ము మాత్రమే అని గమనించగలరు.**

పెద్దిరెడ్డి రవికిరణ్, బిజెపి రాష్ట్ర అధికార ప్రతినిధి, ఆంధ్ర ప్రదేశ్

## రైతుల ఆదాయాలు, వ్యవసాయాభివృద్ధిపై

# దృష్టి సారించిన దక్షిణాది రాష్ట్రాల ప్రాంతీయ వ్యవసాయ సదస్సు

**హైదరాబాద్ వెలుతురు సెప్టెంబర్ 18, :**

కేంద్ర వ్యవసాయ, రైతు సంక్షేమ, గ్రామీణాభివృద్ధి శాఖ మంత్రి శ్రీ శివరాజ్ సింగ్ చౌహాన్ ఈ రోజు హైదరాబాద్‌లో జరిగిన దక్షిణాది రాష్ట్రాల ప్రాంతీయ వ్యవసాయ సదస్సులో ప్రసంగించారు. ఈ ప్రాంత వ్యవసాయ రంగం ఎదుర్కొంటున్న ప్రధాన సవాళ్లు, అవకాశాలపై సదస్సులో చర్చలు జరిగాయి. ఎల్‌నినో ప్రభావం, పంటల వైవిధ్యీకరణ, రాబోయే రబీ సీజన్ అంశాలపై తీసుకోవాల్సిన చర్యలపై చర్చించారు. ఈ చర్చలు కేవలం అభిప్రాయాల మార్పిడి కోసం కాదని, రైతుల జీవితాల్లో స్పష్టమైన మార్పులు తీసుకురావడం, దేశ ఆహార భద్రతను బలోపేతం చేయడం, వ్యవసాయం ద్వారా ఉపాధి అవకాశాలను విస్తరించడం, వ్యవసాయ రంగం ద్వారా ఆర్థిక వ్యవస్థకు కొత్త ఊపు తీసుకురావడమే లక్ష్యమని శ్రీ చౌహాన్ అన్నారు. “దేశమే మొదటి ప్రాధాన్యం” అనేది ప్రభుత్వ మార్గదర్శక సూత్రమని ఆయన పేర్కొన్నారు. రాష్ట్రంలో ఏ రాజకీయ పార్టీ అధికారంలో ఉందన్న దానిని పరిగణనలోకి తీసుకోకుండా వ్యవసాయ సమస్యలను కేంద్రం పరిశీలిస్తుందని చెప్పారు. ప్రధాని శ్రీ నరేంద్ర మోదీ నాయకత్వంలో రైతుల జీవన ప్రమాణాలు మెరుగుపడే పరిష్కారాలే తమ లక్ష్యమని అన్నారు.

### యంత్రాలు రొట్టెలు తయారు చేయగలవు.. కానీ గోధుమలు పండించలేవు

కృత్రిమ మేధస్సు, మెషీన్ లెర్నింగ్, రోబోటిక్స్ వంటి ఆధునిక సాంకేతికతలు ప్రపంచాన్ని మారుస్తూనే ఉంటాయని, అయినప్పటికీ వ్యవసాయానికి ప్రత్యామ్నాయం లేదని శ్రీ చౌహాన్ అన్నారు. “పండ్లు, కూరగాయలు, ధాన్యాలు పొలాల నుంచే వస్తాయి. వాటిని పండించేది రైతులే. వ్యవసాయం లేకుండా ప్రపంచం నడవదు” అని ఆయన చెప్పారు. యంత్రం రొట్టె తయారు చేయగలదేమో కానీ గోధుమను ఉత్పత్తి చేయలేదని అన్నారు. “ధాన్యం ఎప్పటికీ పొలంలోనే పండాలి. అందుకే రైతు కేవలం అన్నదాత మాత్రమే కాదు, జీవనదాత కూడా” అని పేర్కొన్నారు. రైతులకు సేవ చేయడం అంటే తనకు దేవునికి సేవ చేసినట్టేనని, ఎందుకంటే వ్యవసాయం మానవ జీవితానికి మూలాధారమని ఆయన చెప్పారు. భారత వ్యవసాయ రంగానికి మూడు ప్రధాన లక్ష్యాలను ఆయన వివరించారు. మొదటిది 140 కోట్లకు పైగా జనాభాకు ఆహార భద్రత కల్పించడం. ప్రస్తుత పరిస్థితుల్లో ఇది మరింత కీలకమైందని, ఆహార అవసరాల కోసం భారత్ ఇతర దేశాలపై ఆధారపడలేదని అన్నారు. రెండో లక్ష్యం రైతుల జీవనోపాధిని భద్రపరచడం. దేశానికి అన్నం పెట్టే రైతు కూడా సురక్షితంగా, సుసంపన్నంగా జీవించాలని, రైతుల

ఆదాయాలు పెరగడం ప్రధాన ప్రాధాన్యంగా ఉండాలని చెప్పారు. మూడో లక్ష్యం పోషకాహార భద్రత. ప్రజలకు కేవలం ఆహారం మాత్రమే కాకుండా పోషక విలువలు కలిగిన ఆహారం అందుబా టులో ఉండేలా చూడాలని అన్నారు. ముఖ్యంగా సుగంధ ద్రవ్యాలు, కాఫీ, జీడిపప్పు, కోకో, గంధం వంటి ఉద్యాన పంటల సాగుకు దక్షిణ భారతదేశంలో అపార అవకా శాలు ఉన్నాయని చెప్పారు. పోషకాహార భద్రత బలోపేతానికి కూడా ఈ రంగాలు కీలక పాత్ర పోషిస్తాయని పేర్కొన్నారు. ప్రాంత అవసరాలకు అనుగుణంగా ప్రణాళికల కోసం ప్రాంతీయ వ్యవసాయ సదస్సులు అవసరం భారత వ్యవసాయ రంగం విస్తృత వైవిధ్యంతో కూడుకున్నదని శ్రీ చౌహాన్ అన్నారు. గతంలో దేశవ్యాప్తంగా ఒకే రబీ సదస్సు నిర్వహించేవారని, అయితే రాష్ట్రాల వారీగా వాతావరణ పరిస్థితులు, వనరులు, నీటి లభ్యత, నేల స్వభావం భిన్నంగా ఉంటాయని చెప్పారు. “ఒకే చోట ఒక రోజు కూర్చొని మొత్తం దేశానికి ఒకే రబీ లేదా ఖరీఫ్ ప్రణాళిక రూపొందించడం సాధ్యం కాదు” అని అన్నారు. అందుకే రబీ సదస్సును ఒకరోజు నుంచి రెండు రోజులకు విస్తరించామని చెప్పారు. దీనివల్ల ప్రతి రాష్ట్రం తమ సమస్యలు, సవాళ్లు, సూచనలను అందించేందుకు ఒక అవకాశం ఉంటుందని తెలిపారు. కేంద్రం కూడా తన అంచనాలను రాష్ట్రాల ముందుంచి, సంయుక్తంగా వ్యవసాయ ప్రణాళికను రూపొందించగలదని అన్నారు. ప్రాంతీయ సదస్సుల ప్రాముఖ్యతను ప్రధాని శ్రీ నరేంద్ర మోదీ కూడా నొక్కిచెప్పారని చెప్పారు. జమ్మూ కశ్మీర్, గుజరాత్ లేదా ఈశాన్య రాష్ట్రాలు ఎదుర్కొనే సవాళ్లు, ఆంధ్రప్రదేశ్ లేదా తెలంగాణ ఎదుర్కొనే సవాళ్లు ఒకేలా ఉండవని అన్నారు. భౌగోళిక, వాతావరణ పరిస్థితులు వేర్వేరుగా ఉండటంతో వ్యవసా య విధానాలు కూడా భిన్నంగా ఉండాల్సిన అవసరం ఉందని చెప్పారు. ఈ అవగాహనతోనే దక్షిణ ప్రాంతీయ వ్యవసాయ సదస్సు నిర్వహిస్తున్నామని, ప్రాంత అవసరాలకు తగిన పరిష్కారాలు రూపొందించడమే లక్ష్యమని పేర్కొన్నారు. నియమాలు ప్రజల కోసం ఉండాలి.. ప్రజలు నియమాల కోసం కాదు సంస్కరణలకు ప్రధాని శ్రీ నరేంద్ర మోదీ అత్యంత ప్రాధాన్యం ఇస్తున్నారని, మార్పులు అవసరమైన నియమాలు, చట్టాలు, విధానాలను సమీక్షించాలని సూచించారని శ్రీ చౌహాన్ తెలిపారు. “నియమాలు ప్రజల కోసం ఉంటాయి. ప్రజలు నియమాల కోసం ఉండరు” అని ఆయన అన్నారు. కాలం చెల్లిన చట్టాలు, విధానాలను రాష్ట్ర ప్రభుత్వాలు సమీక్షించి అవసరమైన చోట మార్పులు చేయాలని సూచించారు. కేంద్ర ప్రభుత్వ స్థాయిలో పరిష్కారం అవసరమైన అంశాలను రాష్ట్రాలు స్పష్టంగా తెలియజేయాలని అన్నారు. ప్రభుత్వం ఫైళ్లకే పరిమితం కాకుండా ప్రజల జీవితాల్లో కనిపించాలని ప్రధాని మోదీ పదేపదే చెబుతున్నారని పేర్కొన్నారు. నియమాల్లో మార్పులు అవసరమైన చోట రాష్ట్రాలు తమ సూచనలు ఇవ్వాలని, కేంద్రం తన పరిధిలో సంస్కరణలు చేపడుతుందని చెప్పారు. రాష్ట్రాలు కూడా తమ అధికార పరిధిలో మార్పులు చేసి ప్రజలకు మరింత ఉపశమనం కల్పించాల ని సూచించారు. ఉత్తమ విధానాలను పరస్పరం నేర్చుకొని వ్యవసాయ ప్రణాళికను రూపొందించాలి వ్యవసాయ రంగానికి సంబంధించిన పలు అంశాలపై సదస్సులో ప్రజెంటేషన్లు, చర్చలు జరుగుతాయని శ్రీ చౌహాన్ తెలిపారు. అనంతరం రైతులు, ఇతర భాగస్వాములతో సమావేశమై వారి సూచనలు తీసుకుంటామని చెప్పారు.

# శంకర్పల్లి జెడ్పీహెచ్ఎస్ గర్ల్స్ హైస్కూల్‌లో విద్యార్థినులకు ప్లేట్లు, గ్లాసుల పంపిణీ

- **మాజీ ఎంపీ జితేందర్ రెడ్డి జన్మదిన వేడుకలు**
- **మున్సిపల్ చైర్మన్, నాయకుల ఆధ్వర్యంలో కేక్ కటింగ్, సేవా కార్యక్రమాలు**

**శంకర్పల్లి, వెలుతురు సెప్టెంబర్ 18 :**

శంకర్పల్లి మున్సిపాలిటీ పరిధిలోని జెడ్పీహెచ్ఎస్ గర్ల్స్ హైస్కూల్‌లో శుక్రవారం మాజీ ఎంపీ జితేందర్ రెడ్డి జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మున్సిపల్ చైర్మన్, స్థానిక నాయకులు, ప్రజాప్రతినిధుల బృందం పాఠశాలను సందర్శించి విద్యార్థినుల మధ్య కేక్ కట్ చేశారు. అనంతరం వారు విద్యార్థినులకు జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు.ఈ వేడుకల్లో భాగంగా పాఠశాలలోని సుమారు 300 మంది విద్యార్థినులకు మున్సిపల్ చైర్మన్ మరియు వారి బృందం సొంత ఖర్చులతో స్టీల్ ప్లేట్లు, గ్లాసులను ఉచితంగా పంపిణీ చేశారు. ఈ సందర్భంగా మున్సిపల్ చైర్మన్ మాట్లాడుతూ.. మాజీ ఎంపీ జితేందర్ రెడ్డి జన్మదినాన్ని పురస్కరించుకుని విద్యార్థినులకు ఉపయోగపడే వస్తువులను అందించడం సంతోషంగా ఉందన్నారు. ప్రభుత్వ పాఠశాలల్లో చదువు

కునే విద్యార్థినులకు అన్ని వేళలా తమ వంతు సహకారం అందిస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయ బృందం, స్థానిక కౌన్సిలర్లు, నాయకులు మరియు విద్యార్థినులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. తమకు ప్లేట్లు, గ్లాసులు అందజేసినందుకు పాఠశాల సిబ్బంది, విద్యార్థినులు మున్సిపల్ చైర్మన్ బృందానికి కృతజ్ఞతలు తెలిపారు.

# భక్తితో పూజలు.. సేవతో రక్తదానం

- **వినాయక మండపం వద్ద ఘనంగా అన్నదానం, రక్తదాన శిబిరం..**

**కూకట్ పల్లి, సెప్టెంబర్ 18 వెలుతురు:**

వినాయక చవితి వేడుకల్లో భాగంగా కూకట్‌పల్లిలోని వినాయక మండపం వద్ద బజరంగ్ వినాయక భక్త బృందం ఆధ్వర్యంలో శుక్రవారం అన్నదాన కార్యక్రమం, రక్తదాన శిబిరాన్ని ఘనంగా నిర్వహించారు. ఎమ్మెల్సీ కుర్మయ్య గారి నవీన్, ప్రముఖ వ్యాపారవేత్త కె. కొండల్‌రావు సౌజన్యంతో ఈ సేవా కార్యక్రమాలను చేపట్టారు.ముందుగా వినాయక స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించిన అనంతరం భక్తులకు అన్నప్రసాదాన్ని పంపిణీ చేశారు. అనంతరం ఏర్పాటు చేసిన రక్తదాన శిబిరంలో పలువురు యువకులు, భక్తులు స్వచ్ఛందంగా పాల్గొని రక్తదానం చేశారు. రక్తదానం ఆపదలో ఉన్న వారికి ప్రాణదానంతో సమానం అని నిర్వాహకులు పేర్కొన్నారు. పండుగ వేడుకలను భక్తి

కార్యక్రమాలతో పాటు సామాజిక సేవా కార్యక్రమాలకు వేదికగా మలచాలనే ఉద్దేశంతో అన్నదానం, రక్తదాన శిబిరాన్ని నిర్వహించినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో బజరంగ్ వినాయక భక్త బృందం సభ్యులు సుదర్శన్‌రావు, కార్తీక్‌రావు, సురేష్, భాస్కర్, పాలమూరు మాణిక్‌రెడ్డి, మోలుగు శ్రీను, ఎంఎస్‌పీ రావు, అప్రావు, సూర్యారావు తదితరులు పాల్గొన్నారు. స్థానిక భక్తులు, ప్రజలు పెద్ద సంఖ్యలో హాజరై అన్నదాన కార్యక్రమంలో పాల్గొన్నారు. భక్తి, సేవా స్ఫూర్తితో

నిర్వహించిన ఈ కార్యక్రమం స్థానికంగా ఆకట్టుకుంది. భవిష్యత్‌లోనూ ఆధ్యాత్మిక కార్యక్రమాలతో పాటు సామాజిక సేవా కార్యక్రమాలను కొనసాగిస్తామని నిర్వాహకులు తెలిపారు.

# ఓటరు హక్కు కాపాడాలి.. ఎస్ఐఆర్‌పై స్పష్టత ఇవ్వాలి..

- **నోటీసుల పంపిణీ ప్రక్రియను పరిశీలించిన మాజీ కార్పొరేటర్ మాధవరం రంగారావు..**

**కూకట్ పల్లి సెప్టెంబర్ 18 వెలుతురు:**

శేరిలింగంపల్లి నియోజకవర్గం పరిధిలోని వివేకానంద నగర్ డివిజన్ కమల ప్రసన్న నగర్ కమ్యూనిటీ హాల్‌లో కొనసాగుతున్న ఎస్ఐఆర్ నోటీసుల పంపిణీ ప్రక్రియను మాజీ కార్పొరేటర్ మాధవరం రంగారావు పరిశీలించారు. ఏఈఆర్ఓ సందీప్, సూపర్‌వైజర్ జగదీష్‌లతో కలిసి నోటీసుల పంపిణీ తీరును ఆయన సమీక్షించారు. బీఎల్ఓలు, బీఎల్ఏలతో మాట్లాడిన రంగారావు ఇప్పటివరకు పంపిణీ చేసిన నోటీసుల వివరాలు, ఓటర్లకు అందుతున్న సమాచారం, పెండింగ్‌లో ఉన్న నోటీసులు, నోటీసులు స్వీకరించిన అనంతరం అవసరమైన పత్రాలను సమర్పించిన ఓటర్ల వివరాలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా రంగారావు మాట్లాడుతూ ఎస్ఐఆర్ ప్రక్రియలో ప్రతి ఓటరుకు పూర్తి సమాచారం అందేలా చూడాలని అధికారులను కోరారు. నోటీసులు అందుకున్న వారికి అవసరమైన మార్గదర్శకాలు అందించి, వారు సమర్పించాల్సిన పత్రాలపై స్పష్టత కల్పించాలని సూచించారు. ప్రక్రియలో ఓటర్లకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా, నిబంధనల ప్రకారం పారదర్శకంగా చర్యలు చేపట్టాలని కోరారు.

ప్రతి అర్హుడైన ఓటరు పేరు ఓటరు జాబితాలో ఉండేలా చూడటం అత్యంత కీలకమని రంగారావు పేర్కొన్నారు. ఎస్ఐఆర్ ప్రక్రియ పారదర్శకంగా, నిబంధనలకు అనుగుణంగా జరిగేలా అధికారులు, బీఎల్ఓలు, బీఎల్ఏలు, రాజకీయ పార్టీల ప్రతినిధులు, ప్రజలు సమన్వయంతో సహకరించాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో కమల ప్రసన్న నగర్ కమిటీ సభ్యులు, బీఎల్ఓలు, బీఎల్ఏలు, స్థానికులు తదితరులు పాల్గొన్నారు.

# చిన్నారుల భవిష్యత్‌కు ఆశీర్వాదం.. వినాయకుడి చెంత ఘనంగా సరస్వతి పూజ..

- **మక్కృష్ణ వీధి వినాయకుడి సన్నిధిలో 150 మంది బాలబాలికల ప్రత్యేక పూజలు**

**కూకట్ పల్లి సెప్టెంబర్ 18 వెలుతురు:**

వివేకానంద నగర్ డివిజన్ పరిధిలోని రామకృష్ణ వీధిలో ఏర్పాటు చేసిన వినాయక మండపం వద్ద రామకృష్ణ వెల్ఫేర్ అసోసియేషన్, గణేష్ యూత్ కమిటీ ఆధ్వర్యంలో బాలబాలికలతో సరస్వతి పూజా కార్యక్రమాన్ని భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సుమారు 150 మంది బాలబాలికలు పాల్గొని సరస్వతి దేవికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా రామకృష్ణ వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షులు జనంపల్లి పురేందర్ రెడ్డి మాట్లాడుతూ విద్యకు ప్రతీకగా భావించే సరస్వతి దేవి ఆశీస్సులతో చిన్నారులు ఉన్నత విద్యను అభ్యసించి, భవిష్యత్తులో ఉన్నత శిఖరాలను అధిరోహించాలని ఆకాంక్షించారు. వినాయకుడి ఆశీస్సులు చిన్నారులపై ఎల్లప్పుడూ ఉండాలని, వారు విద్యా రంగంలో రాణించి తమ తల్లిదండ్రులకు, సమాజానికి మంచి పేరు తీసుకురావాలని ఆకాంక్షించారు. అలాగే పూజా కార్యక్రమంలో పాల్గొన్న భక్తులందరికీ శ్రీ గణపతి దేవుని ఆశీస్సులు లభించాలని కోరుకున్నారు. భక్తి కార్యక్రమాలతో పాటు చిన్నారుల్లో ఆధ్యాత్మికత, విద్యపై ఆసక్తిని పెంపొందించే కార్యక్రమాలను నిర్వహించడం అభినందనీయమని పలువురు పేర్కొన్నారు. ఈ సందర్భంగా పూజా కార్యక్రమానికి సహకరించిన మహిళా సోదరీమణులను పురేందర్ రెడ్డి ప్రత్యేకంగా అభినందించారు. మహిళలు

ఎంతో శ్రమించి పూజా కార్యక్రమ ఏర్పాట్లలో ముందుండి సహకరించడం అభినందనీయమన్నారు. ఈ కార్యక్రమంలో అసోసియేషన్ కార్యదర్శి రాంచందర్ రావు, లక్ష్మీనారాయణ, చంగల్ రెడ్డి, వెంకటేశ్వరరావు, సుధాకర్, శ్రీనివాస్ రావుతో పాటు గణేష్ యూత్ కమిటీ సభ్యులు నందు, అశ్విత్, భార్గవ్, రోహిత్, కళ్యాణ్ తదితరులు పాల్గొన్నారు. మహిళలు, స్థానిక భక్తులు, చిన్నారులు పెద్ద సంఖ్యలో పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

# కులం వేరు కావచ్చు.. మనుషులు కాదు

- **ఒకే వేదికపై అన్ని వర్గాల పెద్దలకు గౌరవ సత్కారం**

**శంకర్ పల్లి, వెలుతురు సెప్టెంబర్ 18 :**

సమాజంలో కులాల అంతరాలను తొలగించి, ఐక్యతను పెంపొందించేందుకు 'సామాజిక సమరసత' సంస్థ ఆధ్వర్యంలో ఒక వినూత్న కార్యక్రమానికి శ్రీకారం చుడుతున్నట్లు ఆ సంస్థ అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు ఈశ్వరయ్య, రాజేందర్ ఒక ఉమ్మడి ప్రకటనలో తెలిపారు. మహనీయుడు సంత్ రవిదాస్ 650వ జయంతి ఉత్సవాలను పురస్కరించుకుని, ప్రతి గ్రామం నుంచి, ప్రతి వర్గానికి చెందిన ముగ్గురు కుల పెద్దలను ఒకే వేదికపై ఆహ్వానించి గౌరవంగా చిరు సన్మానం చేయనున్నట్లు వారు వెల్లడించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. సంత్ రవిదాస్ మహాత్ముడు బోధించిన సమానత్వం, మానవత్వం, సోదరభావం అనే విలువలను స్ఫూర్తిగా తీసుకుని ఈ కార్యక్రమాన్ని రూపొందించినట్లు చెప్పారు. సమాజంలోని కుల, వర్ణ వివక్షతలను పారద్రోలి, ప్రతి ఒక్కరినీ గౌరవిస్తూ సామాజిక సామరస్యాన్ని బలోపేతం చేయడమే ఈ సన్మాన కార్యక్రమం యొక్క ప్రధాన లక్ష్యమన్నారు.వివిధ వర్గాల ప్రజల మధ్య పరస్పర

గౌరవం, ఐక్యతను పెంపొందించడంతో పాటు, రవిదాస్ మహాత్ముల సమానత్వ సందేశాన్ని ప్రజల్లోకి తీసుకెళ్లేందుకు ఈ వేదిక ఉపయోగపడుతుందని ఆశాభావం వ్యక్తం చేశారు. సమాజానికి తమ వంతు సేవ చేసిన పెద్దలను గుర్తించి, వారి అనుభవాన్ని గౌరవించుకోవడం మన బాధ్యతని పేర్కొన్నారు. "కులం వేరు కావచ్చు.. కానీ మనుషులు కాదు. విభేదాలు పక్కనపెట్టి సామరస్యంతో ముందుకు సాగాలి. సమానత్వం, సోదరభావం, ఐక్యతలే బలమైన సమాజానికి అసలైన పునాదులు" అని ఈశ్వరయ్య, రాజేందర్ స్పష్టం చేశారు. ప్రతి గ్రామం నుండి అన్ని వర్గాల ప్రజలు ఈ సమారస్య కార్యక్రమంలో భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు.

# సిపిఎస్ ను రద్దు చేసి ఓపిఎస్ అమలు చెయ్యాలి

- **పెండింగ్ డిఎలు విడుదల చేసి పిఆర్ సి ని అమలు చెయ్యాలి**
- **పర్యవేక్షణ పోస్టులన్నీ కూడా రెగ్యులర్ అధికారులతో భర్తీ చేయాలి**
- **తపాస్ రాష్ట్రప్రధాన కార్యదర్శి తెల్కలపల్లి పెంటయ్య**

**ఇబ్రహీంపట్నం వెలుతురు సెప్టెంబర్ 18:**

ఇబ్రహీంపట్నం నియోజకవర్గం అబ్దుల్లాపూర్ మెట్ మండలం తపస్ సభ్యత్వ అభియాన్ లో వివిధపాఠశాలలను సందర్శించి ఉపాధ్యాయులతో మాట్లాడడం జరిగిందిప్రభుత్వం ఇచ్చినహామీ మేరకు పిఆర్సి ఫిట్మెంట్ వెంటనే ప్రకటించాలి పెండింగ్ డిఏలుపెండింగ్ బిల్లులను చెల్లించాలివా ర్షిక బదిలీ ప్రమోషన్ క్యాలెండర్లను విడుదల చేయాల్సినఅవసరం ఉంది2003డిఎస్సిఉపాధ్యా యులకు ఓపిఎస్ విధానంపజేయాలి 190 జీవోను అమలు చేయాలిస్కూల్ అసిస్టెంట్ బోధిస్తు న్న పాఠాన్ని మరొక స్కూల్ అసిస్టెంట్ ఉపాధ్యాయులు పర్యవేక్షించడం సబబుకాదుశాస్త్రియత లేదు పర్యవేక్షణకు అదనపు బాధ్యతలతో ఎంఈఓలు పూర్తి అదనపు బాధ్యతలతోడిప్యూటీఈ వో ఉన్నారు ప్రభుత్వం ముందు రెగ్యులర్ అధికారులను నియమించకుండా స్కూల్ టీచర్లతోప ర్యవే క్షణ ఎలా చేస్తారు ప్యానల్ ఇన్స్పె క్షన్ అంటే అందులో స్థాయిగల అధికారులతోఉండాలి జిల్లాస్థాయిలో జిల్లా విద్యాశాఖ కార్యాలయంలో ఉన్నగెస్ట్ హెడ్మాస్టర్లు.కాంప్లెక్స్ ప్రధాన ఉపాధ్యాయులు మండల విద్యాధికారులు పాఠశాలలను సందర్శించి పర్యవేక్షించాలిఅది చేస్తూనే ఉన్నారు తెలంగాణస్కూల్ ఎడ్యుకేషన్ యాప్ లో నమోదు చేస్తున్నారు ఒకేస్థాయి స్కూల్ అసిస్టెంట్లకు గెజిటెడ్ హెడ్మాస్టర్లుసూచన చేస్తే వాళ్ళు స్వీకరిస్తారుపర్య వేక్షణకూడా ప్రతిఫలంగా ఉంటుందికానీ ఒకే కేటగిరిలో ఉన్నస్కూల్ అసిస్టెంట్లుఅదే స్కూల్ అసిస్టెంట్ లకు బోధన సూచ నలు చేస్తేఅది అతని ఆస్కూల్ అసిస్టెంట్ యొక్కఆత్మగౌరవాన్నిదెబ్బ తీసినట్టు ఉంటుంది ప్యా నల్ ఇన్స్పెక్షన్ టీంలో గెజిటెడ్ ప్రధాన ఉపాధ్యాయులు మండల విద్యా

ధికారులు జిల్లా విద్యాశా ఖ కార్యాలయంలో పనిచేస్తున్న వివిధ కేటగిరీలకు చెందిన ఇన్చార్జులు ఎగ్జామినేషన్ బ్రాంచ్అ న్ని రకాల కోఆర్డినేటర్లు మాత్రమే ఉండాలి ప్యానల్ ఇన్స్పె క్షన్లు పునరాలోచన చేసి పర్యవేక్షణ పోస్టులు భర్తీ చేసిన తదుపరి పాఠశాల పర్యవేక్షణ బలోపేతం అవుతుంది తద్వారా ప్రభుత్వ పాఠశాలలో బలపడతాయని తెలంగాణ ప్రాంత ఉపాధ్యాయసంఘం భావిస్తుంది ఈకార్యక్రమంలో తపస్ రంగారెడ్డి జిల్లా ప్రధాన కార్యదర్శి పూజరి రమేశ మండల అధ్యక్షులు గంట గోపాల్ రెడ్డి రాష్ట్రబాధ్యులు మహేష్ కుమార్ జిల్లాకార్యదర్శి బికె శంకర్ జిల్లా బాధ్యులు రాజేశ్వర్ రెడ్డి మండలబాధ్యులు ఆస్కని రాజు రావుల ఐలయ్య పొట్టి మహేష్ కుమార్ లుతది తరులుపాల్గొ న్నారు.

# అనాథ విద్యార్థులకు అండగా ఫ్రెండ్స్ గ్రూప్

- **ది సుధీర్ ఫౌండేషన్‌కు నిత్యావసర సరుకులు అందజేసిన జిల్లా గణేష్ నేత**

**కూకట్ పల్లి సెప్టెంబర్ 18 వెలుతురు:**

ఆల్విన్ కాలనీ డివిజన్ పరిధిలోని విద్యార్థులకు సేవలందిస్తున్న ది సుధీర్ ఫౌండేషన్ కు ఫ్రెండ్స్ గ్రూప్ ఆధ్వర్యంలో నిత్యావసర సరుకులను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా గణేష్ నేత పాల్గొని ఫౌండేషన్ నిర్వాహకులకు సరుకులను అందజేశారు. ఈ సందర్భంగా జిల్లా గణేష్ నేత మాట్లాడుతూ ది సుధీర్ ఫౌండేషన్ వ్యవస్థాపకుడు రాజీవ్ ఆధ్వర్యంలో సుమారు 120 మంది విద్యార్థులకు విద్యతో పాటు హాస్టల్ వసతి కల్పిస్తున్నారని తెలిపారు. తల్లిదండ్రులు లేని పిల్లలు, ఒంటరి మహిళల పిల్లలు, ఆర్థిక స్థోమత లేని కుటుంబాలకు చెందిన విద్యార్థులకు విద్య, వసతి, భోజన సదుపాయాలు కల్పించేందుకు ఫౌండేషన్ చేస్తున్న కృషి అభినందనీయమన్నారు. విద్యార్థులకు అద్దె హాస్టళ్లలో వసతి కల్పిస్తూ చదివించడం వల్ల ఫౌండేషన్‌పై ఆర్థిక భారం పడుతోందని తెలిపారు. భోజన సదుపాయాల నిర్వహణ కూడా పెద్ద వ్యయంతో కూడుకున్నదని, కొన్ని సందర్భాల్లో విద్యార్థులకు సమయానికి భోజనం అందించడంలో ఇబ్బందులు ఎదురవుతున్న విషయాన్ని సోషల్ మీడియా ద్వారా ఫ్రెండ్స్ గ్రూప్ సభ్యులు తెలుసుకున్నారని ఈ నేపథ్యం లో తమకు తోచిన సహాయంగా నిత్యావసర సరుకులను ఫౌండేషన్‌కు అందజేసి, విద్యార్థుల యోగక్షే

మాలను తెలుసుకున్నామని తెలిపారు. విద్యార్థుల భవిష్యత్తుకు అండగా నిలిచేందుకు దాతలు, సేవా సంస్థలు ముందుకు రావాలని ఆయన కోరారు. ఫౌండేషన్‌కు సహాయం చేయదలిచిన వారు వ్యవస్థాపకుడు రాజీవ్‌ను 99591230 29 నంబర్‌లో సంప్రదించాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో ఫ్రెండ్స్ గ్రూప్ సభ్యులు సూరిబాబు, ఆనంద్, రమేష్, సంగారెడ్డి, లక్ష్మణ్, విజయ్ తదితరులు పాల్గొన్నారు.

# చట్టాలపై అవగాహన సదస్సు

**నల్లగొండ సెప్టెంబర్ 18 వెలుతురు ప్రతినిధి:**

జిల్లా న్యాయ సేవాధికార సంస్థ ఆధ్వర్యంలో నల్గొండ పట్టణంలోని ప్రభుత్వ బాలికల ఉన్నత పాఠశాలలో సీనియర్ సివిల్ జడ్జి, జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి హిమబిందు విద్యార్థులకు చట్టాలపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ బాల్య వివాహాలపై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు తాహెరా ఇఫ్ఫత్, సీనియర్ ఉపాధ్యాయురాలు

శ్రీ వాణి దేవి, సూపర్డెంట్ స్వర్ణలత, కోర్టు సిబ్బంది ప్రభాకర్, పి ఎల్ వి పగడాల నాగయ్య, పాఠశాల ఉపాధ్యాయినులు, సిబ్బంది పాల్గొన్నారు.

# నాణ్యతా ప్రమాణాలతో సీసీ రోడ్డు పనులు పూర్తి చేయాలి

- **ఎస్ఎం కాలనీలో సీసీ రోడ్డు పనులను పరిశీలించిన మున్సిపల్ చైర్మన్ సాత ప్రవీణ్‌కుమార్**

**శంకర్‌పల్లి, వెలుతురు సెప్టెంబర్ 18 :**

శంకర్‌పల్లి మున్సిపాలిటీ 11వ వార్డు పరిధిలోని ఎస్ఎం కాలనీలో జరుగుతున్న సీసీ రోడ్డు నిర్మాణ పనులను మున్సిపల్ చైర్మన్ సాత ప్రవీణ్‌కుమార్ పరిశీలించారు. ఈ సందర్భంగా రోడ్డు నిర్మాణ పనుల నాణ్యతను పరిశీలించి, నాణ్యతా ప్రమాణాలను పాటిస్తూ పనులను వేగవంతంగా పూర్తి చేయాలని సంబంధిత అధికారులకు సూచించారు. కాలనీ ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా నిర్మాణ పనులను చేపట్టాలని తెలిపారు. ప్రజలకు మెరుగైన మౌలిక వసతులు కల్పించడమే లక్ష్యంగా అభివృద్ధి

పనులను పర్యవేక్షిస్తున్నట్లు పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్‌పర్సన్ శ్వేత పాండు రంగారెడ్డి, కౌన్సిలర్ ఫైముదా బేగం (సమ్మి), రంగారెడ్డి జిల్లా కాంగ్రెస్ ఉపాధ్యక్షులు గోపాలరెడ్డి, మున్సిపల్ పార్టీ అధ్యక్షులు చంద్రమౌళి, నాయకులు బాలకృష్ణ, అనంతరెడ్డి, కాలనీ వాసులు పాల్గొన్నారు.

# ఆరుట్ల గ్రామంలో ఘనంగా విశ్వకర్మ సంఘం ఆధ్వర్యంలో విరాట్ విశ్వకర్మ జయంతి వేడుకలు

**మంచాల వెలుతురు సెప్టెంబర్ 18:**

మంచాల మండలం విశ్వకర్మ జయంతి సందర్భంగా ఆరుట్ల గ్రామంలోని విశ్వకర్మ సంఘం అధ్యక్షుడు ఇంద్రోజ్ నరేష్ చారిఉపాధ్యక్షుడు ఇంద్రోజ్ పురుషోత్తంచారి కార్యదర్శి కొల్లోజ్ శంకర చారి ఆధ్వర్యంలో విరాట్ విశ్వకర్మ చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు యజ్ఞం పూజా కార్యక్రమం ఏర్పాటు చేశారు యజ్ఞం పూజలో విశ్వకర్మ సంఘానికి చెందిన సభ్యులు దంపతుల తో యజ్ఞంలో కూర్చొని ప్రత్యేక పూజలు చేశారు వర్షాలు బాగా కృషి ప్రజలు సుఖ సంతోషాలతో జీవించాలని ఆదేవుని వేడుకున్నారు ఈకార్యక్రమంలో పెద్దఎత్తున విశ్వకర్మ సం ఘం కుటుంబాలకు చెందిన మహిళలు పెద్దఎత్తున పాల్గొని విశ్వకర్మ జయంతి కార్యక్రమం ఘ నంగా నిర్వహిం చారు ఈకార్యక్రమంలో గ్రామంలోని విశ్వకర్మ సంఘానికి చెందిన సభ్యులు కు

లపెద్దలు మహిళలు పెద్దఎత్తున పాల్గొన్నారు.

# గణనాథుడి ఆశీస్సులు ప్రజలందరిపై ఉండాలి:నర్సింగ్ యాదవ్

**కూకట్ పల్లి సెప్టెంబర్ 18 వెలుతురు:**

ఎల్లమ్మబండలో వినాయక భక్త బృందం ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన వినాయక మండపం వద్ద కొలువు దీరిన గణనాథుని ప్రత్యేక పూజలో కంటెస్టెడ్ కార్పొరేటర్ అభ్యర్థి నర్సింగ్ యాదవ్ స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ప్రతి ఒక్కరి జీవితంలో సుఖసంతోషాలు, శాంతి, అభివృద్ధి కలగాలని ఆకాంక్షించారు. వినాయక చవితి పర్వదినాన్ని భక్తిశ్రద్ధలతో నిర్వహిస్తూ ఐక్యతను చాటుకోవడం అభినందనీయమన్నారు. ఈ కార్యక్రమంలో వినాయక భక్త బృందం నిర్వాహకులు చిన్నాల శ్రీనివాస్, వెంకటేష్ గౌడ్, సంపత్, యాకయ్య గౌడ్, భవాని, శ్రీకాంత్, రాము, కృష్ణ, యూసుఫ్ పాల్గొన్నారు. స్థానిక భక్తులు పెద్ద సంఖ్యలో హాజరై స్వామివారిని దర్శించుకుని ప్రత్యేక పూజల్లో పాల్గొన్నారు.

# విద్యార్థులు ఆరోగ్య సూత్రాలు పాటించాలి

- **వ్యక్తిగత పరిశుభ్రతతోనే సంపూర్ణ ఆరోగ్యం డాక్టర్ ప్రవీణ్ కుమార్**
- **విద్యార్థులకు వైద్య పరీక్షలు నిర్వహించిన వైద్య బృందం**

**గుండాల, సెప్టెంబర్ 18 (వెలుతురు):**

విద్యార్థులు చిన్ననాటి నుంచే ఆరోగ్య సూత్రాలను పాటిస్తూ వ్యక్తిగత పరిశుభ్రతకు ప్రాధాన్యత ఇవ్వాలని మండల వైద్యాధికారి డాక్టర్ ప్రవీణ్ కుమార్ సూచించారు. శుక్రవారం గుండాల మండల కేంద్రంలోని ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థులకు ఆరోగ్య సూత్రాలపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు.ఈ సందర్భంగా డాక్టర్ ప్రవీణ్ కుమార్ మాట్లాడుతూ.. ప్రతి విద్యార్థి ప్రతిరోజూ వ్యక్తిగత పరిశుభ్రత పాటించాలని సూచించారు. చేతులను భోజనం చేసే ముందు, అనంతరం, అలాగే బయట నుంచి ఇంటికి వచ్చినప్పుడు సబ్బుతో శుభ్రంగా కడుక్కోవడం అలవాటుగా చేసుకోవాలని తెలిపారు. పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవడంతో పాటు, పరిశుభ్రత ఆవశ్యకతను కుటుంబ సభ్యులకు, చుట్టుపక్కల ప్రజలకు కూడా తెలియజేయాలని విద్యార్థులకు సూచించారు. ఆరోగ్యంపై నిర్లక్ష్యం చేయకుండా ఎప్పటికప్పుడు వైద్య పరీక్షలు చేయించుకోవాలని, అనారోగ్య లక్షణాలు కనిపించిన వెంటనే వైద్యులను సంప్రదించాలని ఆయన పేర్కొన్నారు. విద్యార్థుల ఆరోగ్యం బాగుంటేనే వారు విద్యలో కూడా మెరుగ్గా రాణించగలరని తెలిపారు.

**విద్యార్థులకు వైద్య పరీక్షలు**

పాఠశాల ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన వైద్య శిబిరంలో విద్యార్థులకు వివిధ ఆరోగ్య పరీక్షలు నిర్వహించారు. ఇందులో భాగంగా షుగర్, బీపీ పరీక్షలతో పాటు రక్త నమూనాలను సేకరించి అవసరమైన వైద్య పరీక్షలు నిర్వహించారు.

విద్యార్థుల ఆరోగ్య పరిస్థితిని పరిశీలించి తగిన ఆరోగ్య సూచనలు అందించారు. పాఠశాలలో ఇలాంటి ఆరోగ్య అవగాహన కార్యక్రమాలు నిర్వహించడం వల్ల విద్యార్థుల్లో వ్యక్తిగత పరిశుభ్రత, ఆరోగ్య పరిరక్షణపై అవగాహన పెరుగుతుందని పాఠశాల ప్రధానోపాధ్యాయులు తెలిపారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు గంధం చంద్రకళ, సీహెచ్ఓ వెంకటేష్, గుండాల గ్రామ సర్పంచ్ దేవర బోయిన ఐలయ్య, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు ఇమ్మడి దశరథ గుప్తా, ఎండీ షర్ఫుద్దీన్, పాఠశాల ఉపాధ్యాయ బృందం, వైద్య సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# గణనాథునికి ప్రత్యేక పూజలు

- **శ్రీ ఆద్య హాస్పిటల్ ఎండి. దేశిడి రాజు గౌడ్**

**మునుగోడు వెలుతురు సెప్టెంబర్ 18:**

గణనాథుని ఆశీస్సులతో గ్రామంలో ఉన్న ప్రజలందరూ సుఖ సంతోషాలతో ఉండాలని శ్రీ ఆద్య హాస్పిటల్ ఎండి. దేశిడి రాజు గౌడ్ అన్నారు మండల పరిధిలోని గూడపూర్ గ్రామంలో శుక్రవారం ఆయన సతీమణి రమ్య తో కలిసి ప్రత్యేక పూజలు చేశారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అన్ని వర్గాల పేద ప్రజలకు తన వంతుగా సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్నానని స్పష్టం చేశారు. గణేష్ నవరాత్రి ఉత్సవాలకు నా వంతుగా ప్రతి సంవత్సరం సహాయ సహకారాలు అందిస్తున్నానని అన్నారు. కమిటీ నిర్వాహకులు దేశి డి

రాజు గౌడ్– రమ్య దంపతులను శాలువాతో ప్రత్యేకంగా సన్మానించారు.

# పకడ్బందీగా చేయూత పెన్షన్స్ వెరిఫికేషన్ఎంపీడీఓ

**నూతనకల్ సెప్టెంబర్ 18 (వెలుతురు):**

మండల వ్యాప్తంగా అధికారులు చేయూత పెన్షన్స్ వెరిఫికేషన్ ముమ్మరంగా నిర్వహిస్తున్నారు. శుక్రవారం యడవల్లి గ్రామ పంచాయతీ లో ఎంపీడీఓ సునీత పర్యవేక్షించి పరిశీలించారు.మండల వ్యాప్తంగా 888 దరఖాస్తులు రాగ వంటరి మహిళా 76,వి తంతువు 437,డిసబుల్ 161,చేనేత 27,గీత కార్మికులు 187 దరఖాస్తులు వచ్చాయి అని ఎంపీడీఓ తెలిపారు.ఈ కార్యక్రమం లో సర్పంచ్ సరిత కృష్ణ యాదవ్, పంచాయతీ కార్యదర్శి చల్లమయ్య, బయ్యా గంగయ్య

పాల్గొన్నారు.

# అమరవీరుల కుటుంబాలను ప్రభుత్వం గౌరవించాలి

**గుండాల సెప్టెంబర్ 18 (వెలుతురు):**

తెలంగాణ రైతాంగ సాయుధ పోరాట అమరవీరుల కుటుంబాలను కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు గౌరవించాలని సీపీఎం రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు, యాదాద్రి భువనగిరి జిల్లా కార్యదర్శి ఎం.డి. జహంగీర్ కోరారు.తెలంగాణ సాయుధ రైతాంగ పోరాట వారోత్సవాల ముగింపు సందర్భంగా గురువారం రాత్రి గుండాల మండలం మరిపడిగ గ్రామంలో అమర వీరుల స్తూపాలకు పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం గ్రామ పంచాయతీ ఆవరణలో మండల కార్యదర్శి మద్దెపురం రాజు అధ్యక్షతన బహిరంగ సభ నిర్వహించారు.ఈ సందర్భంగా జహంగీర్ మాట్లాడుతూ నిజాం పాలనలో దోపిడీ,

వెట్టిచాకిరీ, అణచివేతకు వ్యతిరేకంగా రైతులు, కూలీలు, పేద ప్రజలు ఐక్యంగా పోరాడారని అన్నారు. చరిత్రను వక్రీకరించకుండా నాటి పోరాట స్ఫూర్తిని భవిష్యత్ తరాలకు తెలియజేయాలని పిలుపునిచ్చారు. దేశ భవిష్యత్తులో కమ్యూనిస్టుల పాత్ర కీలకమని ఆయన పేర్కొన్నారు.కార్యక్రమంలో సర్పంచ్ గూడెపు కుమార్, కొండమడుగు నర్సింహ, మాటూరి బాలరాజు, కల్లూరి మల్లేశం, దాసరి పాండు, సింగారం సునీత, గడ్డం వెంకటేష్ పాల్గొన్నారు.

# వేయి రోజుల ప్రజా పాలనలో రెండు వేల కోట్లు మంజూరు చేయించిన రాజగోపాల్ రెడ్డి

- **కాంగ్రెస్ రాష్ట్ర నాయకులు జక్కలి ఐలయ్య యాదవ్**

**నారాయణపురం వెలుతురు సెప్టెంబర్ 18:**

ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి వెయ్యి రోజుల కాంగ్రెస్ ప్రభుత్వ ప్రజా పాలనలో మునుగోడు నియోజకవర్గ అభివృద్ధికి ఎమ్మెల్యే కోమటి రెడ్డి రాజగోపాల్ రెడ్డి రెండు వేల కోట్ల రూపాయలు మంజూరు చేయించాడని కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు జక్కలి ఐలయ్య యాదవ్ అన్నారు. కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో ఐలయ్య యాదవ్ మాట్లాడుతూ గతంలో ఎన్నడు లేని విధంగా నియోజకవర్గ అభివృద్ధికి నిధులు మంజూరు చేయించిన రాజగోపాల్ రెడ్డికి కృతజ్ఞతలు తెలిపారు. రోడ్ల అభివృద్ధి కోసం పంచాయతీరాజ్ .ఆర్ అండ్ బి .హ్యామ్ పథకాల ద్వారా వెయ్యి కోట్లకు పైగా మంజూరు అయ్యాయని తెలిపారు. పంచాయతీరాజ్ రోడ్లను ఆర్ అండ్ బి రోడ్లుగా మార్చి డబల్ రోడ్డుగా వేయడం. పంచాయతీ రాజ్ రోడ్డు 12 ఫీట్ల ఉండేదాన్ని 18 ఫీట్లుగా వేస్తు పెద్ద ఎత్తున విధులు మంజూరు చేశారని చెప్పారు. విద్యుత్ సబ్ స్టేషన్లు . హెల్త్ సబ్ సెంటర్స్. ఇంటిగ్రేటెడ్ స్కూల్. తో పాటు అనేక అభివృద్ధి కార్యక్రమాలకు పట్టుబట్టి కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి నిధులు మంజూరు చేయించారని పేర్కొన్నారు. గత బిఆర్ఎస్ పది సంవత్సరాల కాలంలో ఇన్ని నిధులు రాలేదని వచ్చిన నిధులు కూడా రాజగోపాల్ రెడ్డి రాజీనామా తోనే వచ్చాయని పేర్కొన్నారు .నియోజకవర్గంలో తమ ఉనికి చాటుకోవడం కోసమే బిఆర్ఎస్ బిజెపి పార్టీలు కాంగ్రెస్ ప్రభుత్వం పై తప్పుడు ప్రచారం చేస్తున్నాయని విమర్శించారు. టిఆర్ఎస్ ప్రభుత్వంలో అధికారం అడ్డం పెట్టుకొని కెసిఆర్ కుటుంబం లక్షల కోట్లు దోచుకుందని విమర్శించారు. నిండు అసెంబ్లీలో కెసిఆర్ కుటుంబ దోపిడీని సీఎం రేవంత్ రెడ్డి బయట పెట్టడం తో కేటీఆర్ . హరీష్ రావు లు కల్లు తాగిన కోతి లాగా అరుస్తున్నారని విమర్శించారు. కెసిఆర్ ఆక్రమించిన

భూములపై అక్రమంగా సంపాదించిన ఆస్తులపై విచారణ జరిపి ప్రభుత్వం స్వాధీనం చేసుకుని పేద ప్రజలకు పంపించాలని ప్రభుత్వాన్ని కోరారు.సమావేశంలో సీనియర్ నాయకులు మందుగుల బాలకృష్ణ. కుక్కల నరసింహ. సర్పంచ్ లు జరుపుల జగన్. కరెంటు లక్ష్మీశ్రీరామ్ నాయక్ . తోటకూరి శంకర్. లోడ్ రఘు. నాయకులు కురిమిద్దె గోపాల్. బద్దుల యాదగిరి. జేరుపుల శ్రీను పాల్గొన్నారు.

# క్రీడాకారులకు సేవాభావంతో భోజన వసతి

**మునుగోడు, సెప్టెంబర్ 18 (వెలుతురు):**

మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న రెండు రోజుల నియోజకవర్గస్థాయి క్రీడా పోటీల్లో పాల్గొన్న క్రీడాకారులకు కాంగ్రెస్ పార్టీ మండల నాయకుడు ముచ్చపోతుల శ్రీనివాస్ భోజన వసతి ఏర్పాటు చేశారు. కి.శే. ముచ్చపోతుల మారయ్య–రాములమ్మ జ్ఞాపకార్థం శ్రీనివాస్ ఆధ్వర్యంలో వివిధ గ్రామాల నుంచి వచ్చిన క్రీడాకారులకు భోజనం అందించారు. క్రీడాకారులకు భోజన సదుపాయం కల్పించడం ద్వారా వారి పట్ల తనకున్న అభిమానంతో పాటు సామాజిక బాధ్యతను చాటుకున్నారు. క్రీడాకా

రులకు అవసరమైన సమయంలో అండగా నిలిచి సేవా కార్యక్రమం నిర్వహించడం అభినందనీయమని పలువురు పేర్కొన్నారు.ఈ సందర్భంగా ముచ్చపోతుల శ్రీనివాస్‌ను పలువురు అభినందించారు.

# అవార్డులు అందుకోవడం అభినందనీయం

- **జిల్లా రచయితల సంఘం అధ్యక్షుడు, కవి డాక్టర్ పోరెడ్డి రంగయ్య.**

**మోత్కూర్, సెప్టెంబర్ 18,వెలుతురు :**

మోత్కూరు ప్రజాభారతి సాహిత్య, సాంస్కృతిక ,సామాజిక సేవా సంస్థ ప్రతినిధులు ఈ .రాంప్రసాద్, దర్శనాల వెంకన్న, కూరెళ్ల యాకస్వామి ఉత్తమ ఉపాధ్యాయులుగా జిల్లా స్థాయిలో అవార్డులు అందుకోవడం, ప్రజాభారతి మరో ప్రతినిధి ప్రణయ్ రాజ్ వంగరి వికీపీడియాలో పదేళ్లపాటు రోజుకో వ్యాసం రాసి ప్రపంచ రికార్డును సాధించడం అభినందనీయమని జిల్లా రచయితల సంఘం అధ్యక్షుడు, కవి డాక్టర్ పోరెడ్డి రంగయ్య అన్నారు. శుక్రవారం స్థానిక విశ్రాంత ప్రభుత్వ ఉద్యోగుల సంఘ భవనంలో అవార్డు గ్రహీతలకు అభినందన కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా పాల్గొని మాట్లాడారు. మోత్కూరు ప్రాంతం కవులు కళాకారులకు సాహితీ సాంస్కృతిక

కార్యక్రమాలకు పేరెన్నికగలదని పేర్కొన్నారు ఈ ప్రాంతంలోని ఉపాధ్యాయులు సైతం ఉత్తమ బోధన చేస్తూ అవార్డులు అందుకోవడం అభినందనీయమని అన్నారు కార్యక్రమంలో అమ్మ యాది పెండెం ఫౌండేషన్ వ్యవస్థాపక అధ్యక్షుడు పెండెం సత్యనారాయణ, ప్రజాభారతి అధ్యక్ష, కార్యదర్శులు బోళ్ళ హనుమంతు, బయ్యని వెంకటేశ్వర్లు, పూర్వ అధ్యక్ష కార్యదర్శులు దేవినేని అరవిందరాయుడు, గుమ్మిడేల్లి వెంకన్న ,టి. ఉప్పలయ్య , ఎం.జయశ్రీ ,టి .మనోహరా చారి, జి వెంకటేశ్వర్లు, జన విజ్ఞాన వేదిక జిల్లా అధ్యక్షుడు సూరోజు భాస్కరాచారి, ముఖ్య సలహాదారు ఎస్ ఎన్ చారి , కవయిత్రి మోత్కూరు సుజాత పాల్గొన్నారు.ఈ అవార్డు గ్రహీతలను ఘనంగా సన్మానించారు.

# కల్లుగీత పారిశ్రామిక సహకార సంఘం నూతన కార్యవర్గం ఎన్నిక

**మోత్కూరు, సెప్టెంబర్ 18, వెలుతురు :**

కల్లుగీత పారిశ్రామిక సహకార సంఘం ఎన్నికలు ఇటీవల జరగగా గెలుపొందిన అభ్యర్థులచే శుక్రవారం నాడు గీత కార్మిక సంఘం కార్యాలయంలో నూతన పాలకవర్గాన్ని ఎన్నికల అధికారి, జిల్లా కో–ఆపరేటివ్ సీనియర్ ఇన్స్పెక్టర్ విజయకృష్ణ ప్రమాణ స్వీకారం చేయించారు. ఈ సందర్భంగా ఎన్నికల అధికారి మాట్లాడుతూ నూతన పాలకవర్గం ఐదేళ్ల వరకు కొనసాగుతుందని, సమర్థవంతంగా పనిచేయాలని సూచించారు. అనంతరం నూతన అధ్యక్షుడు సురేష్ గౌడ్ మాట్లాడుతూ గీత కార్మికుల కు ఎలాంటి సమస్యలున్నా తమ దృష్టికి తీసుక వస్తే పరిష్కరిస్తారన్నారు. తన ఎన్నికకు సహకరించిన పాలకవర్గానికి ఆయన కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో డైరెక్టర్లు బంధారపు యాదగిరి, బీసు సత్తయ్య, బోడిగే శ్రీహరి,సూదగాని కిష్టయ్య ,బుషిగంపల పుష్ప,మొరిగాల నర్సమ్మ ,గౌడ కుల పెద్దలు,నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# గణనాథుడి సేవలో అన్నదానం

**మునుగోడు,సెప్టెంబర్ 18 (వెలుతురు ):**

మండల కేంద్రంలోని పాత ఎస్సీ కాలనీలో గణేష్ నవరాత్రుల సందర్భంగా శుక్రవారం అన్నదాన కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు.మాజీ ఎంపీటీసీ బొడ్డు శ్రావణి నాగరాజు గౌడ్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ఈ కార్యక్రమంలో భక్తులకు అన్నప్రసాదాన్ని పంపిణీ చేశారు. గణనాథుడి ఆశీస్సులతో ప్రజలంతా సుఖసంతోషాలతో, ఆయురారోగ్యాలతో ఉండాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ మిర్యాల వెంకటేశ్వర్లు, బీజేపీ లేబర్ సెల్ జిల్లా కో–కన్వీనర్ మాదగోని నరేందర్ గౌడ్,రియల్ ఎస్టేట్ వ్యాపారి పందుల యాదయ్య, 3వ వార్డు సభ్యురాలు

పందుల ప్రియాంక లింగస్వామి,పందుల శ్రీనివాస్, పందుల సంపత్‌కుమార్, అశోక్,పోలే రాజు, పందుల సైదులు,పోలే వెంకటేశ్వర్లు,ఏర్పుల నాగేష్,గణేష్ ఉత్సవ కమిటీ సభ్యులు, భక్తులు పాల్గొన్నారు.

# ఇబ్రహీంపట్నం యాచారం మండలాల రోడ్ల నిర్మాణల గురించి అసెంబ్లీలో ప్రభుత్వాన్ని కోరిన ఇబ్రహీంపట్నం ఎమ్మెల్యే మల్ రెడ్డి రంగారెడ్డి

- **వర్కింగ్ సీజన్ దృష్ట్యా పనులు నెమ్మదించాయన్న మంత్రి త్వరలోనే పూర్తిచేస్తామని కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి**



**ఇబ్రహీంపట్నం వెలుతురు సెప్టెంబర్ 18:**

ఇబ్రహీంపట్నం నియోజకవర్గంఎమ్మెల్యే మల్ రెడ్డి రంగారెడ్డి అసెంబ్లీలో మాట్లాడుతూపలుమార్గాల్లో రోడ్లనిర్మాణం ప్రారంభించినా పనులు పూర్తికాకపోవటంపై ప్రశ్నించారు ఇబ్రహీంపట్నంనుం చి రాయపోల్ ముకునూర్ దండుమైలారం నాగన్‌పల్లి పోల్కంపల్లి గ్రామాలకు వెళ్లే ప్రధాన మా ర్గం పనులు ప్రారంభించినా రోడ్డును తవ్వి వదిలేసినట్లు చెప్పారు ఈకారణంగా అనేక ఇబ్బందు లు ఎదురవుతున్నట్లు వివరిం చారు నాగార్జున సాగర్ ప్రధాన రహదారి నుంచి యాచారం మం డలంలోని నందివనపర్తి కుర్మిద్ద మల్కీజ్‌గూడ మేడిపల్లి తదితర గ్రామాల మీదుగా ఫ్యూచర్ సిటీకి వెళ్లే రోడ్ల పనులు సైతం పెండింగ్‌లో ఉన్నట్లు శాసనసభా వేదికగా మల్‌రెడ్డి వివరించారు నె లల తరబడిగా పనులు నిలిచిపోవటంతో ప్రజలు అవ స్థలకు గురవుతున్నట్లు చెప్పారు.మల్‌రె డ్డి రంగారెడ్డి లేవ నెత్తిన అంశాలకు రోడ్లు భవనాలశాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి గారు స మాధానమిచ్చారు వ ర్కింగ్ సీజన్ దృష్ట్యా పనుల్లో కొంతజాప్యం జరిగినట్లు చెప్పారు త్వరలోనే పనులు ప్రారంభించి వీలైనంత త్వరగాపూర్తిచేయనున్నట్లు మంత్రి స్పష్టం చేశారు.

# పోషకాహారంతోనే సంపూర్ణ ఆరోగ్యం

- **సర్పంచ్ జిట్టగోని సైదమ్మ సైదులు.**

**మునుగోడు, సెప్టెంబర్ 18 (వెలుతురు):**

ప్రతి ఒక్కరూ పోషకాహారం తీసుకుని ఆరోగ్యంగా ఉండాలని సర్పంచ్ జిట్టగోని సైదమ్మ సైదులు సూచించారు.శుక్రవారం మండల పరిధిలోని రతిపల్లి గ్రామం అంగన్‌వాడీ కేంద్రంలో నిర్వహించిన పోషణ కార్యక్రమంలో ఆమె మాట్లాడారు. గర్భిణులు, బాలింతలు, చిన్నారులకు పౌష్టికాహారం అందించడం పై ప్రత్యేక శ్రద్ధ వహించాలని కోరారు.అనంతరం అంగన్‌వాడీ సూపర్‌వైజర్ మిర్యాల నాగమణి మాట్లాడారు తక్కువ ఖర్చుతో అధిక పోషక విలువలున్న ఆహారంపై అవగాహన కల్పించారు.పిల్లల పోషణలో

తల్లిదండ్రులు, సంరక్షకుల భాగస్వామ్యం అవసరమని, తొలి వెయ్యి రోజుల ప్రాధాన్యాన్ని వివరించారు.ఈ కార్యక్రమంలో వార్డు సభ్యులు రాసమల్ల వెంకన్న,జిట్టగోని అంజమ్మ, జిట్టగోని మల్లేష్,గ్రామ కార్యదర్శి, ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయుడు, ఉపాధ్యాయురాలు, అంగన్వాడీ టీచర్ కే. మంగమ్మ గర్భిణులు, బాలింతలు,పిల్లల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

# ప్రధాని మోడీ 76వ జన్మదిన వేడుకలు

- **రాష్ట్రపతి అవార్డు గ్రహీత గంజి వెంకటేష్‌కు ఘన సత్కారం**

**చౌటుప్పల్ వెలుతురు సెప్టెంబర్ 18:**

భారత ప్రధానమంత్రి శ్రీ నరేంద్ర మోడీ 76వ జన్మదిన వేడుకలు 'సేవ సంకల్ప ఉత్సవ్'లో భాగంగా, జాతీయ చేనేత సహకార సెల్ తరపున గౌరవ రాష్ట్రపతి చేతుల మీదుగా అవార్డు అందుకున్న గంజి వెంకటేష్‌ను చౌటుప్పల్ మున్సిపల్ బీజేపీ నాయకులు ఘనంగా సన్మానించారు.ఈ సందర్భంగా ఆయన నివాసంలో 25 దీపాలు వెలిగించి స్వచ్ఛతకు నాంది పలికారు. అనంతరం గంజి వెంకటేష్‌ను శాలువాతో చిరు సత్కారం చేసి అభినందించారు.కార్యక్రమంలోపట్టణ అధ్యక్షులుకడారి కల్పన యాదవ్ బీజేపీ సీనియర్ నాయకులు రమణ, గోని శంకరయ్య, గుజ్జుల సురేందర్ రెడ్డి, ముత్యాల భూపాల్ రెడ్డి, మాజీ ఫ్లోర్ లీడర్ పోలోజు శ్రీధర్ బాబు, కంచర్ల గోవర్ధన్ రెడ్డి, పోలపల్లి ముత్తయ్య, ఉడుగు వెంకటేశం గౌడ్, కాసుల వెంకటేశం గౌడ్, అమృతం దశరథ, వనం ధనంజయ, గోశిక పురుషోత్తం, కడారి ఐలయ్య, బడుగు కృష్ణ, పర్నే శ్రీనివాస్ రెడ్డి, వెంకట్ రెడ్డి. బూత్ అధ్యక్షులు గోశిక ధనంజయ, గోశిక భావన రుషి తదితర పార్టీ కార్యకర్తలు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

# నిమజ్జన ఏర్పాట్లను పరిశీలించిన మున్సిపల్ కమీషనర్

**మోత్కూర్జ్న, సెప్టెంబర్ 18,వెలుతురు :**

మోత్కూర్ మున్సిపల్ కమీషనర్ జి నర్సయ్య మోత్కూర్ పెద్ద చెరువు వద్ద గణేష్ విగ్రహాల నిమజ్జనం చేయుటకు గుంతలమయం అయిన రోడ్డును జె సి బి తో సరి చేయించి, నిమజ్జనం పాయింట్ వద్ద పారిశుధ్య పనులను పరిశీలించారు.భక్తులకు ఎలాంటి ఇబ్బంది లేకుండా చూడాలని సిబ్బందికి తగు సూచనలు తెలియజేశారు.వీరి మున్సిపాలిటీ సిబ్బంది

వెంట చారీ, నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా స్వామి వివేకానంద యూత్ ఆధ్వర్యంలో గణనాధునికి పూజలు

- **ఎలిమినేడు గ్రామ కాంగ్రెస్ పార్టీ నాయకుడు కొట్టమల్ల శ్రీశైలం**

**ఇబ్రహీంపట్నం వెలుతురు సెప్టెంబర్ 18:**

ఇబ్రహీంపట్నం మండల పరిధిలోని ఎలిమినేడు గ్రామానికి చెందిన గ్రామ కాంగ్రెస్ పార్టీ నాయ కులు కొట్టమల్ల శ్రీశైలం దంపతులు స్వామి వివేకానంద యూత్ గణనాధునికి శుక్రవారం ఘనం గా పూజలు నిర్వహించారు గణనాధుని ఆశీస్సులు ప్రజలపై ఎల్లవేళలా ఉం డాలని వర్షాలు బాగా కురిసి పంటలు బాగా పండాలని కోరుకున్నారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు పి.రామకృష్ణ.భాస్కర్, బన్నీ ప్రణతి లక్ష్మీ గ్రామస్తులు తదితరులు పాల్గొన్నా రు.

# రోడ్ల విస్తరణలో 'అందరికీ ఒకే నిబంధన'

- వివక్ష లేకుండా అన్ని ప్రధాన రహదారులను విస్తరించాలి: బీజేపీ

**జహీరాబాద్ వెలుతురు సెప్టెంబర్ 18:**

సంగారెడ్డి జిల్లా జహీరాబాద్ పట్టణంలో చేపడుతున్న రహదారి విస్తరణ చర్యల్లో ఎలాంటి వివక్షకు తావులేకుండా, అందరికీ ఒకే విధమైన నిబంధనలు వర్తించేలా చర్యలు తీసుకోవాలని బీజేపీ నాయకులు డిమాండ్ చేశారు. ఈ మేరకు బీజేపీ పట్టణ అధ్యక్షుడు పూల సంతోష్ ఆధ్వర్యంలో మున్సిపల్ కమిషనర్‌కు వినతిపత్రం సమర్పించారు. పట్టణ అభివృద్ధి, ప్రజల రాకపోకలకు రహదారుల విస్తరణ అవసరమని, అయితే ఏ ప్రాంతంలోనైనా సమాన ప్రాతిపదికన చర్యలు చేపట్టాలని వారు కోరారు. లతీఫ్ రోడ్డు, బ్లాక్ రోడ్డు, సుభాష్ గంజ్, ఆదర్శనగర్, ఎమ్మార్వో కార్యాలయ రోడ్డు తదితర ప్రధాన రహదారులను కూడా త్వరితగతిన విస్తరించాలని విజ్ఞప్తి చేశారు.రహదారి విస్తరణ విషయంలో రాజకీయ ఒత్తిళ్లకు తలొగ్గకుండా, ఎవరికీ అనుకూలంగా లేదా వ్యతిరేకంగా వ్యవహరించకుండా నిబంధనలను అందరికీ సమానంగా అమలు చేయాలని బీజేపీ నాయకులు స్పష్టం చేశారు. పట్టణ అభివృద్ధి, ప్రజా ప్రయోజనాలే ప్రాధాన్యంగా అధికారులు నిర్ణయాలు తీసుకోవాలని కోరారు.ఈ కార్యక్రమంలో బీజేపీ రాష్ట్ర నాయకులు శ్రీనివాస్ గౌడ్, సుదీర్ బండారి, కౌన్సిలర్లు బొగ్గుల సంతోష్, అప్పం శ్రావణ్, ఓబీసీ మోర్చా జిల్లా కోశాధికారి మారయ్య, జిల్లా కౌన్సిల్ సభ్యులు గంకటి బాల్రెడ్డి, నాయకులు సంతోష్, రాయిపల్లి సునీల్, సురేష్ పూరి, వేణు, కడికే మంజునాథ్ పాల్గొన్నారు.

# ప్రకృతి, సమగ్ర వ్యవసాయంపై రైతులకు అవగాహన

- హుగ్గెళ్ళి రైతు వేదికలో శాస్త్రవేత్తలు, వ్యవసాయ అధికారుల సూచనలు...

**జహీరాబాద్ వెలుతురు సెప్టెంబర్ 18:**

సంగారెడ్డి జిల్లా జహీరాబాద్ మండల కేంద్రంలోని హుగ్గెళ్ళి రైతు వేదికలో ప్రకృతి వ్యవసాయం, సమగ్ర వ్యవసాయ విధానాలపై రైతులకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ పరిశోధన స్థానం బసంత్‌పూర్ శాస్త్రవేత్త విజయలక్ష్మి పాల్గొని ప్రకృతి వ్యవసాయంలో స్థానికంగా లభించే సహజ వనరుల వినియోగం, నేల ఆరోగ్య పరిరక్షణ, జీవ వైవిధ్య ప్రోత్సాహం, రసాయన ఎరువులు మరియు మందుల వినియోగాన్ని తగ్గించే పద్ధతులపై రైతులకు వివరించారు.నేలలోని సూక్ష్మజీవుల ప్రాధాన్యం, సేంద్రియ పదార్థాల వినియోగం, పంటల ఆరోగ్యకరమైన పెరుగుదలకు అనుసరించాల్సిన విధానాలను ఆమె వివరించారు. ప్రకృతి వ్యవసాయం ద్వారా ఉత్పత్తి వ్యయాలు తగ్గడంతో పాటు నాణ్యమైన దిగుబడులు సాధించవచ్చని సూచించారు. స్థానిక మండల వ్యవసాయ అధికారి లావణ్య మాట్లాడుతూ సమగ్ర వ్యవసాయ విధానంలో పంటల సాగుతో పాటు పశుపోషణ, కోళ్ల పెంపకం, మేకల పెంపకం, ఉద్యాన పంటలను అనుసంధానం చేసుకోవడం ద్వారా వ్యవసాయ వనరులను సమర్థంగా వినియోగించుకోవచ్చని తెలిపారు. ఒక వ్యవస్థలో ఉత్పత్తి అయ్యే వ్యర్థాలను మరో వ్యవస్థకు వనరుగా మార్చుకోవడం ద్వారా రైతులు అదనపు ఆదాయ మార్గాలను సృష్టించుకోవచ్చని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో రాయిపల్లి గ్రామ సర్పంచ్, వ్యవసాయ విస్తరణ అధికారులు (AEOలు) ఉమా, వీరేందర్, బీటీఎం చరణ్‌తో పాటు పెద్ద సంఖ్యలో రైతులు పాల్గొన్నారు. కార్యక్రమం రైతులకు ప్రకృతి వ్యవసాయం, అనుబంధ రంగాలపై అవగాహన పెంపొందించడంలో ఉపయోగపడిందని అధికారులు తెలిపారు.

# అశోక్ నగర్ వినాయకుని దర్శించుకున్న కేంద్రమంత్రి బండి సంజయ్

- ప్రత్యేక పూజలు నిర్వహించిన కేంద్రమంత్రి , మేయర్ , డిప్యూటీ మేయర్

**కరీంనగర్ వెలుతురు సెప్టెంబర్ 18:**

గణేశ్ నవరాత్రి ఉత్సవాల సందర్భంగా కరీంనగర్ పట్టణం అశోక్ నగర్ వినాయక మండపాన్ని శుక్రవారం రోజున కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ సందర్శించారు. ఈ సందర్భంగా ఆయన స్వామివారికి భక్తిశ్రద్ధలతో ప్రత్యేక పూజలు నిర్వహించి, రాష్ట్ర, దేశ ప్రజలందరూ సుఖసంతోషాలతో, ఆయురారోగ్యాలతో వర్ధిల్లాలని ఆకాంక్షించారు.కేంద్ర మంత్రి బండి సంజయ్‌తో పాటు కరీంనగర్ మేయర్ కొలగని శ్రీనివాస్, డిప్యూటీ మేయర్ వై సునీల్ రావు వినాయకుడిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు.స్థానిక డివిజన్ కార్పొరేటర్ గొట్టెముక్కుల ఉమారాణి వెంకటరమణ వినాయక ఉత్సవ కమిటీ నిర్వాహకులు కేంద్ర మంత్రి బండి సంజయ్, మేయర్, డిప్యూటీ మేయర్లను శాలువాలతో ఘనంగా సన్మానించారు. నగరంలో వినాయక చవితి ఉత్సవాలు ప్రశాంత వాతావరణంలో, వైభవంగా జరిగేలా నిర్వాహకులు తీసుకుంటున్న ఏర్పాట్లను వారు అభినందించారు. ఈ కార్యక్రమంలో స్థానిక నాయకులు, పార్టీ కార్యకర్తలు, వినాయక కమిటీ సభ్యులు పెద్ద సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.

# కొమురవెల్లి స్టేజి వద్ద ఆర్టీసీ బస్సు ప్రమాదంపై మంత్రి పొన్నం ప్రభాకర్ ఆరా

- గాయపడిన ప్రయాణికులకు మెరుగైన వైద్యం అందించాలని అధికారులకు ఆదేశం

**సిద్దిపేట వెలుతురు సెప్టెంబర్ 18:**

సిద్దిపేట జిల్లా కొమురవెల్లి స్టేజి వద్ద సికింద్రాబాద్ – సిద్దిపేట మధ్య ప్రయాణిస్తున్న సిద్దిపేట డిపోకు చెందిన ఆర్టీసీ ఎక్స్‌ప్రెస్ బస్సు ప్రమాదానికి గురైన ఘటనపై రాష్ట్ర రవాణా మరియు బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ ఆరా తీశారు.ప్రమాద ఘటనకు సంబంధించిన వివరాలను తెలుసుకునేందుకు జిల్లా కలెక్టర్, పోలీస్ కమిషనర్, ఆర్టీసీ ఎండీతో ఫోన్‌లో మాట్లాడారు. ప్రమాదానికి గల కారణాలను అడిగి తెలుసుకున్నారు. ఈ ఘటనలో పలువురు ప్రయాణికులు గాయపడగా, క్షతగాత్రులను అధికారు లు వెంటనే సిద్దిపేట ఆసుపత్రికి తరలించి చికిత్స అందిస్తున్నారు.ప్రమాదం జరిగిన వెంటనే ఆర్టీసీ అధికారులు ఘటనా స్థలానికి చేరుకుని సహాయక చర్యలు చేపట్టినట్లు మంత్రి పొన్నం ప్రభాకర్ తెలిపారు. గాయపడిన ప్రయాణికులకు ఎలాంటి ఇబ్బంది లేకుండా తక్షణ వైద్య సహాయం అందించడంతో పాటు, అవసరమైన వారికి మెరుగైన వైద్యం అందేలా చర్యలు తీసుకోవాలని అధికారులకు సూచించారు.

# శిష్యుడి విజయమే గురువుకు అతిపెద్ద గౌరవం

- బిఆర్ఎస్ ఎల్పీ విప్, ఎమ్మెల్యే కేపీ.వివేకానంద్

**కుత్బుల్లాపూర్ వెలుతురు సెప్టెంబర్ 18:**

ఉపాధ్యాయ దినోత్సవాన్ని పురస్కరించుకొని "తెలంగాణ గుర్తింపు పొందిన అఫడబుల్ ప్రైవేట్ పాఠశాలల యాజమాన్యాల సంఘం (ట్రాపసా) గ్రేటర్ కుత్బుల్లాపూర్ ఆధ్వర్యంలో గురు సన్మాన్ పురస్కార్ 2026 కార్యక్రమాన్ని శుక్రవారం నిర్వహించారు. గాజులరామారం లోని పద్మావతి కన్వెన్షన్ లో జరిగిన కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా బిఆర్ఎస్ ఎల్పీ విప్, కుత్బుల్లాపూర్ శాసనసభ్యులు కేపీ వివేకానంద హాజరయ్యారు. కుత్బుల్లాపూర్ లోని ప్రయివేట్ పాఠశాలలో పనిచేస్తున్న 150 మంది ఉపాధ్యాయులను ఈ సందర్భంగా ఆయన సత్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... విద్యార్థుల భవిష్యత్తును ఉజ్వలంగా తీర్చిదిద్దుతూ, క్రమశిక్షణతో కూడిన బంగారు భవిష్యత్తును రూపొందించడంలో ఉపాధ్యాయ, ఉపాధ్యాయినిలా కృషి అభినందనీయమని, శిష్యుడి విజయమే గురువుకు అతిపెద్ద గౌరవమని,అన్నారు. ఉత్తమ ఉపాధ్యాయ, ఉపాధ్యాయునీయులు గా అవార్డులు పొందిన ఉపాధ్యాయులపై విద్యార్థులను సన్మార్గంలో తీర్చిదిద్దే బాధ్యత నేటి నుండి రెట్టింపు అయిందన్నారు. ఈ కార్యక్రమంలో ట్రస్మా రాష్ట్ర అసోసియేట్ అధ్యక్షులు కే రామేశ్వర్ రెడ్డి, మేడ్చల్ జిల్లా అధ్యక్ష కార్యదర్శులు శ్రీకాంత్ రెడ్డి, బిర్రు ఆంజనేయులు, ట్రపసా గ్రేటర్ కుత్బుల్లాపూర్ చైర్మన్ కోలా వెంకటేష్ ముదిరాజ్, అధ్యక్షులు వినోద్ జాదవ్, ప్రధాన కార్యదర్శి దయాకర్, కోశాధికారి శ్రీశైలం, ట్రస్మా జిల్లా ఉపాధ్యక్షులు శ్రీనివాస్ రెడ్డి, గడ్డమీది బాలరాజు, సిహెచ్ నరసింహులు, నరసింహులు గౌడ్, శ్యాం, ఆంజనేయులు, వివిధ పాఠశాలలకు చెందిన కరస్పాండెంట్ , పాక్స్ డైరెక్టర్ పరుశ శ్రీనివాస్ యాదవ్, డివిజన్ అధ్యక్షులు విజయ్ రాంరెడ్డి, సీనియర్ నాయకులు కస్తూరి బాల్రాజ్, అడ్వకేట్ కమలాకర్, తెలంగాణ సాయి, పలువురు నాయకులు , కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# శ్రీ గాయత్రి నగర్‌లో ఘనంగా కుంకుమార్చన

**గాయత్రి నగర్ వెలుతురు సెప్టెంబర్ 18:**

శ్రీ గాయత్రి నగర్ వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో వినాయకుని నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా శుక్రవారం కుంకుమార్చన కార్యక్రమాన్ని భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. ప్రసన్నకుమార్ పంతులు గారి ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో మహిళలు పెద్ద సంఖ్యలో పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు.వినాయకునికి ప్రత్యేక పూజలు నిర్వహించిన అనంతరం మహిళలు కుంకుమార్చన కార్యక్రమంలో పాల్గొన్నారు. మహిళలు ఎంతో భక్తి శ్రద్ధలతో కుంకుమార్చన నిర్వహిస్తూ స్వామివారి ఆశీస్సులు పొందారు. ఈ సందర్భంగా కాలనీలో ఆధ్యాత్మిక వాతావరణం నెలకొంది.ఈ కార్యక్రమంలో వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షులు దూడల అంజయ్య, కార్యదర్శి చిన్న బాలకృష్ణ, ట్రెజరర్ శ్రీకాంత్‌తో పాటు సాయి, గురుమూర్తి, రాజు యాదవ్, శేఖర్ బాబు, రాజు, నరసింహ తదితరులు పాల్గొన్నారు. అసోసియేషన్ సభ్యులు కార్యక్రమ ఏర్పాట్లను పర్యవేక్షించారు.మహిళా సభ్యులు స్వప్న, కీరవాణి, భూదేవి, సువర్ణ, సుశీల, జానకమ్మ, మమత, అరుణ, శివాని, రాజేశ్వరి, లలితతో పాటు కాలనీకి చెందిన మహిళలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు. నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా నిర్వహించిన కుంకుమార్చన కార్యక్రమం భక్తి శ్రద్ధలతో విజయవంతంగా ముగిసింది.

# బీఆర్ఎస్ పోరాట ఫలితమే 22ఏ భూముల తొలగింపు

- రైతుల భూముల కోసం ఉద్యమించడంతోనే ప్రభుత్వం దిగివచ్చింది
- గుంజెటి సర్పంచ్ దేశెట్టి పాటిల్....

**జహీరాబాద్ వెలుతురు సెప్టెంబర్ 18:**

రైతుల పట్టా భూములను 22ఏ నిషేధిత జాబితాలో చేర్చడాన్ని వ్యతిరేకిస్తూ బీఆర్ఎస్ పార్టీ చేపట్టిన నిరసనలు, ధర్నాల ఫలితంగానే ప్రభుత్వం చర్యలు చేపట్టిందని గుంజెటి గ్రామ సర్పంచ్ బొమ్మ దేశెట్టి పాటిల్ పేర్కొన్నారు. రైతుల భూములను 22ఏ జాబితా నుంచి తొలగించాలని బీఆర్ఎస్ ఆధ్వర్యంలో నిరంతరం పోరాటం చేశామని తెలిపారు.ఈ నేపథ్యంలో CCLA జారీ చేసిన GO Rt. No.564, తేదీ 17-09-2026 ద్వారా సంబంధిత భూములను 22ఏ నిషేధిత జాబితా నుంచి తొలగించే నిర్ణయం తీసుకున్నట్లు దేశెట్టి పాటిల్ పేర్కొన్నారు. రైతుల భూముల సమస్యలపై ప్రభుత్వంపై ఒత్తిడి తీసుకురావడంలో బీఆర్ఎస్ కీలకంగా వ్యవహరించిందని ఆయన అన్నారు. తెలంగాణలో రైతుల సమస్యలను గుర్తించి వాటి పరిష్కారం కోసం నిరంతరం పోరాడుతున్న పార్టీ బీఆర్ఎస్ మాత్రమేనని పేర్కొన్నారు.రైతుల భూములకు సంబంధించిన సమస్యలకు శాశ్వత పరిష్కారం కల్పించాలని, భూ రికార్డుల్లో ఎలాంటి ఇబ్బందులు లేకుండా చర్యలు తీసుకోవాలని ఆయన ప్రభుత్వాన్ని కోరారు.

# వినాయక నిమజ్జన ఏర్పాట్లను పరిశీలించిన మున్సిపల్ వైస్ చైర్మన్ దారం శంకర్

**వెలుతురు నారాయణఖేడ్ సెప్టెంబర్ 18 :**

సంగారెడ్డి జిల్లా :- వినాయక నవరాత్రి ఉత్సవాలను పురస్కరించుకొని నారాయణఖేడ్ మున్సిపాలిటీ పరిధిలో ప్రతిష్టించిన వినాయక నిమజ్జనాల కోసం నారాయణఖేడ్ శివార్లలోని కమలాపూర్ చెరువు వద్ద ఏర్పాట్లను శుక్రవారం నారాయణఖేడ్ మున్సిపాలిటీ వైస్ చైర్మన్ దారం శంకర్ పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన ఆ ప్రాంతంలో వినాయక నిమర్జనం కోసం వాహనాలలో వినాయకులను తీసుకువస్తారని, ఇబ్బందులు కలుగకుండా రోడ్డు చదును పనులను పర్యవేక్షించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ నిమర్జనం చేసే ప్రాంతంలో తీసుకోవాల్సిన చర్యల గురించి మున్సిపల్ సిబ్బందికి పలు సూచనలు సలహాలు ఇచ్చారు. ఆయన వెంట కౌన్సిలర్లు వివేకానంద్, గోపాల్ రెడ్డి, మున్సిపల్ అధికారి శ్రీనివాస్ తదితరులు ఉన్నారు.

# శ్రీ సాయి గణేష్ యూత్ వినాయక మండపం వద్ద అన్నదానం

- పాల్గొన్న మండల భవన నిర్మాణ కార్మిక సంఘం అధ్యక్షులు గౌడి చర్ల ప్రశాంత్ ముదిరాజ్

**కౌడిపల్లి వెలుతురు సెప్టెంబర్ 18:**

కౌడిపల్లి గ్రామంలో శ్రీ సాయి గణేష్ యూత్ ఆధ్వర్యంలో ప్రతిష్టించిన వినాయక మండపం వద్ద పంచాయతీ 2వ వార్డు మెంబర్ మరియు మండల భవన నిర్మాణ కార్మిక శాఖ అధ్యక్షుడు గౌడిచర్ల ప్రశాంత్ ముదిరాజ్ గారు వినాయక మండపం వద్ద అన్నదానం చేశారు.అతను మాట్లాడుతూ అందరూ కూడా భక్తి భావాలు కలిగి ఉండి తొమ్మిది రోజులు వినాయక మండపం వద్ద వినాయకుడికి భక్తిశ్రద్ధలతో పూజలు చేస్తూ, భజనలు చేస్తూ నవరాత్రి ఉత్సవాలు జరుపుకుంటారు అని తన వంతుగా అన్న ప్రసాదం చేయించడం తన అదృష్టమని అన్నారు. ఈ కార్యక్రమంలో ముదిరాజ్ సంఘం అధ్యక్షుడు భుజరంపేట మల్లేశం,1వ వార్డ్ మెంబర్ రెడ్డి మాధవి మహేష్, గౌడిచర్ల బాలలింగం, సుధాకర్, కొండలరావు, బర్ల సత్యనారాయణ, యూత్ సభ్యులు పాల్గొన్నారు.

# చల్కీలో ఘనంగా వినాయక చవితి వేడుకలు

- ఐదు రోజుల పాటు అన్నదానం.. విద్యార్థుల సాంస్కృతిక కార్యక్రమాలు...

**జహీరాబాద్ వెలుతురు సెప్టెంబర్ 18:**

సంగారెడ్డి జిల్లా న్యాల్కల్ మండలం చల్కీ గ్రామంలో శ్రీ మాణిక్ ప్రభు ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో వినాయక చవితి వేడుకలను ఘనంగా నిర్వహించారు. భక్తిశ్రద్ధలతో గణనాథుడికి ప్రత్యేక పూజలు నిర్వహించి, ప్రజలపై వినాయకుడి కృపాకటాక్షాలు సంపూర్ణంగా ఉండాలని గొల్ల అశోక్ ఆకాంక్షించారు.ఈ సందర్భంగా గొల్ల అశోక్ ఆధ్వర్యంలో ఐదు రోజుల పాటు భక్తులు, గ్రామస్తులకు అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. పెద్ద సంఖ్యలో భక్తులు పాల్గొని అన్నదానాన్ని స్వీకరించారు.అలాగే ప్రభుత్వ పాఠశాల, శ్రీ సంగమేశ్వర స్కూల్ విద్యార్థులతో వివిధ సాంస్కృతిక కార్యక్రమాలను నిర్వహించారు. విద్యార్థుల ప్రదర్శనలు వేడుకలకు ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి. గ్రామంలో భక్తి, ఉత్సాహభరిత వాతావరణం నెలకొంది.ఈ వేడుకల్లో గొల్ల అశోక్‌తో పాటు శ్రీ మాణిక్ ప్రభు ఉత్సవ కమిటీ సభ్యులు, పాఠశాల విద్యార్థులు, గ్రామస్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని కార్యక్రమాలను విజయవంతం చేశారు.

# గుండ్లపల్లి - పొత్తూరు డబుల్ రోడ్డు నిర్మాణం కోసం బీజేపీ నిరంతర పోరాటం

- అసెంబ్లీలో గళమెత్తిన ఎమ్మెల్యే కవ్వపల్లి సత్యనారాయణ....
- ఎన్నికల సమయంలో 100 రోజుల్లో పూర్తి చేస్తామన్న హామీ..
- రెండున్నర ఏళ్లుగా దారుణంగా మారిన రోడ్డు పరిస్థితి-రోడ్డు బాగు కోసం బీజేపీ ఆధ్వర్యంలో నిరంతర ఆందోళనలు, నిరసనలు.
- ఇటీవల నిరసన కార్యక్రమం సందర్భంగా సమస్యను అసెంబ్లీలో ప్రస్తావించాలని డిమాండ్ చేసిన బీజేపీ మండలాధ్యక్షుడు తిప్పర్తి నికేష్
- సమస్యపై స్పందించి అసెంబ్లీలో మాట్లాడిన మానకొండూర్ ఎమ్మెల్యే కవ్వపల్లి సత్యనారాయణ, తక్షణ నిధులు మంజూరు చేసి పనులు పూర్తి చేయాలని ప్రభుత్వానికి విజ్ఞప్తి.

**కరీంనగర్ వెలుతురు సెప్టెంబర్ 18:**

మానకొండూర్ నియోజకవర్గ పరిధిలోని గుండ్లపల్లి – పొత్తూరు రెండు వరుసల (టూ-లేన్) రోడ్డు నిర్మాణం పూర్తి చేయాలని డిమాండ్ చేస్తూ గత రెండున్నర ఏళ్లుగా భారతీయ జనతా పార్టీ (బీజేపీ) ఆధ్వర్యంలో సాగుతున్న పోరాటం ఫలితంగా ఇప్పుడు ఈ అంశం అసెంబ్లీ వేదికగా ప్రధాన చర్చకు వచ్చింది.గత ఎన్నికల సమయంలో గుండ్లపల్లి – పొత్తూరు రోడ్డును కేవలం 100 రోజుల్లోనే పూర్తి చేస్తామని కాంగ్రెస్ అభ్యర్థి, ప్రస్తుత మానకొండూర్ ఎమ్మెల్యే కవ్వపల్లి సత్యనారాయణ హామీ ఇచ్చారు. అయితే, కాలం గడుస్తున్నా పనులు ముందుకు పడకపోవడంతో రోడ్డు పూర్తిగా అధ్వానంగా, గుంతలమయంగా తయారైంది. దీనివల్ల ప్రయాణికులు, స్థానిక ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు.

### బీజేపీ ఆధ్వర్యంలో హోరెత్తిన నిరసనలు

ప్రజల పక్షాన నిలిచిన బీజేపీ నాయకులు ఈ సమస్యపై గత రెండున్నర ఏళ్లుగా నిరసనలు, ఆందోళన కార్యక్రమాలను నిర్వహిస్తూనే ఉన్నారు. ఇటీవల బీజేపీ మండలాధ్యక్షుడు తిప్పర్తి నికేష్ ఆధ్వర్యంలో మరోసారి నిరసన కార్యక్రమం చేపట్టి, రోడ్డు దుస్థితిని వెంటనే అసెంబ్లీలో ప్రస్తావించాలని ఎమ్మెల్యే కవ్వంపల్లి సత్యనారాయణ నుడిమాండ్ చేశారు.బీజేపీ శ్రేణుల నిరసనలు, ప్రజల నుంచి వస్తున్న తీవ్ర వ్యతిరేకత నేపథ్యంలో మానకొండూర్ ఎమ్మెల్యే కవ్వ0పల్లి సత్యనారాయణ ఎట్టకేలకు ఈ రోడ్డు సమస్యను శాసనసభలో ప్రస్తావించారు. గుండ్లపల్లి – పొత్తూరు రోడ్డు నిర్మాణానికి తక్షణమే నిధులు మంజూరు చేయాలని, పెండింగ్‌లో ఉన్న పనులను వెంటనే పూర్తి చేసేందుకు తగిన చర్యలు తీసుకోవాలని ప్రభుత్వాన్ని కోరారు. ఈ సందర్భంగా బిజెపి మండల అధ్యక్షులు తిప్పర్తి నికేష్ మాట్లాడుతూ ..ప్రజల సమస్యల పరిష్కారం కోసం బిజెపి ఆధ్వర్యంలో చేపట్టిన పోరాటానికి ఎమ్మెల్యే దిగివచ్చి సమస్యను అసెంబ్లీలో ప్రస్తావించడం సంతోషకరమన్నారు. ప్రజల రాకపోకలకు ఇబ్బంది కరంగా మారి అస్తవ్యస్తంగా , నరకయాతనగా మారిన గుండ్లపల్లి-పొత్తూర్ రోడ్డును వెంటనే పూర్తి చేయాలని , ప్రభుత్వం వెంటనే నిధులు విడుదల చేసి రోడ్డు నిర్మాణ పనులను పూర్తి చేయాలని ఆయన ఈ సందర్భంగా డిమాండ్ చేశారు.

# ప్రచురుణార్ధం ఆరు నెలలుగా కళాకారుల కన్నీళ్లు - - - ప్రభుత్వ స్పందన ఎప్పుడు?

**వృద్ధ కళాకారుల పెన్షన్ వెంటనే పునరుద్ధరించాలి - సకల కళల జేఏసీ డిమాండ్**

**హైదరాబాద్, వెలుతురు సెప్టెంబర్ 18:**

సుందరయ్య విజ్ఞాన కేంద్రంలో టి పి ఎస్ కే హాల్ లో పత్రిక విలేకరుల సమావేశం జరిగింది ఈ సమావేశంలో సకల కళల జేఏసీ రాష్ట్ర చైర్మన్ భూపతి వెంకటేశ్వర్లు మాట్లాడుతూ ..తెలంగాణ సంస్కృతిని తమ జీవితాంతం మోసిన వృద్ధ కళాకారులకు ప్రభుత్వం అందిస్తున్న పెన్షన్ ఆరు నెలలుగా నిలిచిపోవడం అత్యంత ఆందోళనకరమని సకల కళల జాయింట్ యాక్షన్ కమిటీ (జేఏసీ) రాష్ట్ర చైర్మన్ భూపతి వెంకటేశ్వర్లు అన్నారు.భాషా సాంస్కృతిక శాఖ ద్వారా సుమారు 1,500 మంది వృద్ధ కళాకారులకు నెలకు రూ.3,016/– చొప్పున అందుతున్న పెన్షన్ ఏప్రిల్ 2025 నుంచి నిలిచిపోయింది. నిధులు, బడ్జెట్ సమస్యల కారణంగా చెల్లింపులు ఆగిపోయాయని అధికారులు చెబుతున్నారని ఆయన తెలిపారు.ఒగ్గుకథ, బుర్రకథ, గంగిరెద్దు, చిందు యక్షగానం, బైండ్ల, బాలసంతు తదితర జానపద కళారూపాలను కాపాడిన 60–80 ఏళ్ల వృద్ధ కళాకారులు నేడు మందులు కొనుక్కోవడానికి కూడా ఇబ్బందులు పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు.

ప్రభుత్వం వెంటనే ఈ నాలుగు చర్యలు చేపట్టాలి:

1. వృద్ధ కళాకారుల పెన్షన్‌ను 8వ రకం ఆసరా పెన్షన్‌గా గుర్తించాలి.

2. ఏప్రిల్ 2025 నుంచి పెండింగ్‌లో ఉన్న ఆరు నెలల బకాయిలను వెంటనే విడుదల చేయాలి.

3. ప్రస్తుతం ఉన్న 1,500 మంది లబ్ధిదారుల సంఖ్యను పెంచి, అర్హులైన 4,000 మందికి పైగా వృద్ధ కళాకారులకు పెన్షన్ వర్తింపజేయాలి.

4. ఇకపై పెన్షన్ నిలిచిపోకుండా శాశ్వత ప్రాతిపదికన DBT ద్వారా ప్రతి నెలా అందించే విధానం ఏర్పాటు చేయాలి.

"తెలంగాణ జానపద కళలను తరతరాలకు అందించిన కళాకారులు ప్రభుత్వ దయ కోసం ఎదురుచూడాల్సిన పరిస్థితి రావడం బాధాకరం. ఇది కేవలం పెన్షన్ సమస్య కాదు — తెలంగాణ సంస్కృతిని కాపాడిన కళాకారుల గౌరవానికి సంబంధించిన సమస్య." అని భూపతి వెంకటేశ్వర్లు అన్నారు. ప్రభుత్వం ఇక ఆలస్యం చేయకుండా వెంటనే స్పందించి, పెన్షన్ బకాయిలను విడుదల చేసి, వృద్ధ కళాకారులకు శాశ్వత ఆర్థిక భరోసా కల్పించాలని అతి త్వరలో రవీంద్ర భారతి నీ ముట్టడి చేస్తామని చెప్పారు ఈ సమావేశం లో సకల కళల జేఏసీ హైదరాబాద్ అధ్యక్ష కార్యదర్శులు ఇమ్మడి ఎల్లయ్య,సాదుల జనార్ధన్ దేవరకొండ సకల కళల జేఏసీ అధ్యక్షురాలు కొండ లలిత బాయి పాల్గొన్నారు.

## నరేంద్ర మోడీ జన్మదినం సందర్భంగా
# సిద్దిపేట పట్టణంలో ఆశీర్వాద దీపం కార్యక్రమం

**దుబ్బాక వెలుతురు సెప్టెంబర్ 18:**

ప్రియతమ ప్రధానమంత్రి నరేంద్ర మోడీ గారి జన్మదినం సందర్భంగా సిద్దిపేట పట్టణంలోని టీచర్స్ కాలనీలో VLR FORTUNE కమ్యూనిటీ వాళ్లు 108 ఆశీర్వాద దీపాలను వెలిగించి "నరేంద్ర మోడీ" గారు భరతమాత సేవలో నిండు నూరేళ్లు ఆయురారోగ్యాలతో శక్తిసామర్థ్యాలతో ఉండాలని కోరుకోవడం జరిగింది.ఈ సందర్భంగా VLR కమ్యూనిటీ అధ్యక్షులు చిట్టి సుధాకర్ రెడ్డి గారు , మరియు ప్రతినిధులు పల్లె వంశీకృష్ణ గౌడ్, శాస్త్రుల కిరణ్మయి, చిట్టి సువర్ణా దేవి గార్లు మాట్లాడుతూ దేశమే తన కుటుంబం గా నిస్వార్ధంగా 25 సంవత్సరాలుగా ప్రజా జీవితంలో మోడీ ఎన్నో విజయాలు సాధించారని 13 సంవత్సరాలు ముఖ్యమంత్రిగా 12 సంవత్సరాలు ప్రధానమంత్రిగా ఇంత పెద్ద ప్రజాస్వామిక దేశానికి గొప్ప నాయకునిగా నిలిచారని అన్నారు, నిజాయితీ నిబద్ధతలకు మారుపేరుగా దశాబ్దాలుగా సెలవు తీసుకోకుండా రోజుకు 18 గంటలు పనిచేస్తూ తన జీవితాన్ని దేశం కోసమే అంకితం చేసినటువంటి గొప్ప మహనీయుడు నరేంద్ర మోడీ అన్నారు, అలాంటి వ్యక్తి నిండు నూరేళ్లు ఆయురారోగ్యాలతో ఉండి దేశానికి మరింత సేవ చేయాలని భారతదేశ అన్ని విశ్వ గురువుగా తీర్చిదిద్దడంలో ఆయన సేవలు కొనసాగాలని, 2047 వరకు భారత్ ప్రపంచంలో అగ్రగామిగా ఆయన మార్గదర్శనంలో వర్ధిల్లాలని కోరుకుంటున్నామన్నారు.12 సంవత్సరాలుగా భారతదేశం ఆయన నాయకత్వం లో ఎన్నో విజయాలు సాధించిందని, అణుశక్తి నుంచి అంతరిక్షం వరకు, డిజిటల్ విప్లవంలో నగదు రహిత లావాదేవీలలో ప్రపంచంలోనే అగ్రస్థానంలో ఉండడం మాత్రమే కాదు, కుల మతాలకతీతంగా తీవ్రవాదానికి ఆయన తీసుకున్నటువంటి చర్యలకు దేశం మొత్తం మద్దతు పలుకుతూ, శాంతియుత భారతదేశం కొనసాగుతుంది, రాజకీయాలకు రాజకీయ పార్టీలకు అతీతంగా నేషన్ ఫస్ట్ అనే నినాదంతో ఆయన పని చేస్తున్న తీరు భవిష్యత్ తరాలకు ఆదర్శవంత రాజకీయాలు తీసుకుపోయే విధంగా ఉందనడంలో అతిశయోక్తి లేదు, స్వచ్ఛభారత్ కార్యక్రమం తో మొదలైన ఆయన పరిపాలన ఆర్టికల్ 370 రద్దు, అయోధ్య రామ మందిర నిర్మాణం.లాంటి ఎన్నో సాహసోపేతమైన నిర్ణయాలు తీసుకోవడమే కాకుండా శాంతియుత వాతావరణం లో సమాజాన్ని కొనసాగించడంలో ఆయన చూపిన తెగువ చాలా గొప్పదని అన్నారు . అలాంటి మహోన్నత వ్యక్తి నరేంద్ర మోడీ గారు జన్మదినం సందర్భంగా మేము 108 దీపాలను, ఆశీర్వాద దీపాలుగా వెలిగించి నిండు నూరేళ్లు ఆయన శక్తి సామర్థ్యాలతో భరతమాత సేవలో పని చేయాలని కోరుకోవడం జరిగింది .ఈ కార్యక్రమంలో ఎస్ దయాకర్ , విజయ్ కుమార్, కృష్ణారావు, ఉమేష్ రెడ్డి, శ్రీనివాస్ రెడ్డి పాల్గొనడం జరిగింది.

కవిత శీర్షిక పున్నమి రాత్రి
చీకటిని తరుముతూ వచ్చిన చందమామ
లోకమంతటా చల్లదనాన్ని నింపేను
తరంగాలపై ఆడుకునే చంద్రబింబం
కవుల కలాలకు ఇస్తోంది కొత్త రూపం
ఎంతటి ప్రశాంతత ఈ నిసీధి లో
ఎన్ని భావాలో ఈ మనసులో కోటి
నక్షత్రాలు చుట్టూ ఉన్న రాజసం నీదే ఓ
పున్నమి చంద్రుడా
వెన్నెల సముద్రంలో మునిగిన భూమి మరిచి
పోలేని ఒక మధుర క్షణం ఇది
ఆకాశపు నల్లని తివాచిపై మెరిసిపోయే
ముత్యంలా పున్నమి చంద్రుడు
నింగి నుండి నేలకు జాలు వారే పాల వెల్లువ
లాంటి చల్లని వెన్నెల
పగటి అలసటను మరిపించేలా ప్రకృతి
ఒడిలో ఒక తీపి కల
చెట్టు చామలు వెండి కాంతులతో మెరిసి
పోతున్నాయి
మురిపంగా కొలువులు వికసించే వేళ
మనసులు పులకించే వేళ
ఈ పున్నమి రాత్రి ఒక కావ్యం చూసేకొద్దీ
తనివి తీరని అద్భుతం
నిట్టల. సీతారామ్ టానేలంక

# ఆల్ ఇండియా ప్రొఫెషనల్ కాంగ్రెస్ చైర్ పర్సన్‌గా మధుయాష్ గౌడ్ నియామకం శుభాకాంక్షలు తెలిపిన కాంగ్రెస్ నాయకులు

**హైదరాబాద్ వెలుతురు సెప్టెంబర్ 18:**

ఆల్ ఇండియా ప్రొఫెషనల్ కాంగ్రెస్ (AIPC) నూతన చైర్ పర్సన్‌గా మాజీ ఎంపీ మధుయాష్ గౌడ్ నియమితులయ్యారు. ఈ సందర్భంగా ఆయనను పలువురు ప్రముఖ కాంగ్రెస్ నాయకులు మర్యాదపూర్వకంగా కలిసి ఘనంగా శుభాకాంక్షలు తెలిపారు. నూతన బాధ్యతలు చేపట్టిన మధుయాష్ గౌడ్‌ను కలిసి అభినందించిన వారిలో:జి. రామన్ గౌడ్ (కాంగ్రెస్ యూనియన్ నాయకులు)సత్యం గౌడ్ (టీపీసీసీ ప్రధాన కార్యదర్శి) చంద్రశేఖర్ రెడ్డి (కాంగ్రెస్ సీనియర్ నాయకులు)ఈ సమావేశంలో నాయకులు మధుయాష్ గౌడ్‌కు పుష్పగుచ్ఛాలు అందించి,

ఆయనకు భగవంతుని ఆశీస్సులు మెండు గా ఉండాలని, నూతన పదవిలో మరిన్ని విజయాలు సాధించాలని ఆకాంక్షించారు. ప్రొఫెషనల్ కాంగ్రెస్ బలోపేతానికి ఆయన తన అనుభవంతో అద్భుతమైన సేవలు అందిస్తారనే నమ్మకాన్ని వ్యక్తం చేశారు.

# జిల్లాలో రెండు అక్రమ క్లినిక్ లు సీజ్ - హఫీజ్‌పేట్, నార్సింగిలో తనిఖీలు

**రంగారెడ్డి జిల్లా వెలుతురు సెప్టెంబర్ 18:**

రంగారెడ్డి జిల్లా DMHO డా. స్వర్ణకుమారి గారి ఆదేశాల మేరకు జిల్లా వ్యాప్తంగా అక్రమ క్లినిక్ లపై తనిఖీలు ముమ్మరం చేశారు.శుక్రవారం రోజున గంగాసాని మంజుల, శ్రీనివాస్ బృందం ఆధ్వర్యంలో హఫీజ్‌పేట్ లోని RIA CLINIC & DIAGNOSTIC CENTRE, Dr. Mahipal (9951884262)ను అనుమతులు లేకుండా అన్ని రకాల రక్త పరీక్షలు చేస్తున్నందుకు,నార్సింగి లోని ప్రియదర్శిని క్లినిక్ ను నిబంధనలకు వ్యతిరేకంగా నిర్వహిస్తున్నందుకు డాక్టర్. శ్రీదేవి బృందం సీజ్ చేయడం జరిగింది. ఈ సందర్భంగా DMHO డా. స్వర్ణకుమారి మాట్లాడుతూ.. "జిల్లాలో ఎవరైనా నిబంధనలకు మించి వైద్యం

చేస్తే కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుంది. అక్రమ క్లినిక్ లు, అక్రమ ల్యాబ్ లపై తనిఖీలు కొనసాగుతాయి" అని హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో వైద్య ఆరోగ్య శాఖ సిబ్బంది పాల్గొన్నారు.

## ఎల్‌నినో ప్రభావాన్ని ఎదుర్కొనేందుకు
# ప్రభుత్వం సమగ్ర కార్యాచరణ రూపొందించాలి

**హైదరాబాద్, వెలుతురు సెప్టెంబర్ 18:**

ఎల్‌నినో ప్రభావంతో రాష్ట్రంలో ఏర్పడే వాతావరణ, నీటి, వ్యవసాయ, విద్యుత్, ఆర్థిక సమస్యలను ముందుగానే అంచనా వేసి సమగ్ర కార్యాచరణ రూపొందించాలని బీజేఎల్పీ డిప్యూటీ ఫ్లోర్ లీడర్, ఆదిలాబాద్ ఎమ్మెల్యే పాయల్ శంకర్ ప్రభుత్వాన్ని కోరారు.వర్షాకాలంలోనే వేసవిని తలపించే స్థాయిలో విద్యుత్ డిమాండ్ కనిపిస్తున్న పరిస్థితుల్లో ఎల్‌నినో ప్రభావంపై సభలో కేవలం నామమాత్రపు చర్చలు, ప్రకటనలు సరిపోవని పాయల్ శంకర్ పేర్కొన్నారు. ఈ అంశంపై దీర్ఘకాలిక కార్యాచరణ, శాఖల మధ్య సమన్వయం, జిల్లా స్థాయి ప్రణాళికలు అవసరమన్నారు.

**వ్యవసాయం, ఆర్థిక వ్యవస్థపై తీవ్ర ప్రభావం**

- **ఎల్‌నినో ప్రభావం కొనసాగితే పంటల దిగుబడులు తగ్గే అవకాశం ఉందని, దాని ప్రభావం వ్యవసాయ రంగంతో పాటు అనుబంధ రంగాలపై కూడా పడుతుందని పాయల్ శంకర్ తెలిపారు.**
- **పంటల దిగుబడులపై ప్రభావం**
- **వ్యవసాయ ఆదాయంపై ప్రభావం**
- **కూరగాయల ఉత్పత్తి తగ్గే ప్రమాదం**
- **విత్తనాల ఉత్పత్తిపై ప్రభావం**
- **పాల ఉత్పత్తి తగ్గే అవకాశం**
- **పశుసంపదపై ప్రతికూల ప్రభావం**
- **ఉపాధి అవకాశాలపై ప్రభావం**
- **విద్యుత్ ఉత్పత్తి, డిమాండ్‌పై ఒత్తిడి**
- **రాష్ట్ర ఆర్థిక వృద్ధి, GDPపై ప్రభావం**
- **ప్రభుత్వ పన్నుల వసూళ్లపై ప్రభావం**
- **ప్రజల ఆరోగ్యంపై వాతావరణ సంబంధిత ప్రభావాలు**

ఇది ఒక్కరోజులో తీరిపోయే సమస్య కాదని, ప్రస్తుతం తీసుకునే నిర్ణ యాలు వ్యవసాయ సీజన్‌పై ప్రభావం చూపుతాయని ఆయన అన్నారు.

**కృష్ణా–గోదావరి నీటి వనరులపై అప్రమత్తత అవసరం**

తెలంగాణకు ప్రధాన నీటి వనరులు కృష్ణా, గోదావరి బేసిన్లేనని పాయల్ శంకర్ తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వ అధికారిక వివరాల ప్రకారం తెలంగాణ భౌగోళిక విస్తీర్ణంలో సుమారు 43 శాతం కృష్ణా బేసిన్‌లో, 56 శాతం గోదావరి బేసిన్‌లో ఉంది. ప్రస్తుత నీటి నిల్వల పరిస్థితిని దృష్టిలో ఉంచుకుని ప్రతి చుక్క నీటిని జాగ్రత్తగా వినియోగించుకోవాల్సిన అవసరం ఉందన్నారు. సెప్టెంబర్ 17 నాటికి కృష్ణా, గోదావరి బేసిన్లలో కలిపి 241 TMC నిల్వ మాత్రమే ఉందని ప్రభుత్వం అసెంబ్లీలో వెల్లడించిన నేపథ్యంలో తాగునీరు, సాగునీరు, పశువుల నీటి అవసరాలకు ముందస్తు ప్రణాళిక అవసరమన్నారు.

### రైతులకు వెంటనే ఫసల్ బీమా అమలు చేయాలి

వాతావరణ మార్పులు, కరువు, అతివృష్టి వంటి ప్రకృతి వైపరీత్యాల వల్ల రైతులు నష్టపోయినప్పుడు వారికి ఆర్థిక భరోసా కల్పించేందుకు ప్రధాన మంత్రి ఫసల్ బీమా యోజన ను తెలంగాణలో సమర్థవంతంగా అమలు చేయాలని పాయల్ శంకర్ డిమాండ్ చేశారు.ప్రకృతి వైపరీత్యాల వల్ల పంట నష్టపోయిన రైతులకు ఆర్థిక రక్షణ కల్పించడం PMFBY లక్ష్యాల్లో ఒకటని అధికారిక పథకం వివరాలు పేర్కొంటున్నాయి. రైతుల ప్రీమియం సాధారణంగా ఖరీఫ్ పంటలకు గరిష్ఠంగా 2%, రబీకి 1.5%, వాణిజ్య/ఉద్యాన పంటలకు 5%గా నిర్ణయించబడిందని కేంద్ర వ్యవసాయ మంత్రిత్వ శాఖ తెలిపింది.తెలంగాణ ప్రభుత్వం 2024లో PMFBYలో తిరిగి చేరుతున్నట్లు అధికారికంగా ప్రకటించినప్పటికీ, ప్రస్తుతం రాష్ట్రంలో పథకం అమలు పరిస్థితిపై స్పష్టత, రైతులకు అందుతున్న ప్రయోజనాలపై పారదర్శకత అవసరమని పాయల్ శంకర్ అన్నారు.రైతు పంట నష్టాన్ని భరించలేని పరిస్థితిలో ప్రభుత్వంపై కూడా ఉపశమన చర్యల భారం పెరుగుతుందని, ముందస్తుగా పంటల బీమా వ్యవస్థను బలోపేతం చేయడం రైతులకు మరియు ప్రభుత్వానికి ఉపయోగకరమని ఆయన పేర్కొన్నారు.

**రైతుల రుణాల వసూళ్లపై SLBCలో నిర్ణయం తీసుకోవాలి**

వాతావరణ పరిస్థితులు అనుకూలించక పంటలు దెబ్బతిన్న సమయంలో రైతులు అప్పులు తీర్చలేని పరిస్థితుల్లోకి వెళ్లే అవకాశం ఉందని పాయల్ శంకర్ తెలిపారు.పంట నష్టంతో ఇబ్బందులు పడుతున్న రైతులపై రుణ వసూళ్ల పేరుతో అనవసర ఒత్తిడి లేకుండా చూడాల ని, వెంటనే SLBC సమావేశం నిర్వహించి, ప్రస్తుత పరిస్థితులను సమీక్షించి, రైతులకు అవసరమైన రుణ పునర్వ్యవస్థీకరణ, రుణ చెల్లింపుల సడలింపులు వంటి అంశాలపై బ్యాంకులతో సమన్వయం ప్రభుత్వాన్ని కోరారు.

**గ్రామీణ తాగునీటి వ్యవస్థను బలోపేతం చేయాలి**

గ్రామాల్లో తాగునీటి సరఫరా వ్యవస్థను అత్యవసర ప్రాధాన్యతతో బలోపేతం చేయాలని పాయల్ శంకర్ అన్నారు.మిషన్ భగీరథ ద్వారా నీటి సరఫరాలో ఎక్కడైనా చిన్న అంతరాయం ఏర్పడినా ప్రత్యామ్నాయ వనరులు లేక గ్రామీణ ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని తెలిపారు.అనేక గ్రామపంచాయతీలకు స్థానికంగా చిన్నపాటి మరమ్మతులు, నీటి సరఫరా సమస్యలను పరిష్కరించుకునేంత ఆర్థిక సామర్థ్యం లేకపోవడం సమస్యగా మారిందన్నారు.పంచాయతీరాజ్ శాఖ ప్రతి గ్రామపంచాయతీలో నీటి వనరులు, ఓవర్‌హెడ్ ట్యాంకులు, పైప్‌లైన్లు, పంపింగ్ వ్యవస్థలు తదితరాలను ముందుగానే తనిఖీ చేసి అత్యవసర మరమ్మతులకు ప్రత్యేక నిధులు అందించాలని కోరారు.

**పశుసంపద రక్షణకు ప్రత్యేక చర్యలు**

ఎల్‌నినో, కరువు పరిస్థితుల్లో పశుసంపదను కూడా రక్షించాల్సిన బాధ్యత ప్రభుత్వంపై ఉందని పాయల్ శంకర్ అన్నారు.పశుసంపద బాగుంటేనే రైతు కుటుంబాల ఆర్థిక వ్యవస్థ బలోపేతం అవుతుందని, పశువులకు తాగునీరు, పశుగ్రాసం, వైద్య సేవలు అందుబాటులో ఉండేలా ముందస్తు ప్రణాళిక రూపొందించాలని కోరారు.

**రాజస్థాన్ అనుభవాలను అధ్యయనం చేయాలి**

దీర్ఘకాలికంగా తక్కువ వర్షపాతం, నీటి కొరత వంటి పరిస్థితులను ఎదుర్కొంటున్న రాజస్థాన్‌లో అనుసరిస్తున్న నీటి సంరక్షణ, కరువు నిర్వహణ, పశుసంపద రక్షణ, వ్యవసాయ విధానాలను అధ్యయనం చేసేందుకు తెలంగాణ నుంచి అధికారుల ప్రత్యేక బృందాన్ని పంపించాలని పాయల్ శంకర్ సూచించారు.అక్కడి అనుభవాలను అధ్యయనం చేసి తెలంగాణలో భవిష్యత్ కరువు పరిస్థితులను ఎదుర్కొనేందుకు దీర్ఘకాలిక Drought Preparedness & Resilience Plan రూపొందించాలని కోరారు."కరువు విపత్తు వచ్చాక స్పందించడం కాదు.. కరువు వచ్చే ప్రమాదాన్ని ముందుగానే గుర్తించి సిద్ధంగా ఉండటమే సమర్థవంతమైన పాలన. రైతు, పశుసంపద, తాగునీరు, వ్యవసాయం, విద్యుత్, రాష్ట్ర ఆర్థిక వ్యవస్థను రక్షించేందుకు ప్రభుత్వం ఇప్పటి నుంచే సమగ్ర కార్యాచరణ చేపట్టాలి" అని పాయల్ శంకర్ అన్నారు.తెలంగాణ రైతాంగం, ప్రజల ప్రయోజనాలను దృష్టిలో ఉంచుకుని ఎల్‌నినో ప్రభావాన్ని ఎదుర్కొనేందుకు ప్రభుత్వం అన్ని రాజకీయ పక్షాలు, నిపుణులు, అధికారులు, రైతు సంఘాలతో సమన్వయంతో ముందుకు సాగాలని ఆయన విజ్ఞప్తి చేశారు.

# గ్రామాల అభివృద్ధియే ప్రధాన లక్ష్యం: ఎంపీఓ

**హైదరాబాద్, వెలుతురు సెప్టెంబర్ 18:**

గ్రామపంచాయతీలలో అభివృద్ధి కార్యక్రమాలను ప్రజా ప్రతినిధులతో సమన్వయం చేసుకొని వేగవంతం చేయాలని మండల ప్రత్యేక అధికారి వి. విజేత అధికారులను కోరారు. శుక్రవారం భీంగల్ మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో గ్రామపంచాయతీ అభివృద్ధి కార్యక్రమాలపై ఎంపీడీఓ గంగుల సంతోష్ కుమార్ ఆధ్వర్యంలో మండల సమావేశం మండల ప్రత్యేక అధికారి వి.విజేత అధ్యక్షతన నిర్వహించారు. ఈ సందర్భంగా మండలంలోని సర్పంచులు తమ తమ గ్రామాల్లో నెలకొన్న వివిధ సమస్యలను మండల ప్రత్యేక అధికారి, సంబంధిత అధికారుల దృష్టికి తీసుకువచ్చారు.

# గతంకటే ఘనంగా గణేశ్ నిమజ్జన ఉత్సవాలకు ఏర్పాట్లు షురూ

- కేంద్ర మంత్రి సూచన మేరకు హంగు అర్బాటాలతో ఉత్సవాల నిర్వహణ
- గతేడాది కంటే రెట్టింపు బడ్జెట్ కేటాయింపు
- నగరమంతా సుందరంగా ముస్తాబు చేసేందుకు సిద్ధమైన కార్పొరేషన్
- విద్యుత్ కాంతులతో జిగేల్ మనేలా ఏర్పాట్లు చేస్తున్న పాలవర్గం
- తొలిసారి మున్సిపల్ కార్పొరేషన్ లో వినాయకుడి ప్రతిష్ట
- కాషాయ జెండాలతో కరీంనగర్ కాషాయ మయం చేసేందుకు సిద్ధమైన బీజేపీ శ్రేణులు

**కరీంనగర్ వెలుతురు సెప్టెంబర్ 18:**

కరీంనగర్ మున్సిపల్ కార్పొరేషన్ లో ఈసారి గణేశ్ నిమజ్జన ఉత్సవాలకు ఘనమైన ఏర్పాట్లు చేయాలని కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ నగర మేయర్ కొలగాని శ్రీనివాస్, డిప్యూటీ మేయర్ సునీల్ రావు ను కోరారు. ఈరోజు నగర మేయర్ కొలగాని శ్రీనివాస్, డిప్యూటీ మేయర్ సునీల్ రావు, బీజేపీ పార్లమెంట్ కన్వీనర్ బోయినిపల్లి ప్రవీణ్ రావు, స్థానిక కార్పొరేటర్లతో కలిసి కరీంనగర్ లోని సీతారాంపూర్, ఆరెపల్లి,మెహర్ నగర్,వావిలాలపల్లి, ప్రశాంత్ నగర్, ఆదర్శనగర్, డాక్టర్స్ స్ట్రీట్, అశోక్ నగర్, చైతన్యపురి, మర్వాడీ మందిర్, కోతిరాంపూర్ ప్రాంతాల్లో కేంద్ర మంత్రి బండి సంజయ్ పర్యటించారు. ఆయా కాలనీల్లో కొలువైన గణనాథులను దర్శించుకొని పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా గణేశ్ నిమజ్జన ఉత్సవాల ఏర్పాట్లపై మేయర్, డిప్యూటీ మేయర్ తో చర్చించారు. కరీంనగర్ కార్పొరేషన్ మేయర్ పీఠాన్ని బీజేపీకి అప్పగించినందున ప్రజల ఆకాంక్షల మేరకు గతం కంటే ఘనంగా నిమజ్జన ఉత్సవాలకు ఏర్పాట్లు చేయాలని కోరారు. భక్తులకు ఏ విధమైన ఇబ్బందులు కలగకుండా ప్రశాంతంగా అధ్యాత్మిక వాతావరణంలో ఉత్సాహంగా నిమజ్జనం నిర్వహించేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. కేంద్ర మంత్రి సూచనల మేరకు గతం కంటే ఘనంగా గణేశ్ నిమజ్జన ఉత్సవాల ఏర్పాట్లను చేసేందుకు నగర పాలక సంస్థ సిద్ధమైంది. గతేడాది ఉత్సవాల నిర్వహణ కోసం రూ.70 లక్షలు మాత్రమే కేటాయించగా, ఈసారి నిమజ్జన ఉత్సవాల నిర్వహణ కోసం ఏకంగా కోటిన్నర రూపాయలు కేటాయించారు. దీనికి అదనంగా నగరం మొత్తాన్ని పూలతో, వివిధ

రూపాల్లో అందంగా అలంకరణ చేసేందుకు సిద్ధమయ్యారు. నగరంలోని ప్రధాన కూడళ్లలో లైటింగ్ ఏర్పాటు చేయడంతోపాటు అందంగా ముస్తాబు చేయాలని నిర్ణయించారు. నిమజ్జన ఉత్సవాల్లో పాల్గొనే భక్తులకు ఇబ్బంది లేకుండా మంచినీళ్లు, ప్రసాదాలు అందుబాటులో ఉంచేలా చర్యలు తీసుకోనున్నారు. రోడ్లు అక్కడక్కడా గుంతలమయమై నిమజ్జనానికి తరలివెళ్లే గణనాథుడి వాహనాలకు ఇబ్బందులు ఏర్పడే ప్రమాదమున్నందున, యుద్ధ ప్రాతిపదికన ప్యాచ్ వర్క్ చేస్తూ ఆయా ఇబ్బందులను తొలగించేందుకు పనులు ప్రారంభించారు. కరీంనగర్ మున్సిపల్ కార్యాలయంలో ఇంతరవకు గణనాథుడిని ప్రతిష్ఠించిన దాఖలాల్లేవు. బీజేపీ నూతన పాలకవర్గం కొలువైన తరువాత తొలిసారి కార్పొరేషన్ లో గణనాథుడిని ప్రతిష్ఠించి పూజలు నిర్వహిస్తుండటం గమనార్హం. ఈ సందర్భంగా నగర మేయర్ కొలగాని శ్రీనివాస్, డిప్యూటీ మేయర్ సునీల్ రావు మాట్లాడుతూ కేంద్ర మంత్రి బండి సంజయ్ సూచనల మేరకు గతం కంటే ఘనంగా గణేశ్ నిమజ్జన ఉత్సవాలను నిర్వహించేందుకు సిద్ధమయ్యామని చెప్పారు. నిమజ్జన ఉత్సవాల్లో ప్రతి ఒక్కరూ ఉత్సాహంగా ఆధ్యాత్మిక వాతావరణంలో పాల్గొనేలా ఏర్పాట్లు చేస్తున్నామని, అందుకోసం ఖర్చుకు వెనుకాడకుండా చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు.

# విమానం నమూనాపై ఆదిలాబాద్ లో గణనాథుడి శోభాయాత్ర!

**ఆదిలాబాద్ వెలుతురు సెప్టెంబర్ 18:**

ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయ ఆవరణలో ప్రతిష్ఠించిన గణనాథుడి నిమజ్జన కార్యక్రమాన్ని బీజేపీ శ్రేణులు అత్యంత ఘనంగా నిర్వహించారు. ఇటీవల జిల్లాకు ఎయిర్‌పోర్ట్ మంజూరు కావడం పట్ల వారు హర్షం వ్యక్తం చేశారు.ఈ సందర్భంగా ప్రధాని నరేంద్ర మోదీ, స్థానిక ఎమ్మెల్యే పాయల్ శంకర్‌లకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలుపుతూ భారీ కటౌట్‌లను ఏర్పాటు చేశారు. అంతేకాకుండా సీఎం రేవంత్ రెడ్డి, పౌర విమానయాన శాఖ మంత్రి కింజరాపు రామ్మోహన్ నాయుడు, జిల్లా కలెక్టర్ రాజర్షి షా ఫోటోలను కూడా ప్రదర్శించారు.

ప్రత్యేక ఆకర్షణగా విమాన

**నమూనా శోభాయాత్ర:**

జిల్లాకు విమానాశ్రయం రానున్న శుభసం

దర్భాన్ని పురస్కరించుకుని.. బీజేపీ శ్రేణులు వినూత్న రీతిలో నిమజ్జన వేడుకను నిర్వహించారు. ప్రత్యేకంగా తయారు చేసిన విమానం నమూనాపై గణేష్ విగ్రహాన్ని ఉంచి పట్టణంలో ఘనంగా శోభాయాత్ర చేపట్టారు. ఈ వినూత్న ఏర్పాట్లు స్థానికంగా ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి.

# అసెంబ్లీలో చర్చ ఏకపక్షం..
# రూ.23 లక్షల కోట్ల భూముల అక్రమాలపై శ్వేతపత్రం విడుదల చేయాలి: బీజేపీ డిమాండ్

**హైదరాబాద్ వెలుతురు సెప్టెంబర్ 18:**

**భూ అక్రమాల పేర్లు ఎందుకు వెల్లడించడం లేదు?**

బీఆర్ఎస్ హయాంలో ధరణిని అడ్డుపెట్టుకుని గులాబీ నేతలు రూ.లక్షల కోట్ల విలువైన భూములు కొల్లగొట్టారని స్వయంగా ముఖ్యమంత్రే ఆరోపించారు. మరి ఆ భూ అక్రమాలకు సంబంధించిన వివరాలు, బాధ్యులైన వారి పేర్లను ప్రభుత్వం ఎందుకు బయటపెట్టడం లేదు? ప్రభుత్వ పెద్దలు దోషుల బాగోతాన్ని దాచిపెట్టడం వెనుక మతలబు ఏంటి? 13 వేల భూ లావాదేవీల ద్వారా 23 లక్షల ఎకరాల విలువైన భూమి (సుమారు రూ.23 లక్షల కోట్లు) అన్యాక్రాంతమైందని రెవెన్యూ మంత్రే స్వయంగా అంగీకరించారు. ఇంత భారీ స్థాయిలో అక్రమాలకు పాల్పడిన దోషులు, సహకరించిన అధికారులు ఎవరో బట్టబయలు చేయకపోవడం అనేక అనుమానాలకు తావిస్తోంది.

**కాంగ్రెస్ పెద్దలు బీఆర్ఎస్ అక్రమార్కులతో లాలూచీ పడ్డారా?**

తెరవెనుక సెటిల్మెంట్లు నడుస్తున్నాయా? రెవెన్యూ మంత్రి చెప్పిన 23 లక్షల ఎకరాల వివరాలు, ఆ భూములు ఎక్కడ ఉన్నాయి, ఎవరి చేతుల్లోకి వెళ్లాయి, అధికారంతో అయ్యాయి అనే వివరాలను ప్రభుత్వం వివరించాలి. ధరణి అక్రమాలపై ఫోరెన్సిక్ రిపోర్టును పబ్లిక్ డొమైన్‌లో పెట్టాలి.

**ఐఏఎస్ అధికారులపై చర్యలు ఏంటి?**

కేవలం ఒకరిద్దరు సబ్-రాజిస్ట్రార్ల సస్పెన్షన్‌తో సరిపెట్టకుండా, ఈ భారీ భూ అక్రమాలకు బాధ్యులైన రెవెన్యూ, ఐఏఎస్ అధికారులపై కూడా కఠిన చర్యలు తీసుకోవాలి. అక్రమ రిజిస్ట్రేషన్లు చెల్లుబాటు కావు కాబట్టి, ఆ భూతులను రద్దు చేసి తిరిగి ప్రభుత్వ ఆధీనంలోకి తీసుకోవాలి.

**భూముల వివరాలపై శ్వేతపత్రం విడుదల చేయాలి:**

అటవీ, అసైన్డ్, ఎండోమెంట్, వక్ఫ్, సీలింగ్, భూదాన్ మరియు ఇతర ప్రభుత్వ భూములు.. రాష్ట్రం ఏర్పడిన నాటికి (జూన్ 2, 2014), బీఆర్ఎస్ హయాంలో (ధరణి తర్వాత), కాంగ్రెస్ అధికారంలోకి వచ్చే నాటికి (డిసెంబర్ 7, 2023), మరియు ప్రస్తుత భూభారతి పోర్టల్ వచ్చాక ఎన్ని ఉన్నాయనే దానిపై పూర్తి వివరాలతో కూడిన శ్వేతపత్రం విడుదల చేయాలి.నిషేధిత భూముల జాబితా (22ఏ)లో ఉన్న 1.02 కోట్ల ఎకరాల వివరాలను (గ్రామాలు, మండ లాలు, జిల్లాల వారీగా) పబ్లిక్ డొమైన్‌లో ఉంచాలి. సాధారణ ప్రజల ఆస్తులను మాత్రమే 22ఏ నుంచి తొలగించి, బడాబాబుల ఆధీనంలో ఉన్న ప్రభుత్వ భూములను తిరిగి స్వాధీనం చేసుకోవాలి. పార్ట్-1బీ లోని 20 లక్షల ఎకరాల్లో 5 లక్షల ఎకరాలను ఏ నిబంధనల ప్రకారం తొలగించారో, మిగతా 15 లక్షల ఎకరాల పరిస్థితి ఏమిటో ప్రభుత్వం స్పష్టం చేయాలి.

**సిట్టింగ్ జుడీషియల్ విచారణ జరగాలి:**

ఫోరెన్సిక్ ఆడిట్ రిపోర్టును బయటపెట్టకుండా కేవలం అరెస్టు చేసే అధికారాలు లేని ఎస్‌ఈటీ (SET) ని ఏర్పాటు చేయడం సరికాదు. బీజేపీ నిరంతర పోరాటం వల్ల కొన్ని కాలనీలను 22ఏ నుంచి తొలగిస్తామనడాన్ని స్వాగతిస్తున్నాం. అయితే, ధరణి మరియు భూభారతి పోర్టల్ అక్రమాలపై సిట్టింగ్ జుడీషియల్ ఎంక్వైరీ వేసే వరకు మా పోరాటం ఆగదని ప్రకటనలో స్పష్టం చేశారు

# ఏప్రిల్ నాటికి పనులు పూర్తి కావాల్సిందే...

**హైదరాబాద్ వెలుతురు సెప్టెంబర్ 18:**

గత పుష్కరాల్లో తలెత్తిన సవాళ్లు ఈసారి పునరావృతం కాకుండా క్షేత్రస్థాయిలో అధ్యయనం చేసి రద్దీకి అనుగుణంగా ఏర్పాట్లు చేయాలని వారికి దిశా నిర్దేశం చేశారు. శుక్రవారం ఆయన అధ్యక్షతన అసెంబ్లీ కమిటీ హాల్‌లో నిర్వహించిన "గోదావరి పుష్కరాలు - 2027" కేబినెట్ సబ్ కమిటీ సమావేశంలో మంత్రులు కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి, పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, సీతక్క, పొన్నం ప్రభాకర్, వివేక్ వెంకటస్వామి, అడ్లూరి లక్ష్మణ్ కుమార్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా... గోదావరి పుష్కరాల సన్నద్ధత, ప్రముఖ దేవాలయాల వద్ద అభివృద్ధి పనులు, ఘాట్ల నిర్మాణం, రవాణా, మౌలిక వసతులు, ఇతర ఏర్పాట్ల పురోగతిపై సమీక్షించారు. అనంతరం మంత్రి శ్రీధర్ బాబు మాట్లాడుతూ... పుష్కర ఏర్పాట్లలో సమన్వయ లోపం తలెత్తకుండా జిల్లాలవారీగా ప్రత్యేక అధికారులను నియమించామన్నారు. రద్దీ అధికంగా ఉండే టైర్-1 ప్రాంతాల్లో అత్యాధునిక సాంకేతికతతో కూడిన కమాండ్ కంట్రోల్ సెంటర్లను ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు. భక్తులకు అసౌకర్యం కలగకుండా చేపట్టాల్సిన అదనపు ఏర్పాట్లపై ఘాట్ల వారీగా ప్రత్యేకంగా కలెక్టర్లతో క్షేత్రస్థాయి అధ్యయనం చేయించామన్నారు. పుష్కరాలు మొదలయ్యే నాటికి పూర్తయ్యే అవకాశమున్న పనులకే తొలుత ప్రాధాన్యం ఇవ్వాలని అధికారులకు సూచించారు. చివరి వరకూ వేచి చూడకుండా గ్రౌండ్ రియాల్టీకి అనుగుణంగా ప్రతి పనికి ఒక నిర్దేశిత గడువును విధించుకోవాలని ఆదేశించారు. ఆయా పనుల పురోగతిని ఎప్పటికప్పుడు తెలుసుకునేలా ఇంటిగ్రేటెడ్ డ్యాష్‌బోర్డ్‌ను వెంటనే అందుబాటులోకి తేవాలని స్పష్టం చేశారు. ఇంజినీర్ల కొరత తలెత్తకుండా ఆర్‌అండ్‌బీ, ఇతర శాఖల నుంచి డిప్యుటేషన్‌పై తీసుకోవాలన్నారు. పుష్కరాల సమయంలో వర్షాలు కురిసే అవకాశం ఉన్నందున, ముందే ప్రత్యామ్నాయ ఏర్పాట్లపై దృష్టి సారించాలని చెప్పారు. భద్రాచలం వద్ద ఎస్‌టీపీ నిర్మాణానికి వెంటనే చర్యలు తీసుకోవాలని సంబంధిత అధికారులను మంత్రి శ్రీధర్ బాబు ఆదేశించారు. ఎన్ని నిధులనైనా కేటాయించేందుకు సీఎం రేవంత్‌రెడ్డి సిద్ధంగా ఉన్నారని, పుష్కర ఏర్పాట్లు, పనుల నాణ్యతలో ఎట్టి పరిస్థితుల్లోనూ రాజీ పడొద్దని తేల్చి చెప్పారు.

# కాంగ్రెస్ పార్టీలో చేరిన లింగంపల్లి యువత

**హైదరాబాద్ వెలుతురు సెప్టెంబర్ 18:**

కాంగ్రెస్ ప్రభుత్వం చేస్తున్న అభివృద్ధికి కాంగ్రెస్ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను హామీలను ఆకర్షితులై లింగంపల్లి గ్రామానికి చెందిన 30 మంది యువకులు కాంగ్రెస్ పార్టీలోకి చేరారు. ఈ సందర్భంగా మండల అధ్యక్షులు తానం సుధాకర్ ఆధ్వర్యంలో జడ్చర్ల ఎమ్మెల్యే అనిరుద్ రెడ్డి మాతృమూర్తి శశికళ రెడ్డి సమక్షంలో వారిని పార్టీలోకి ఆహ్వానించి కండువా కప్పి ఘనంగా ఆహ్వానించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ..కాంగ్రెస్ ప్రభుత్వం చేపట్టిన అభివృద్ధికి తాము కూడా అనుకూలంగా ఉంటూ అభివృద్ధిలో భాగస్వాములు అవుతామని స్వయంగా కాంగ్రెస్ పార్టీలోకి వచ్చామని తెలిపారు. ఈ సందర్భంగా వారిని చేర్చుకొని కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం వారికి అండగా ఉంటుందని, పార్టీలో భాగస్వాములుగా చేస్తూ ప్రభుత్వ పరంగా వారికి అందే అభివృద్ధి సంక్షేమ ఫలాలు నిష్పక్ష

పాతంగా అమలు చేస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో మండల నాయకులు ముంత యాదయ్య, అంబదాస్ నాయక్, బంక వెంకటయ్య, , కొంగల అంజయ్య, ప్రకాష్ భాను, లింగమయ్య, విఘ్నేష్, సత్యం ఉన్నారు.

# రైతు సంక్షేమంలో దేశానికే ఆదర్శంగా తెలంగాణ మోడల్

- పంటలకు ధర భద్రత కల్పించాలి.. కేంద్రానికి మంత్రి తుమ్మల విజ్ఞప్తి
- రైతు భరోసా కింద రూ.35,839 కోట్లు జమ
- 25 లక్షల కుటుంబాలకు రుణమాఫీ

**హైదరాబాద్, వెలుతురు సెప్టెంబరు 18:**

హైదరాబాద్ హైటెక్‌సిటీలోని ట్రైడెంట్ హోటల్‌లో శుక్రవారం జరిగిన సదరన్ జోనల్ అగ్రికల్చర్ కాన్ఫరెన్స్‌లో రాష్ట్ర వ్యవసాయశాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు పాల్గొన్నారు. కేంద్ర వ్యవసాయ, రైతు సంక్షేమ శాఖ మంత్రి శివరాజ్‌సింగ్ చౌహాన్, కేంద్ర వ్యవసాయ శాఖ సహాయ మంత్రి భగీరథ్ చౌధరి, దక్షిణాది రాష్ట్రాల మంత్రులు, ఉన్నతాధికారులు, శాస్త్రవేత్తలు, రైతు ప్రతినిధులు ఈ సదస్సులో పాల్గొన్నారు. రైతు సంక్షేమమే తెలంగాణ ప్రభుత్వ తొలి ప్రాధాన్యమని మంత్రి తుమ్మల ఈ సందర్భంగా పునరుద్ఘాటించారు.

**పలు పథకాల్లో దేశంలోనే ప్రథమస్థానంలో తెలంగాణ**

రైతు సంక్షేమ పథకాల రూపకల్పన, అమలులో తెలంగాణ ప్రభుత్వం దేశంలోనే ప్రథమ స్థానంలో నిలిచిందని సదస్సులో ప్రస్తావనకు వచ్చింది. రైతు భరోసా, రుణమాఫీ, రైతు బీమా వంటి పథకాల అమలులో తెలంగాణ అనుసరిస్తున్న విధానాలు దేశానికే ఆదర్శంగా నిలుస్తున్నాయని పలువురు ప్రతినిధులు కొనియాడారు. రైతు నేస్తం సేవలను ప్రశంసించిన కేంద్ర మంత్రి.. కాఫీ టేబుల్ బుక్ ఆవిష్కరణ.తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన రైతు నేస్తం కార్యక్రమాన్ని కేంద్ర వ్యవసాయ మంత్రి శివరాజ్‌సింగ్ చౌహాన్ ప్రత్యేకంగా అభినందించారు. రైతులకు నిపుణుల సలహాలను నేరుగా చేరవేసే ఈ కార్యక్రమం దేశానికే ఆదర్శప్రాయమని కొనియాడారు. ఇదే సందర్భంగా రైతు నేస్తం 100 ఎపిసోడ్ల పూర్తి సందర్భంగా రూపొందించిన ప్రత్యేక కాఫీ టేబుల్ బుక్‌ను కేంద్ర మంత్రి చౌహాన్ ఆవిష్కరించారు.

**రాష్ట్రవ్యాప్తంగా ఎఫ్ఎఫ్ఎస్ అమలు చేస్తున్న ఏకైక రాష్ట్రం తెలంగాణ**

కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన ఫర్టిలైజర్ సేల్ ఫ్రేమ్‌వర్క్ (ఎఫ్ఎఫ్ఎస్)ను రాష్ట్రవ్యాప్తంగా పూర్తిస్థాయిలో అమలు చేస్తున్న ఏకైక రాష్ట్రంగా తెలంగాణ నిలిచిందని మంత్రి తుమ్మల తెలిపారు. రైతులకు దీర్ఘకాలిక ప్రయోజనం చేకూర్చే ఈ విధానానికి తెలంగాణ సానుకూలంగా స్పందించిందని, యూరియా యాప్ ద్వారా ఇప్పటికే సాధించిన విజయాన్ని ఈ కార్యక్రమానికీ కొనసాగిస్తామని వివరించారు.

**రూ.35,839 కోట్లు రైతు భరోసా**

రైతు భరోసా కింద ఎకరాకు ఏటా రూ.12 వేల చొప్పున అందిస్తున్నామని మంత్రి తెలిపారు. ఇప్పటివరకు రూ.35,839 కోట్లను రైతుల ఖాతాల్లో జమ చేసినట్లు వెల్లడించారు. 2026 వానాకాలంలో కేవలం తొమ్మిది రోజుల్లోనే 70.40 లక్షల పట్టాదారులకు రూ.8,759 కోట్లను నేరుగా ఖాతాల్లో జమ చేశామని చెప్పారు.

**25 లక్షల కుటుంబాలకు రుణమాఫీ**

రైతు రుణమాఫీ కింద ఒక్కో రైతు కుటుంబానికి రూ.2 లక్షల వరకు పంట రుణాలను మాఫీ చేశామని తెలిపారు. దాదాపు 25 లక్షల రైతు కుటుంబాలకు ప్రయోజనం కలిగేలా సుమారు రూ.21 వేల కోట్లు ఖర్చు చేసినట్లు పేర్కొన్నారు.

**42 లక్షల రైతులకు రైతు బీమా**

గత మూడేళ్లలో రైతు బీమా ప్రీమియంగా రూ.3,531 కోట్లు చెల్లించామని మంత్రి తెలిపారు. దీని ద్వారా 42 లక్షలకు పైగా రైతులకు భీమా సౌకర్యం వర్తింపచేసాము.

**సాంకేతికతతో పారదర్శకత**

వ్యవసాయ రంగంలో సాంకేతికత వినియోగాన్ని విస్తృతం చేస్తున్నామని తుమ్మల చెప్పారు. రైతు నేస్తం ద్వారా నిపుణుల సలహాలు అందిస్తున్నామని, యూరియా యాప్ ద్వారా ఎరువుల పంపిణీని సరళంగా, న్యాయంగా, పారదర్శకంగా అమలు చేస్తున్నామని తెలిపారు.

**ఆయిల్‌పామ్‌కు ధర భరోసా**

తెలంగాణలో ఆయిల్‌పామ్ సాగును పెద్దఎత్తున ప్రోత్సహిస్తున్నామని మంత్రి వెల్లడించారు. అదనంగా దాదాపు లక్ష హెక్టార్లను ఆయిల్‌పామ్ సాగులోకి తీసుకురాగా.. 72 వేల మంది రైతులు ఈ కార్యక్రమంలో భాగస్వాములయ్యారని తెలిపారు. తాజా ఆయిల్‌పామ్ గెలలకు (ఎఫ్ఎఫ్‌బీ) టన్నుకు రూ.25 వేల కనీస గ్యారంటీ ధర ప్రకటించాలని కేంద్రాన్ని కోరారు. క్రూడ్ పామ్ ఆయిల్ దిగుమతి సుంకాన్ని పునఃపరిశీలించాలని విజ్ఞప్తి చేశారు.

**మార్కెట్ ధర పడితే ప్రభుత్వ కొనుగోళ్లు**

ఎంఎస్‌పీ కంటే మార్కెట్ ధరలు తగ్గినప్పుడు రైతులను ఆదుకునేందుకు తెలంగాణ ప్రభుత్వం స్వయంగా కొనుగోళ్లు చేపట్టిందని తెలిపారు. మొక్కజొన్నకు




సుమారు రూ.6 వేల కోట్లు, జొన్నకు రూ.1,100 కోట్లకు పైగా విలువైన కొనుగోళ్లకు ఏర్పాట్లు చేసినట్లు చెప్పారు.

**కేంద్రం భాగస్వామ్యం కావాలి**

ఎంఎస్‌పీ అమలులో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు కలిసి బాధ్యత వహించాలని మంత్రి కోరారు. మొక్కజొన్న, జొన్నలను పీఎస్ఎస్ కింద నాఫెడ్ వంటి కేంద్ర సంస్థల ద్వారా సమర్థంగా కొనుగోలు చేయాలని సూచించారు. మార్కెట్ ధరలు ఎంఎస్‌పీ కంటే తగ్గిన సందర్భాల్లో 25 శాతం పీఎస్ఎస్ పరిమితిని సడలించాలని లేదా తొలగించాలని కోరారు. రాష్ట్రాలు అదనంగా చేపట్టే కొనుగోళ్ల ఖర్చులో కేంద్రం కూడా భాగస్వామ్యం కావాలని విజ్ఞప్తి చేశారు.

**'ఎల్‌నినో' సాయం ప్రత్యేకంగా**

వాతావరణ మార్పుల ప్రభావాన్ని ఎదుర్కొనేందుకు ప్రత్యేక చర్యలు అవసరమని తుమ్మల పేర్కొన్నారు. ఎల్‌నినో, అనిశ్చిత వర్షాలు, దీర్ఘకాలిక పొడి పరిస్థితులను దృష్టిలో ఉంచుకుని ప్రత్యేక 'ఎల్‌నినో అసిస్టెన్స్ ఫండ్' ఏర్పాటు చేయాలని కేంద్రాన్ని కోరారు. సూక్ష్మ సేద్యం, నీటి పొదుపు చర్యలకు కేంద్రం మరింత సహకారం అందించాలని విజ్ఞప్తి చేశారు.

**రాష్ట్రాల మధ్య సహకారానికి పిలుపు**

మంచి విధానాలను ఇచ్చిపుచ్చుకునే స్ఫూర్తితో అన్ని రాష్ట్రాలు ముందుకు సాగాలని మంత్రి తుమ్మల పిలుపునిచ్చారు. తెలంగాణకు మంచి విధానాలుంటే పంచుకునేందుకు సిద్ధంగా ఉందని, ఇతర రాష్ట్రాల విజయవంతమైన నమూనాలను నేర్చుకునేందుకూ సిద్ధమని తెలిపారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు సమన్వయంతో పనిచేస్తేనే రైతులకు మరింత ప్రయోజనం చేకూరుతుందని, రైతుల సాధికారత, వికసిత్ తెలంగాణ 2047, వికసిత్ భారత్ 2047 లక్ష్యాల సాధనకు అందరూ కలిసి కట్టుగా కృషి చేయాలని కోరారు.

# తుమ్మిడిహెట్టిపై కేంద్రాన్ని ఒప్పించండి

- రాష్ట్ర బీజేపీ నాయకులకు మంత్రి ఉత్తమ్ పిలుపు
- అవగాహనలేని రీ–ఇంజినీరింగ్‌తో కాళేశ్వరం గుండెకాయను కూల్చేశారు
- పదేళ్ల బీఆర్ఎస్ పాలనలో సాగునీటి రంగం భ్రష్టుపట్టింది
- రూ.38 వేల కోట్ల ప్రణాళికను లక్ష కోట్లకు మించిన అప్పుల భారంగా మార్చారు
- ఏటా రూ.15 వేల కోట్ల నుంచి రూ.16 వేల కోట్ల వరకు రుణ చెల్లింపులు
- రాజకీయ కక్ష లేదు.. మూడు బ్యారేజీలను శాస్త్రీయంగా పునరుద్ధరిస్తాం

**హైదరాబాద్, వెలుతురు సెప్టెంబర్ 18:**
ఉత్తర తెలంగాణ రైతాంగ భవిష్యత్తుతో ముడిపడిన తుమ్మిడిహెట్టి బ్యారేజీ నిర్మాణానికి కేంద్ర ప్రభుత్వం చొరవ తీసుకునేలా రాష్ట్ర బీజేపీ నాయకులు ఒత్తిడి తేవాలని రాష్ట్ర నీటిపారుదల, పౌర సరఫరాల శాఖ మంత్రి కెప్టెన్ ఎన్.ఉత్తమ్ కుమార్ రెడ్డి పిలుపునిచ్చారు. మహారాష్ట్రతో అవసరమైన అంతర్రాష్ట్ర అంగీకారం సాధించే బాధ్యతను కేంద్రం స్వీకరించేలా తెలంగాణ బీజేపీ నాయకులు తమ రాజకీయ పలుకుబడిని ఉపయోగించాలని సూచించారు. రాష్ట్రంలో విమర్శలు చేయడానికే పరిమితం కాకుండా, తెలంగాణ రైతుల ప్రయోజనాల కోసం ఢిల్లీని ఒప్పించడం ద్వారా తమ చిత్తశుద్ధిని నిరూపించుకోవాలని స్పష్టం చేశారు. ఎల్ నినో ప్రభావం, రాష్ట్రంలో సాగునీటి పరిస్థితులపై శాసనసభలో జరిగిన స్వల్పకాలిక చర్చకు మంత్రి సమాధానమిచ్చారు. ఈ సందర్భంగా తుమ్మిడిహెట్టి నుంచి కాళేశ్వరం వరకు, శ్రీశైలం నుంచి నాగార్జునసాగర్ వరకు, పాలమూరు–రంగారెడ్డి నుంచి రాజీవ్ భీమా, జవహర్ నెట్టెంపాడు, కల్వకుర్తి, కోయిల్‌సాగర్ వరకు రాష్ట్రంలోని ప్రధాన సాగునీటి పథకాల స్థితిగతులను సభ ముందుంచారు. పదేళ్ల బీఆర్ఎస్ పాలనలో జరిగిన తప్పిదాలను ప్రస్తావించిన సమయంలో ఆయన తీవ్ర ఆవేదనకు గురయ్యారు. తెలంగాణ రైతుల ఆశలకు ఆధారంగా నిలవాల్సిన నీటిపారుదల రంగాన్ని అప్పులు, అసంపూర్తి పనులు, సాంకేతిక వైఫల్యాల ఊబిలోకి నెట్టారని గద్గద స్వరంతో విమర్శించారు. తుమ్మిడిహెట్టి కేంద్రంగా రూపొందించిన డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ ప్రాణహిత–చేవెళ్ల పథకాన్ని వదిలిపెట్టడం దేశ సాగునీటి చరిత్రలోనే అతిపెద్ద వ్యూహాత్మక తప్పిదాల్లో ఒకటని ఉత్తమ్ పేర్కొన్నారు. అప్పటికే సుమారు రూ.2 వేల కోట్ల విలువైన పనులు చేపట్టిన పథకాన్ని సమగ్ర పరిశీలన లేకుండా పక్కనపెట్టి, ప్రాజెక్టు కేంద్రాన్ని మేడిగడ్డకు మార్చారని తెలిపారు. తుమ్మిడిహెట్టి వద్ద అందుబాటులో ఉన్న ప్రాణహిత జలాలను గ్రావిటీ ఆధారంగా శ్రీపాద ఎల్లంపల్లికి తరలించే అవకాశాన్ని సద్వినియోగం చేసుకుని ఉంటే, ఉత్తర తెలంగాణలో లక్షలాది ఎకరాలకు సాగునీరు అందేదని చెప్పారు.సుమారు రూ.38 వేల కోట్లతో పూర్తయ్యే అవకాశమున్న ప్రణాళికను అహంకార పూరితమైన రీ–ఇంజినీరింగ్‌తో లక్ష కోట్లకు మించిన ఆర్థిక భారంగా మార్చారని మంత్రి ఆరోపించారు. వ్యయాన్ని పెంచడం తప్ప ఆయకట్టుకు నమ్మకమైన నీరందించే వ్యవస్థను నిర్మించలేకపోయారని విమర్శించారు. భారీగా ప్రజాధనం వెచ్చించినప్పటికీ కాళేశ్వరం వ్యవస్థకు ఆరంభ ద్వారమైన మేడిగడ్డే కుంగిపోవడం గత పాలకుల అవగాహన లోపానికి, ప్రణాళికా వైఫల్యానికి నిలువెత్తు నిదర్శనమన్నారు."రాష్ట్ర ప్రజలను, మన పిల్లలను, రాబోయే తరాలను తాకట్టు పెట్టి 11 నుంచి 12 శాతం వడ్డీలకు అప్పులు తెచ్చారు. ఇప్పుడు కాళేశ్వరం రుణాల చెల్లింపుల కోసమే మా ప్రభుత్వం ఏటా నీటిపారుదల బడ్జెట్ నుంచి రూ.15 వేల కోట్ల నుంచి రూ.16 వేల కోట్ల వరకు భరించాల్సి వస్తోంది. ఇంతటి ఆర్థిక భారాన్ని మోపిన తరువాత కూడా రైతుకు నమ్మకమైన నీటి భద్రతను ఇవ్వలేకపోయారు" అని ఉత్తమ్ ధ్వజమెత్తారు. వేల కోట్ల రూపాయలు వెచ్చించి నిర్మించిన కాళేశ్వరం గుండెకాయ కళ్లముందే కుప్పకూలిపోయిందని మంత్రి ఆవేదన వ్యక్తం చేశారు. మేడిగడ్డ బ్యారేజీ పిల్లర్లు కుంగిపోయిన తరువాత కూడా గత పాలకులు తమ తప్పును అంగీకరించకుండా ప్రస్తుత ప్రభుత్వంపై ఎదురు దాడి చేయడం హాస్యాస్పదమన్నారు. డీపీఆర్‌లో పొందుపరిచిన సాంకేతిక ప్రమాణాలు, నిర్మాణ సమయంలో అనుసరించిన పునాది విధానం, నాణ్యత నియంత్రణ, నిర్వహణ నిర్ణయాలపై బీఆర్ఎస్ నాయకులు ప్రజలకు సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు. ఇది సాధారణ మరమ్మతుతో పరిష్కారమయ్యే లోపం కాదని, డిజైన్, నిర్మాణం, నాణ్యత, నిర్వహణ——అన్ని దశల్లోనూ తలెత్తిన తీవ్ర సమస్య అని వివరించారు.మేడిగడ్డ, అన్నారం, సుందిళ్ల బ్యారేజీలు ఒకదానిపై మరొకటి ఆధారపడిన క్యాస్కేడ్ వ్యవస్థగా పనిచేస్తాయని ఉత్తమ్ సభకు వివరించారు. మేడిగడ్డ వద్ద నీటిని నిల్వచేసి అవసరమైన హైడ్రాలిక్ హెడ్‌ను సృష్టించిన తరువాతే లక్ష్మీ పంప్‌హౌస్ ద్వారా అన్నారానికి ఎత్తిపోసే

వీలుంటుందని చెప్పారు. అక్కడి నుంచి సుందిళ్లకు, సుందిళ్ల నుంచి శ్రీపాద ఎల్లంపల్లికి నీటిని తరలించాల్సి ఉంటుందన్నారు.సెంట్రల్ వాటర్ అండ్ పవర్ రీసెర్చ్ స్టేషన్ ఆధ్వర్యంలో అవసరమైన క్షేత్రస్థాయి పరీక్షలు చేపట్టగా, పునరుద్ధరణ డిజైన్ల బాధ్యతను ఏఎఫ్ఆర్‌వై ఇండియా–ఐఐటీ బాంబే నిపుణులకు అప్పగించినట్లు తెలిపారు. పునాదుల స్థితి, సీపేజ్, అప్‌లిఫ్ట్ ప్రెజర్, కాంక్రీట్ నాణ్యత, స్టిల్లింగ్ బేసిన్, ఎనర్జీ డిసిపేషన్ వ్యవస్థలను శాస్త్రీయంగా పరిశీలించిన తరువాతే తుది పునరుద్ధరణ పనులు చేపడతామని చెప్పారు."మాకు రాజకీయ కక్ష లేదు. కాళేశ్వరం ప్రజల సొత్తు; అందులో ఖర్చయింది తెలంగాణ ప్రజల ధనం. అవసరమైన వ్యయం ఎంతైనా సరే, నిపుణుల సిఫారసులకు అనుగుణంగా మేడిగడ్డ, అన్నారం, సుందిళ్ల బ్యారేజీలను పునరుద్ధరించి ఉపయోగంలోకి తీసుకురావాలన్నదే మా సంకల్పం. ప్రజల ప్రాణాలు, ప్రాజెక్టు భద్రత విషయంలో మాత్రం ఎట్టి పరిస్థితుల్లోనూ రాజీపడబోము" అని ఉత్తమ్ ప్రకటించారు. పాలమూరు–రంగారెడ్డి ఎత్తిపోతల పథకం 90 శాతం పూర్తయిందన్న గత పాలకుల వాదనను మంత్రి తోసిపుచ్చారు. కొన్ని పంప్‌హౌస్‌లు లేదా రిజర్వాయర్ల నిర్మాణాన్నే మొత్తం ప్రాజెక్టు పురోగతిగా చూపడం సాంకేతికంగా సరికాదన్నారు. ఇంటేక్ వెల్, పంప్‌హౌస్ లు, విద్యుత్–యాంత్రిక వ్యవస్థలు, ప్రెజర్ మెయిన్లు, రిజర్వాయర్లు, కాలువల నెట్‌వర్క్, భూసేకరణ, పునరావాసం, పర్యావరణ అనుమతులు పూర్తయినప్పుడే ఒక ఎత్తిపోతల పథకం రైతుకు ప్రయోజనం అందిస్తుందని వివరించారు. పెండింగ్ అంశాలను పరిష్కరించి ప్రజా ధనం వృథా కాకుండా ఈ పథకాన్ని పూర్తి చేసే బాధ్యతను ప్రజా ప్రభుత్వం స్వీకరించిందన్నారు.శ్రీశైలం, నాగార్జునసాగర్ జలాశయాల నుంచి ఆంధ్రప్రదేశ్, తెలంగాణ వినియోగించిన నీటి వివరాలను మంత్రి సభ ముందుంచారు. తెలంగాణ తనకు లభ్యమైన నీటిని ఉపయోగించకుండా పొరుగు రాష్ట్రానికి వదిలేస్తోందన్న ప్రచారాన్ని గణాంకాలతో ఖండించారు. కృష్ణా జలాల్లో రాష్ట్రానికి న్యాయంగా దక్కాల్సిన ప్రతి చుక్క కోసం కృష్ణా నదీ యాజమాన్య బోర్డు, ట్రిబ్యునల్, కేంద్ర ప్రభుత్వం సహా అన్ని చట్టబద్ధ వేదికలపై బలమైన వాదనలు వినిపిస్తున్నామని తెలిపారు. ప్రస్తుత నీటి లభ్యత, తాగునీటి అవసరాలు, నిలబడిన పంటలు, జలాశయాల కనీస మట్టాలను పరిగణనలోకి తీసుకునే నీటి విడుదల నిర్ణయాలు తీసుకుంటున్నామని చెప్పారు.సీతారామ ప్రాజెక్టు నుంచి నాగార్జునసాగర్‌కు లింక్ కెనాల్ నిర్మించాలన్న సభ్యుల సూచనను ప్రభుత్వం గౌరవిస్తుందని ఉత్తమ్ తెలిపారు. ప్రతిపాదనలోని నీటి లభ్యత, భౌగోళిక పరిస్థితులు, ఆయకట్టు ప్రయోజనాలను నిపుణులు, విశ్వసనీయ కన్సల్టెంట్లతో అధ్యయనం చేయిస్తామని హామీ ఇచ్చారు. ఎల్ నినో సహజ వాతావరణ పరిణామమే అయినప్పటికీ, దాని ప్రభావాన్ని ఎదుర్కొనే సన్నద్ధత ప్రభుత్వ బాధ్యతని మంత్రి పేర్కొన్నారు. "తుమ్మిడిహెట్టి తెలంగాణకు ఒక ప్రాజెక్టు మాత్రమే కాదు; ఉత్తర తెలంగాణ రైతాంగం దశాబ్దాలుగా ఎదురుచూస్తున్న జలస్వప్నం. రాష్ట్ర బీజేపీ నాయకులు కేంద్రాన్ని కదిలించి, మహారాష్ట్రతో అంగీకారం సాధించేలా సహకరించాలి. మేము రాజకీయాలకు అతీతంగా కలిసి పనిచేయడానికి సిద్ధంగా ఉన్నాం. పాలకుల తప్పిదాలను సరిదిద్దుతూ, ప్రతి ప్రాజెక్టును రైతుకు ఫలితమిచ్చే జీవనధారగా తీర్చిదిద్దుతాం" మంత్రి కెప్టెన్ ఎన్.ఉత్తమ్ కుమార్ రెడ్డి ప్రకటించారు.

## ఎల్‌నినో ప్రభావాన్ని ముందుగానే
# గుర్తించి ముందస్తు చర్యలు

- రైతులు, తాగునీరు, పశుసంపద, విద్యుత్ రంగాలపై ప్రత్యేక దృష్టి
- 17 జిల్లాల్లో 20 నుంచి 46 శాతం వరకు తక్కువ వర్షపాతం
- ఎల్‌నినో పై స్వల్పకాలిక చర్చలో రెవెన్యూశాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి

**హైదరాబాద్ వెలుతురు సెప్టెంబర్ 18:**
ఎల్‌నినో ప్రభావంతో రాష్ట్రంలో వర్షపాతం లోటు ఏర్పడే అవకాశం ఉందని ముందుగానే గుర్తించిన రాష్ట్ర ప్రభుత్వం, ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి నాయకత్వంలో అన్ని రంగాలపై ముందస్తు ప్రణాళికతో పనిచేస్తోందని రాష్ట్ర రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి తెలిపారు. శుక్రవారం శాసన సభలో ఎల్‌నినోపై జరిగిన స్వల్పకాలిక చర్చలో మంత్రి మాట్లాడారు. ఎల్‌నినో గతంలో 1951, 1965, 1972, 1982, 1987, 2002, 2015 సంవత్సరాల్లో వచ్చినప్పటికీ ఈసారి మాత్రం చాలా క్లిష్టమైన పరిస్థితులు ఏర్పడ్డాయని అన్నారు. ఎల్‌నినో ప్రభావం వల్ల కొన్ని జిల్లాల్లో సాధారణ వర్షపాతం కంటే గణనీయమైన లోటు నమోదవుతోందని తెలిపారు. ఈ నెల 10వ తేదీ వరకు నమోదైన వివరాల ప్రకారం యాదాద్రి భువనగిరిలో 21 శాతం, హైదరాబాద్‌లో 22 శాతం, మెదక్‌లో 23 శాతం, వికారాబాద్‌లో 26 శాతం, మేడ్చల్–మల్కాజిగిరిలో 28 శాతం, జనగామలో 30 శాతం, ఆదిలాబాద్‌లో 31 శాతం, మహబూబ్‌నగర్‌లో 32 శాతం, భద్రాద్రి కొత్తగూడెం, నల్గొండలో 33 శాతం, సూర్యాపేటలో 34 శాతం, వరంగల్, ఖమ్మంలో 37 శాతం, నారాయణపేటలో 38 శాతం, నాగర్‌కర్నూల్‌లో 39 శాతం, వనపర్తిలో 41 శాతం, హనుమకొండలో 42 శాతం, జోగులాంబ గద్వాలలో 46 శాతం వరకు సాధారణం కంటే తక్కువ వర్షపాతం నమోదైందని వివరించారు. కొన్ని మండలాల్లో ఒకేసారి క్లౌడ్ బరెస్ట్ జరిగినట్లు ఒక నెలలో పడాల్సిన వర్షం ఒక గంటలో కురిస్తే రికార్డులలో వర్షపాతం నమోదైనా వాస్తవానికి ఆనీరు ప్రజలకు ఉపయోగపడదని వివరించారు.

### ముఖ్యమంత్రి స్థాయిలో ముందస్తు సమీక్షలు

ఎల్‌నినో ప్రభావాన్ని దృష్టిలో పెట్టుకుని గౌరవ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి గారు ఇప్పటికే ఉన్నతస్థాయి సమీక్షలు నిర్వహించారని , తక్కువ వర్షపాతం పరిస్థితుల్లో రైతులు ఏ పంటలు సాగు చేయాలి, అందుబాటులో ఉన్న నీటిని ఎలా వినియోగించుకోవాలి అనే అంశాలపై వ్యవసాయ శాస్త్రవేత్తలు, అధికారులతో మండలాలు, ప్రధాన గ్రామాల వారీగా సమీక్షలు నిర్వహించడం జరిగిందన్నారు. జూలై 17న జరిగిన రాష్ట్ర కేబినెట్ సమావేశంలో ఎల్‌నినో ప్రభావం, దాని వల్ల రాబోయే పరిణామాలపై సుదీర్ఘంగా చర్చించి కీలక నిర్ణయాలు

తీసుకున్నామని మంత్రి తెలిపారు. కేబినెట్ నిర్ణయాలకు అనుగుణంగా ఉమ్మడి జిల్లాల ఇన్‌చార్జి మంత్రులు ఆయా జిల్లాల్లో ఉన్నతస్థాయి సమీక్షలు నిర్వహించి, స్థానిక పరిస్థితులకు అనుగుణంగా నష్టనివారణ చర్యలు చేపట్టారని చెప్పారు.

### 33 లక్షల పంప్‌సెట్లకు నిరంతర విద్యుత్

వర్షాభావ పరిస్థితుల్లో పంటలను కాపాడుకునేందుకు రైతులు బోర్లపై ఆధారపడుతున్నారని, రాష్ట్రవ్యాప్తంగా సుమారు 33 లక్షల పంప్‌సెట్లు పనిచేస్తున్నాయని మంత్రి తెలిపారు. దీంతో విద్యుత్ వినియోగం అనూహ్యంగా పెరిగిందన్నారు. సెప్టెంబర్ 9న రాష్ట్ర విద్యుత్ డిమాండ్ సుమారు 19,575 మెగావాట్లకు చేరిందని, ఇలాంటి పరిస్థితుల్లోనూ రైతులకు విద్యుత్ సరఫరాలో ఇబ్బందులు లేకుండా చూడటా నికి ఉపముఖ్యమంత్రి, విద్యుత్ శాఖ మంత్రి భట్టి విక్రమార్క నేతృత్వంలో ప్రభుత్వం అన్ని చర్యలు తీసుకుంటోందని తెలిపారు.

### పశుసంపదపైనా ప్రత్యేక దృష్టి

ఎల్‌నినో ప్రభావం కేవలం వ్యవసాయం, తాగునీటికే పరిమితం కాదని, పశుసంపదపైనా ప్రభావం చూపే అవకాశం ఉందని మంత్రి అన్నారు. పశువులకు మేత, నీటి లభ్యత విషయంలో ఎలాంటి ఇబ్బందులు రాకుండా దీర్ఘకాలిక ప్రణాళికలు సిద్ధం చేయాలని కేబినెట్‌లోనే పశుసంవర్ధక, వ్యవసాయ శాఖలకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గారు ఆదేశాలు ఇచ్చారని తెలిపారు.

### కేంద్రం నుంచి అన్ని రంగాల్లో సహకారం అవసరం

ఎల్‌నినో ప్రభావాన్ని ఎదుర్కొనేందుకు కేంద్ర ప్రభుత్వం అన్ని విధాలా సహకరించాలని మంత్రి కోరారు. ఇప్పటికే రాష్ట్ర కేబినెట్ కేంద్ర సహకారం కోరుతూ తీర్మానం చేసిందని, ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి కేంద్ర ప్రభుత్వ పెద్దల దృష్టికి ఈ అంశాన్ని తీసుకెళ్లారని తెలిపారు. తెలంగాణ ప్రజలను ఎల్‌నినో ప్రభావం కాపాడేందుకు రాష్ట్ర ప్రభుత్వం తన వంతు బాధ్యతగా ముందస్తు చర్యలు తీసుకుంటోందని కేంద్ర ప్రభుత్వం కూడా పెద్దన్న పాత్ర పోషించి అన్ని రంగాల్లో రాష్ట్రానికి పూర్తి సహకారం అందించాలని మంత్రి పొంగులేటి కోరారు. రాజకీయాలకు అతీతంగా రాష్ట్ర ప్రజల ప్రయోజనాల కోసం అందరూ కలిసి పనిచేయాల్సిన సమయం మంత్రి పేర్కొన్నారు.

# ట్రాన్స్‌కో ఉద్యోగి కుటుంబానికి ₹1 కోటి బీమా చెక్కు
## అందజేసిన డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క

**హైదరాబాద్ వెలుతురు సెప్టెంబర్ 18:**
విధులు ముగించుకుని ఇంటికి వెళ్తుండగా జరిగిన రోడ్డు ప్రమాదంలో అకాల మరణం చెందిన టీజీ ట్రాన్స్‌కో ఉద్యోగి మహమ్మద్ ముజాహిద్ కుటుంబానికి రాష్ట్ర ఉపముఖ్యమంత్రి, ఇంధన శాఖ మంత్రి మల్లు భట్టి విక్రమార్క రూ. 1 కోటి ప్రమాద బీమా చెక్కును అందజేశారు. అసెంబ్లీలోని తన చాంబర్‌లో మృతుడి తల్లి (నామిని)కి ఈ పరిహారాన్ని స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా ఆధ్వర్యంలో డిప్యూటీ సీఎం చేతుల మీదుగా అందజేశారు. రంగారెడ్డి జిల్లా కొత్తూరులోని 132 కేవీ సబ్‌స్టేషన్‌లో జూనియర్ లైన్‌మన్ గా పనిచేస్తున్న మహమ్మద్ ముజాహిద్ (26) 2025 నవంబర్ 5న నైట్ షిఫ్ట్ ముగించుకుని బైక్‌పై ఇంటికి వెళ్తుండగా జరిగినరోడ్డు ప్రమాదంలో ప్రాణాలు కోల్పోయారు. రాష్ట్ర ప్రభుత్వం, టీజీ ట్రాన్స్‌కో ఉద్యోగులకు ఎస్‌బీఐ శాలరీ ప్యాకేజీ కింద కల్పిస్తున్న ప్రమాద బీమా పథకంలో భాగంగా బాధితుడి కుటుంబ సభ్యులు 2026 ఫిబ్రవరిలో క్లెయిమ్ కోసం దరఖాస్తు చేసుకున్నారు. శాఖాపరమైన ప్రక్రియ వేగవంతం చేసి, ఆగస్టు 20న రూ. 1 కోటి పరిహారాన్ని మృతుడి తల్లి

ఖాతాకు సకాలంలో జమ అయ్యేలా అధికారులు చర్యలు తీసుకున్నారు. ఈ కార్యక్రమంలో ట్రాన్స్కో సీఎండీ కృష్ణ భాస్కర్ పాల్గొన్నారు.

# ఖేలో ఇండియా యూత్ గేమ్స్ నిర్వహణపై సి.ఎస్ సమీక్ష

**హైదరాబాద్, వెలుతురు సెప్టెంబర్ 18:**
డిసెంబర్ 11 వ తేదీనుండి 22 వ తేదీ వరకు రాష్ట్రంలో నిర్వహించే ఖేలో ఇండియా యూత్ గేమ్స్ ను విజయ వంతంగా నిర్వహించేందుకు సమన్వయంతో కృషిచేయాలని రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి సంజయ్ జాజు అన్నారు. ఖేలో ఇండియా యువజన క్రీడల ఏర్పాట్లపై నేడు డా. బీఆర్ అంబేద్కర్ రాష్ట్ర సచివాలయంలో ఉన్నత స్థాయి సమీక్ష సమావేశం నిర్వహించారు. రాష్ట్ర ప్రభుత్వ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి జయేష్ రంజన్. స్పోర్ట్స్ కార్పొరేషన్ ఎండి సోని బాలాదేవి, కళాశాల, సాంకేతిక విద్యా శాఖ కమిషనర్ దేవసేన, జీహెచ్ఎంసీ కమిషనర్ కర్ణన్, ఐ.టి శాఖ జాయింట్ సెక్రెటరీ అనుదీప్ దురిశెట్టి, రైతు డిస్కోమ్ ఎండి ముషారఫ్ అలీ, హెచ్ ఎండీఏ కమీషనర్ సర్ఫరాజ్ అహ్మద్ తదితర సీనియర్ అధికారులు ఈ సమావేశానికి హాజరయ్యారు. ఈ సందర్భంగా సి.ఎస్ సంజయ్ జాజు మాట్లాడుతూ, ఈ డిసెంబర్ 11 నుండి 22 వ తేదీ వరకు హైదరాబాద్ తోపాటు మరో ఐదు నగరాల్లో ఈ ఖేలో ఇండియాయూత్ గేమ్స్ ను నిర్వహిస్తున్నట్టు వెల్లడించారు. హైదరాబాద్ తోపాటు హన్మకొండ, కరీంనగర్, నిజామాబాద్, మహబూబ్ నగర్, ఖమ్మం జిల్లాల్లో ఈ పోటీలను నిర్వహిస్తున్నామని తెలిపారు. 18 ఏళ్ల లోపు వయస్సు ఉన్న క్రీడాకారులు పాల్గొనే ఈ క్రీడా పోటీలు, దేశంలో జాతీయ క్రీడల అనంతరం అంతే ప్రాధాన్యత పోటీలని అన్నారు. మొత్తం 27 స్పోర్ట్స్ ఈవెంట్ లో 6050 మంది క్రీడాకారులు పాల్గొంటారని వివరించారు. వీటిలో 14 వ్యక్తిగత క్రీడా విభాగాలు, 6 విభాగాలు టీమ్ ఈవెంట్లు, మరో

ఆరు ఇతర క్రీడా ఈవెంట్లు ఉంటాయనాను. ఈ ఖేలో ఇండియా యూత్ గేమ్స్ ను విజయవంతంగా నిర్వహించేందుకు రాష్ట్ర ముఖ్యమంత్రి చైర్మన్ గా, రాష్ట్ర క్రీడా శాఖ మంత్రి కో–చైర్మన్ గా మొత్తం 18 మంది తోకూడిన ఆర్గనైజింగ్ కమిటీ ఏర్పాటు చేశామని వెల్లడించారు. దీనితోపాటు 28 ఉన్నతాధికారులతో కూడిన ఎక్సిక్యూటివ్ కమిటీ, మరో 18 ప్రత్యేక కమిటీలను ఏర్పాటు చేశామని సంజయ్ జాజు వెల్లడించారు.

# మార్తాండ నగర్‌లో ఘనంగా కుంకుమ పూజ, దీపారాధన

**మార్తాండ నగర్ వెలుతురు సెప్టెంబర్ 18:**
మార్తాండ నగర్‌లో వినాయక నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా శుక్రవారం గణపతికి ప్రత్యేకంగా కుంకుమ పూజ, దీపారాధన కార్యక్రమాలను భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కాలనీవాసులు పెద్ద సంఖ్యలో పాల్గొని గణనాథునికి ప్రత్యేక పూజలు చేశారు.మహిళలు, పిల్లలు, పెద్దలు ఉత్సాహంగా పా ని కుంకుమ పూజ నిర్వహించడంతో పాటు అనంతరం సామూహికంగా దీపారాధన చేశారు. భక్తు ల గణపతి నామస్మరణతో మార్తాండ నగర్‌లో ఆధ్యా త్మిక వాతావ

రణం నెలకొంది.కాలనీవాసులందరూ కలిసికట్టుగా కార్యక్రమంలో పాల్గొని పూజా కార్యక్రమాల ను విజయ వంతంగా నిర్వహించారు. భక్తి, ఐక్యత తో ఎంతో చక్కగా సాగిన ఈ కార్యక్రమం అందరినీ ఆకట్టుకుంది. అనంతరం భక్తులకు ప్రసాదం పంపిణీ చేశారు.

# స్వర్ణ పథకం సాధించిన తెలంగాణ సోషల్ వెల్ఫేర్ రెసిడెన్షియల్ డిగ్రీ కాలేజీ ఫర్ ఉమెన్ విద్యార్థిని

**హైదరాబాద్ వెలుతురు సెప్టెంబర్ 18:**
**37వ దక్షిణ భారత జూనియర్ అథ్లెటిక్స్ ఛాంపియన్‌షిప్ 2026 పాండిచ్చేరి గాంధీ స్టేడియంలో వైభవంగా జరిగాయి యొక్క విభాగంలో ఇబ్రహీంపట్నం తెలంగాణ సోషల్ వెల్ఫేర్ డిగ్రీ కాలేజ్ ఫర్ ఉమెన్ విద్యార్థిని శ్రీ తేజ బంగారు పథకం సాధించింది 4964 పాయింట్లు సాధించి ఘనవిజయం సాధించింది**

# హిందూ పండగలు, ఉత్సవాలకు ఇబ్బందులు కలిగించొద్దు

- అసెంబ్లీ మీడియా పాయింట్ లో పాయల్ శంకర్ బీజేఎల్పీ డిప్యూటీ ఫ్లోర్ లీడర్, ఆదిలాబాద్ ఎమ్మెల్యే

**హైదరాబాద్ వెలుతురు సెప్టెంబర్ 18:**
గణేష్ నిమజ్జన ఉత్సవాల సందర్భంగా సౌండ్ సిస్టమ్‌లకు అనవసరమైన నియమ నిబంధనలు విధించి ఉత్సవాల నిర్వహణకు ఇబ్బందులు కలిగించవద్దని ప్రభుత్వాన్ని, రాష్ట్ర డీజీపీని బీజేఎల్పీ డిప్యూటీ ఫ్లోర్ లీడర్, ఆదిలాబాద్ ఎమ్మెల్యే పాయల్ శంకర్ కోరారు.అసెంబ్లీ ప్రాంగణంలో రాష్ట్ర డీజీపీని కలిసి గణేష్ నిమజ్జన ఉత్సవాలపై ప్రజలు, నిర్వాహకులు ఎదుర్కొంటున్న సమస్యలను వివరించిన ఎమ్మెల్యే పాయల్ శంకర్, జిల్లా ఎస్పీలకు తక్షణమే స్పష్టమైన ఆదేశాలు జారీ చేయాలని విజ్ఞప్తి చేశారు.హిందూ పండగలు, ఉత్సవాలు మన దేశ సంస్కృతి, సంప్రదాయాలకు ప్రతీకలని, వాటిని భక్తిశ్రద్ధలతో నిర్వహించుకునేలా ప్రభుత్వం సహకరించాల్సిన అవసరం ఉందన్నారు. గత ప్రభుత్వ హయాంలో కూడా హిందూ ఉత్సవాల సందర్భంగా ఇలాంటి ఆంక్షలు, నిబంధనలతో ప్రజలు ఇబ్బందులు ఎదుర్కొన్నారని పేర్కొన్నారు.ఇకనైనా హిందూ పండగలు, సంప్రదాయాలకు గౌరవం, కీర్తి పెరిగేలా ప్రభుత్వాలు వ్యవహరించాలని పాయల్ శంకర్ కోరారు. గణేష్ నిమజ్జన ఉత్సవాలు ప్రశాంతంగా, భక్తిశ్రద్ధలతో నిర్వహించుకునేందుకు పోలీసు శాఖ తగిన సహకారం అందించాలని

ఆయన విజ్ఞప్తి చేశారు.

# మిల్లర్ల సమస్యలకు సానుకూల పరిష్కారం దిశగా ప్రభుత్వం

- మంత్రివర్గ ఉపసంఘంతో రైస్ మిల్లర్ల ప్రతినిధుల భేటీ
- సహృద్భావ వాతావరణంలో విస్తృత చర్చలు
- రైతుల ప్రయోజనాలు–ప్రజాధన పరిరక్షణతో మిల్లింగ్ రంగానికి భరోసా
- మిల్లర్లను ప్రత్యర్థులుగా కాదు.. భాగస్వాములుగా చూస్తాం
- నాలుగైదు రోజుల్లో మరోసారి భేటీ.. తుది నిర్ణయానికి రంగం సిద్ధం
- మంత్రి కెప్టెన్ ఎన్. ఉత్తమ్ కుమార్ రెడ్డి

**హైదరాబాద్, వెలుతురు సెప్టెంబర్ 18:**

రైస్ మిల్లర్లు సమ్మెకు దిగిన నేపథ్యంలో నెలకొన్న పరిస్థితికి సామరస్యపూర్వక పరిష్కారం కనుగొనే దిశగా రాష్ట్ర ప్రభుత్వం కీలక అడుగు వేసింది. తెలంగాణ రాష్ట్ర అసెంబ్లీ ప్రాంగణంలో మంత్రివర్గ ఉపసంఘం, రైస్ మిల్లర్స్ అసోసియేషన్ ప్రతినిధుల మధ్య శుక్రవారం జరిగిన సమావేశం అత్యంత ప్రాధాన్యతను సంతరించుకుంది. పరస్పర విశ్వాసం, సహృద్భావ వాతావరణంలో జరిగిన ఈ చర్చల్లో మిల్లర్లు ఎదుర్కొంటున్న సమస్యలను ప్రభుత్వం సావధానంగా విని, నిబంధనల పరిధిలో సానుకూల పరిష్కారం చూపేందుకు సంసిద్ధత వ్యక్తం చేసింది.రాష్ట్ర నీటిపారుదల, పౌర సరఫరాల శాఖామంత్రి కెప్టెన్ ఎన్. ఉత్తమ్ కుమార్ రెడ్డి అధ్యక్షతన జరిగిన ఈ సమావేశంలో ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క, పరిశ్రమలు–ఐటీ శాఖామంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు, ప్రభుత్వ సలహాదారులు వేం నరేందర్ రెడ్డి, సుదర్శన్ రెడ్డి, పౌర సరఫరాల శాఖ కమిషనర్ స్టీఫెన్ రవీంద్ర, డైరెక్టర్ శ్యామ్ ప్రసాద్, అదనపు డైరెక్టర్ రోహిత్ పాల్గొన్నారు. రైస్ మిల్లర్స్ అసోసియేషన్ తరఫున తూడి దేవేందర్ రెడ్డి, గంప నాగేందర్, మోహన్ రెడ్డి, గణపతి రెడ్డి తదితరులు హాజరయ్యారు.పెనాల్టీలు, టెండర్ ధాన్యం ధరలు, స్టాక్ వ్యత్యాసాలు, సరఫరా గడువు పొడిగింపు, క్షేత్రస్థాయిలో ఎదురవుతున్న ఇతర ఇబ్బందులను మిల్లర్ల ప్రతినిధులు మంత్రివర్గ ఉపసంఘం దృష్టికి తీసుకువచ్చారు. వారి అభ్యంతరాలు, ఆందోళనలను మంత్రులు ఓపికగా విని, అంశాలవారీగా అధికారులతో చర్చించారు.ఈ సందర్భంగా మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ, మిల్లర్లను ప్రభుత్వం ప్రత్యర్థులుగా కాకుండా ధాన్యం కొనుగోలు–మిల్లింగ్ వ్యవస్థలో కీలక భాగస్వాములుగా చూస్తోందని స్పష్టం చేశారు. ఈ అంశానికి రాజకీయాలతో సంబంధం లేదని, రైతులు, ప్రభుత్వం, మిల్లర్లు ఒకే వ్యవస్థలో భాగస్వాములనే భావనతో సమస్యను పరిష్కరించాలని సూచించారు."మిల్లర్ల వినతులను సానుకూల దృక్పథంతో పరిశీలిస్తాం. ప్రభుత్వ పరిధిలో ఏమి చేయగలమో అన్ని కోణాల్లో ఆలోచిస్తాం. మిల్లర్లపై అనవసరమైన భారం మోపాలన్న ఉద్దేశం ప్రభుత్వానికి లేదు. అదే సమయంలో రైతుల నుంచి ధాన్యం కొనుగోలు చేసేందుకు ప్రభుత్వం చేసిన వాస్తవ వ్యయాన్ని, ప్రజాధనాన్ని విస్మరించలేం" అని మంత్రి పేర్కొన్నారు.రైతుల నుంచి ధాన్యం కొనుగోలు చేసేందుకు పౌర సరఫరాల సంస్థ బ్యాంకుల నుంచి అప్పులు తీసుకుంటోందని, ఆ నిధులతో రైతులకు కనీస మద్దతు ధర చెల్లించి ధాన్యాన్ని మిల్లర్లకు అప్పగిస్తున్నామని వివరించారు. రైతులకు చెల్లించిన కనీస మద్దతు ధరతోపాటు బ్యాంకులకు చెల్లిస్తున్న వడ్డీని కూడా పరిగణనలోకి తీసుకోవాల్సి ఉంటుందని చెప్పారు."టెండర్ ధాన్యం ధర రెండు నెలల క్రితం నిర్ణయించినది కావచ్చు. కానీ ఆ తర్వాత కూడా పౌర సరఫరాల సంస్థ బ్యాంకులకు నిరంతరంగా వడ్డీ చెల్లిస్తూనే ఉంది. రైతులకు చెల్లించిన మద్దతు ధర,

దానిపై ప్రభుత్వం భరించిన వడ్డీ కంటే తక్కువ ధరను నిర్ణయించడం సాధ్యం కాదు. ప్రభుత్వం ఖర్చు చేసిన వాస్తవ మొత్తాన్ని తిరిగి రాబట్టుకోవడమే మా ఉద్దేశం. అంతకు మించి మిల్లర్లపై భారం వేయాలన్న ఆలోచన లేదు" అని మంత్రి ఉత్తమ్ స్పష్టం చేశారు.ప్రస్తుతం మిల్లర్లు ప్రస్తావిస్తున్న పెనాల్టీలను గత ప్రభుత్వం విధించిందని మంత్రి గుర్తుచేశారు. అయితే అవి గత ప్రభుత్వ నిర్ణయాలంటూ సమస్యను పక్కన పెట్టబోమని, మిల్లర్ల ప్రస్తుత ఇబ్బందులను సానుకూల దృక్పథంతో పరిశీలిస్తామని భరోసా ఇచ్చారు. పెనాల్టీలు, పెండింగ్ సరఫరాలు, స్టాక్ వ్యత్యాసాలు, వడ్డీ భారంతో సహా అన్ని అంశాలను సమగ్రంగా అధ్యయనం చేసి, ప్రభుత్వ నిబంధనలకు లోబడి సాధ్యమైన పరిష్కారం కనుగొంటామని తెలిపారు.ఏడాది, రెండేళ్లుగా పెండింగ్‌లో ఉన్న సరఫరాల కారణంగా పౌర సరఫరాల సంస్థపై వడ్డీ భారం పెరిగిన విషయాన్ని కూడా మిల్లర్లు అర్థం చేసుకోవాలని కోరారు. ప్రభుత్వానికి, మిల్లర్లకు మధ్య ఎవరికీ వ్యక్తిగత ప్రయో జనాలు లేవని, రైతుల సంక్షేమం, ప్రజాధన పరిరక్షణ, మిల్లింగ్ రంగం స్థిరత్వం అనే మూడు లక్ష్యాల మధ్య సమతుల పరిష్కారమే ప్రభుత్వ ధ్యేయమని స్పష్టం చేశారు. సమస్య పరిష్కారంపై ప్రభుత్వం పూర్తి చిత్తశుద్ధితో ముందుకొస్తున్నందున మిల్లర్లు ప్రస్తుత సమ్మెను విరమించి, నాలుగైదు రోజుల సమయం ఇవ్వాలని మంత్రి కోరారు. ఈ వ్యవధిలో పౌర సరఫరాల శాఖ కమిషనర్ మిల్లర్ల వినతులను, ఉన్న పరిష్కార మార్గాలను సమ గ్రంగా పరిశీలించాలని సూచించారు.అధికారుల స్థాయి లో ప్రాథమిక కసరత్తు పూర్తయిన తరువాత మిల్లర్ల ప్రతినిధులతో మరోసారి సమావేశమై తుది నిర్ణయానికి రావాల ని సమావేశంలో నిర్ణయించారు. సమస్యను సాగదీయకుండా, ఏకపక్ష నిర్ణయాలకు తావివ్వకుండా, పరస్పర ఆమోదయోగ్యమైన పరిష్కారాన్ని సాధించాలన్న సంక ల్పాన్ని ప్రభుత్వం వ్యక్తం చేసింది.భిన్నాభిప్రాయాలను ఘర్ష ణగా మార్చకుండా, ఒకే వ్యవస్థలోని భాగస్వాములుగా పరిష్కరించాలన్న ప్రభుత్వ దృక్పథానికి ఈ సమావేశం అద్దం పట్టింది. రైతుల ప్రయోజనాలను కాపాడుతూనే రైస్ మిల్లర్ల మనోభావాలు, ఆర్థిక ఇబ్బందులను గౌరవిస్తూ ముందుకు సాగుతామని మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి స్పష్టం చేశారు.

# నిరంకుశ నిజాంను ఆదర్శంగా తీసుకుంటూ కాంగ్రెస్, బీఆర్ఎస్ ప్రజాధనాన్ని, భూములను దోచుకుంటున్నాయి

- బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు ఎన్. రాంచందర్ రావు ఫైర్
- నాడు నిజాంను కేసీఆర్ పొగిడితే.. నేడు అసెంబ్లీ సాక్షిగా రేవంత్ రెడ్డి కీర్తించడం సిగ్గుచేటు
- ప్రపంచ కుబేరుడైన నిజాంలా తాము దేశంలోనే ధనికులు కావాలనేదే వారిద్దరి ఏకైక లక్ష్యం
- కేసీఆర్ ప్రభుత్వంలో భూదోపిడీతో పాటు, కాంగ్రెస్ '22ఏ' భూకుంభకోణాలపై సమగ్ర విచారణ జరపాలి
- వచ్చే ఎన్నికల్లో బీజేపీ ఒంటరిగానే పోటీ.. అధికారంలోకి రాగానే భూకబ్జాలపై విచారణ జరిపి తీరుతాం

**న్యూఢిల్లీ వెలుతురు సెప్టెంబర్ 18:**

తెలంగాణ అసెంబ్లీలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మాట్లాడిన మాటలు, రాష్ట్ర రాజకీయాల్లో బీఆర్ఎస్–కాంగ్రెస్ నేతలు పరస్పరం చేసుకుంటున్న ఆరోపణలు చూస్తుంటే ఆ రెండు పార్టీల అసలు నైజం ఏమిటో ప్రజలు స్పష్టంగా గమనించాల్సిన అవసరం ఉందని భారతీయ జనతా పార్టీ తెలంగాణ రాష్ట్ర అధ్యక్షుడు ఎన్. రాంచందర్ రావు పేర్కొన్నారు. శుక్రవారం న్యూఢిల్లీలో నిర్వహించిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడారు. గతంలో కేసీఆర్ పదేపదే నిజాంను మంచి పరిపాలకుడని, గొప్ప పనులు చేశాడని కీర్తిస్తే.. మొన్న అసెంబ్లీలో

ప్రస్తుత సీఎం రేవంత్ రెడ్డి సైతం నిజాం చాలా గొప్ప మనిషంటూ పొగడ్తలతో ముంచెత్తడం ఈ రెండు పార్టీల వక్ర వైఖరికి నిదర్శనమని మండిపడ్డారు.నాడు నిజాం నిరంకుశ పాలనలో పల్లెల్లో కనీసం ఆడబిడ్డలు బతుకమ్మను కూడా ఆడుకోలేని పరిస్థితులు ఉండేవని ఆయన గుర్తుచేశారు. జలియన్ వాలాబాగ్ తరహాలోనే పరకాల, జోడేఘాట్, గుండ్రాంపల్లి, వెయ్యి ఊడల మర్రి (నిర్మల్) వంటి అనేక ప్రాంతాల్లో ప్రజలను విచక్షణా రహితంగా కాల్చిచంపిన రక్తచరిత్ర నిజాం సర్కారుదని ఆవేదన వ్యక్తం చేశారు. అలాంటి క్రూరమైన నిజాంను నేడు ప్రజాస్వామ్య పాలనలో ఇద్దరు ముఖ్యమంత్రులు ఆదర్శంగా తీసుకుంటున్నారంటే అంతకంటే దారుణం మరొకటి ఉండదని మండిపడ్డారు. నాటి నిజాం ప్రపంచంలోనే అత్యంత సంపన్నుడిగా (రిచెస్ట్ మ్యాన్ ఇన్ ది వరల్డ్) ఉండేవాడని.. ఆయన తరహాలోనే తాము కూడా దేశంలోనే అత్యంత ధనికులుగా (రిచెస్ట్ మెన్ ఇన్ ది కంట్రీ) మారాలన్న దురాశతోనే కేసీఆర్, రేవంత్ రెడ్డిల ప్రభుత్వాలు ప్రజాధనాన్ని, భూములను విచ్చలవిడిగా దోచుకున్నాయని విమర్శించారు.గత బీఆర్ఎస్ ప్రభుత్వంలో కేసీఆర్ నిజాం సొమ్మును, పేద ప్రజల భూములను దోచుకున్నారని, దాదాపు 500 ఎకరాల విలువైన భూములను కొల్లగొట్టారని స్వయంగా అసెంబ్లీలో సీఎం రేవంత్ రెడ్డే వెల్లడించారని రాంచందర్ రావు ప్రస్తావించారు. అదే సమయంలో రేవంత్ రెడ్డి ప్రభుత్వం, వారి మంత్రులు సైతం '22ఏ' (నిషేధిత జాబితా) ముసుగులో ప్రైవేటు భూములను కబ్జా చేస్తూ భారీ భూకుంభకోణాలకు పాల్పడుతున్నారనేది బహిరంగ వాస్తవమని ఆరోపించారు. ఒకరు నిజాం భూములను, పేదల ఆస్తులను కాజేశారని మరొకరు చెబుతుంటే.. ఇంకొకరు 22ఏ నిబంధనలను అడ్డం పెట్టుకుని వేల కోట్ల భూములను ఆక్రమిస్తున్నారని పరస్పరం బట్టబయలు చేసుకుంటున్నారన్నారు. ఈ నేపథ్యంలో కేసీఆర్, రేవంత్ రెడ్డిలు రాజకీయాల్లోకి రాకముందు వారి ఆస్తులు, కుటుంబ ఆస్తులు ఎంత.. నేడు వారి ఆస్తుల విలువ ఎంత అనేది ఎన్నికల అఫిడవిట్ల ద్వారా తెలంగాణ ప్రజలకు స్పష్టమైన సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు.అసెంబ్లీ సాక్షిగా జరిగిన ఈ భూదోపిడీ ఆరోపణలపై తక్షణమే సమగ్ర విచారణ జరపాలని శ్రీ రాంచందర్ రావు డిమాండ్ చేశారు. ఈ విచారణ కేవలం కేసీఆర్ హయాంలో జరిగిన 500 ఎకరాల కుంభకోణానికే పరిమితం కాకుండా.. కాంగ్రెస్ పాలనలో '22ఏ' నిషేధిత జాబితా పేరుతో సాగుతున్న భూకబ్జాలపై కూడా నిష్పక్షపాతంగా జరగాలన్నారు. ఈ రెండు ప్రభుత్వాలు ప్రజలను దోచుకోవడమే పనిగా పెట్టుకున్నాయని, వారి సొంత కుటుంబాలు, వ్యక్తిగత సంక్షేమం కోసమే తప్ప ప్రజల బాగోగుల గురించి ఏనాడూ ఆలోచించలేదని ఆగ్రహం వ్యక్తం చేశారు. భారతీయ జనతా పార్టీకి ఎవరితోనూ పొత్తులు ఉండబోవని, వచ్చే ఎన్నికల్లో ఒంటరిగానే బరిలోకి దిగుతుందని స్పష్టం చేశారు. వచ్చేది బీజేపీ ప్రభుత్వమేనని, ప్రస్తుత పాలకులు ఈ భూకుంభకోణాలపై నిజాయితీగా విచారణ జరపకపోతే.. రేపు బీజేపీ అధికారంలోకి వచ్చిన వెంటనే గత, ప్రస్తుత ప్రభుత్వాల భూదోపిడీలపై సమగ్ర విచారణ జరిపించి దోషులను చట్టం ముందు నిలబెడతామని హెచ్చరించారు.

# కాంగ్రెస్ నేతలారా... ఎందుకీ సిద్దిపేట డ్రామాలు?

- ఆధారాలన్నీ ఉన్నాయని సీఎం చెప్పారు కదా?
- వెంటనే చర్యలు తీసుకోవాల్సింది పోయి కాంగ్రెస్ నేతలను ఉసిగొల్పడమేందుకు
- అసలు మీ దగ్గర ఆధారాలున్నాయా? లేక రాజకీయ డ్రామాలకు తెరలేపారా
- ఆధారాలుంటే భూములను స్వాధీనం చేసుకుని చర్యలు తీసుకోండి
- కేసీఆర్ కుటుంబంసహా భూములను కబ్జా చేసి బీఆర్ఎస్ నేతలపై చర్యలు తీసుకునే దమ్ముందా?
- చేతగాక 6 గ్యారంటీలపై ప్రజల దృష్టిని మళ్లించేందుకు డ్రామాలాడుతున్నారా
- కేసీఆర్ తో డీల్ సెట్ చేసుకోవడానికే అసెంబ్లీలో 'సెట్'(స్పెషల్ ఎంక్వైరీ కమిషన్) వేశారా?
- కేసీఆర్ పుట్టుకతోనే వందల ఎకరాల యజమాని కానేకాదని ఎన్నికల అఫిడవిట్ తోనే తేలిపోయింది
- కేసీఆర్ గతమంతా అక్రమాలు, అవినీతి, భూదందాలే
- కాంగ్రెస్, బీఆర్ఎస్ దొందూ దొందే
- పరస్పర ఆరోపణలతో ప్రజా సమస్యలను డైవర్ట్ చేస్తున్నరు
- 6 గ్యారంటీలను పక్కదారి పట్టిస్తున్నరు
- ప్రజలు అన్నీ గమనిస్తున్నారు

- బీఆర్ఎస్ భూదోపిడీపై త్వరలోనే దండయాత్ర చేస్తాం
- ఆ భూముల్లో కాషాయ జెండాలు పాతి పేదలకు పంచుతాం
- బీజేపీ అధికారంలోకి వస్తే...బీఆర్ఎస్ తోపాటు కాంగ్రెస్ భూదోపిడీ, అవినీతిపైనా విచారణ జరిపిస్తాం
- కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్

**కరీంనగర్ వెలుతురు సెప్టెంబర్ 18:**

# జపాన్‌లో తెలంగాణ యువతకు ఉద్యోగ అవకాశాలు

- TOMCOM – POGLI మధ్య కీలక ఒప్పందం
- మంత్రి వివేక్ వెంకటస్వామి సమక్షంలో MoU సంతకం

**హైదరాబాద్, వెలుతురు సెప్టెంబర్ 18:**

జపాన్‌లో తెలంగాణ యువతకు నైపుణ్య ఆధారిత ఉపాధి అవకాశాలను కల్పించేందుకు తెలంగాణ ఓవర్సీస్ మ్యాన్‌పవర్ కంపెనీ లిమిటెడ్ (టాంకాం) కీలక ముందడుగు వేసింది. జపాన్‌కు చెందిన POGLI Co. Ltdతో టాంకాం (TOMCOM) శుక్రవారం సచివాలయంలో అవగాహన ఒప్పందం (ఎంవోయూ) కుదుర్చుకుంది. శక్తి, గనుల శాఖ మంత్రి వివేక్ వెంకటస్వామి, శక్తి శాఖ కార్యదర్శి దాసరి హరిచందన సమక్షంలో ఈ ఒప్పందం జరిగింది.టాంకాం ఎండీ కాంతి వెస్లీ, POGLI Co. Ltd వ్యవస్థాపకులు, CEO డా. కరుణ్ మల్హోత్రా ఒప్పందంపై సంతకాలు చేశారు. జపాన్‌లోని కంపెనీలలో ఉద్యోగ అవకాశాలను గుర్తించడం, సంబంధాలను ఏర్పరచుకోవడం పోగ్లీ బాధ్యత కాగా.. అభ్యర్థుల ఎంపిక, రిజిస్ట్రేషన్, ప్రాథమిక స్క్రీనింగ్, డాక్యుమెంటేషన్, జపనీస్ భాషా శిక్షణ, ప్రీ–డిపార్చర్ శిక్షణను టాంకాం చేపట్టనుంది.జపాన్‌లో ఉద్యోగాలకు అవసరమైన ట్రేడ్ నైపుణ్యాలు, జపనీస్ భాషా ప్రావీణ్యం, అక్కడి పని సంస్కృతి, జీవన విధానంపై అవగాహన కల్పించేలా రెండు సంస్థలు కలిసి శిక్షణ విధానాన్ని రూపొం

దించనున్నాయి. తొలుత జపాన్‌లోని కన్సాయ్ ప్రాంతంలో ఉద్యోగ అవకాశాలపై దృష్టి సారించి, అనంతరం ఇతర ప్రాంతాలకు విస్తరించనున్నారు. తొలి ఏడాదిలో 400 నుంచి 500 మంది తెలంగాణ యువతకు జపాన్‌లో ఉద్యోగాలు కల్పించే దిశగా సంస్థలు పనిచేయనున్నాయి. జపాన్‌లో ఉద్యోగాల కోసం ఆసక్తి ఉన్న తెలంగాణ యువతకు టాంకాం ఇప్పటికే జపనీస్ భాషలో శిక్షణ అందిస్తోంది. విదేశాల్లో తెలంగాణ యువతకు సురక్షితమైన, పారదర్శకమైన, దీర్ఘకాలిక ఉపాధి అవకాశాలు కల్పించడమే ప్రభుత్వ లక్ష్యమని ఈ సందర్భంగా మంత్రి వివేక్ వెంకటస్వామి తెలిపారు. జపాన్ సహా ప్రపంచవ్యాప్తంగా నైపుణ్యం కలిగిన తెలంగాణ యువతకు అవకాశాలు కల్పించేలా టాంకాం చర్యలు కొనసాగిస్తుందని మంత్రి తెలిపారు.

# మహేశ్వర్‌రెడ్డికి మంత్రి పొన్నం ప్రభాకర్ కౌంటర్

- కేంద్రం నుంచి తెలంగాణకు ఏం సహకారం చేస్తారో చెప్పాలి: మంత్రి

**హైదరాబాద్ వెలుతురు సెప్టెంబర్ 18:**

రాష్ట్రంలో నెలకొన్న కరువు, తాగునీటి సమస్యలపై ప్రతిపక్షాలు ప్రభుత్వాన్ని విమర్శించడం కాకుండా కేంద్రం నుంచి తెలంగాణకు ఎలాంటి సహకారం తీసుకొస్తారో చెప్పాలని మంత్రి పొన్నం ప్రభాకర్ బీజేపీ శాసనసభాపక్ష నేత ఏలేటి మహేశ్వర్‌రెడ్డిని కోరారు.ఎల్‌నినో ప్రభావంతో ఏర్పడుతున్న పరిస్థితుల్లో కేంద్ర ప్రభుత్వం ఏ విధంగా స్పందిస్తుందో, జాతీయ విపత్తుగా పరిగణించి తెలంగాణకు ఎలాంటి నిధులు, సహాయం అందిస్తుందో బీజేపీ నేతలు స్పష్టం చేయాలని అన్నారు. ప్రభుత్వాన్ని విమర్శించడమే లక్ష్యంగా కాకుండా రాష్ట్ర ప్రయోజనాల కోసం మాట్లాడాలని సూచించారు.రైతుల సమస్యలపై ఇప్పటికే వ్యవసాయ శాఖ ద్వారా అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని, పంచాయతీరాజ్ శాఖ ఆధ్వర్యంలో 'జలసిరి' కార్యక్రమాన్ని చేపట్టామని మంత్రి తెలిపారు. ప్రభుత్వం తరఫున అన్ని రకాల సహాయక చర్యలు కొనసాగుతున్నాయని చెప్పారు. రైతులు ఇబ్బందులు ఎదుర్కొంటున్న నేపథ్యంలో ఆరుతడి పంటలు సాగు చేసుకోవాలని సూచిస్తున్నామని పేర్కొన్నారు.

### తమ్మిడిహట్టి పూర్తికి సహకరించాలి

ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లాకు చెందిన నలుగురు బీజేపీ ఎమ్మెల్యేలు తమ్మిడిహట్టి ప్రాజెక్టు విషయంలో కేంద్రంపై ఒత్తిడి తీసుకురావాలని పొన్నం ప్రభాకర్ కోరారు. తమ్మిడిహట్టి నిర్మాణం ద్వారా ఆదిలాబాద్ జిల్లాకు నీరు అందించాలన్నదే రాష్ట్ర ప్రభుత్వ ఆలోచన అని తెలిపారు.తమ్మిడిహట్టి కోసం తాము గతంలో బురదలో తిరుగుతూ, పడవల్లో ప్రయాణిస్తూ క్షేత్రస్థాయిలో పర్యటించామని మంత్రి గుర్తుచేశారు. ఆ సమయంలో మహేశ్వర్‌రెడ్డి, హరీశ్‌రావు, రామారావులు తమకు స్వాగతం పలికారని చెప్పారు. అప్పట్లో వారు కాంగ్రెస్ పార్టీలో ఉన్నారని పేర్కొన్నారు.తమ్మిడిహట్టి విషయంలో రాజకీయాలకు అతీతంగా ప్రాజెక్టును పూర్తి చేయాలన్నదే తమ ఉద్దేశమని స్పష్టం చేశారు. గతంలో జరిగిన తప్పులను సరిదిద్దే ఆలోచనతోనే ప్రభుత్వం ముందుకు సాగుతోందన్నారు.

### తెలంగాణపై కేంద్రం బాధ్యత తీసుకోవాలి

రాష్ట్రంలో తాగునీటి సమస్యలు కూడా ఉన్నాయని, వాటి పరిష్కారానికి కేంద్రం నుంచి

ఎలాంటి సహకారం అందిస్తారో బీజేపీ నేతలు చెప్పాలని పొన్నం ప్రభాకర్ అన్నారు. తెలంగాణ ఏర్పడినప్పటి నుంచి కేంద్రం రాష్ట్రంపై వివక్ష చూపుతోందని కాంగ్రెస్ నేతలు తరచూ ఆరోపిస్తున్న నేపథ్యంలో, రాష్ట్రానికి నిధులు, ప్రాజెక్టుల విషయంలో కేంద్రం బాధ్యతగా వ్యవహరించాల్సిన అవసరం ఉందని అన్నారు.బడ్జెట్‌లో తెలంగాణకు అన్యాయం జరిగిందని రాష్ట్ర శాసనసభలో తీర్మానం చేసినప్పుడు చర్చకు అవకాశం ఇవ్వలేదని, బీసీలకు అన్యాయం జరుగుతోందని చర్చించిన సమయంలో బీజేపీ సభ్యులు వాకౌట్ చేశారని మంత్రి ఆరోపించారు.తెలంగాణపై కేంద్ర ప్రభుత్వానికి పెద్దన్నగా బాధ్యత లేదా అని ప్రశ్నించిన పొన్నం ప్రభాకర్, తెలంగాణ బిడ్డగా రాష్ట్ర అభివృద్ధికి మహేశ్వర్‌రెడ్డి కృషి చేయాలని సూచించారు.

# మోదీజీ థ్యాంక్స్

- ఆ తరువాత కాలంలో కేంద్రానికి ప్రతిపాదనలు కూడా పంపలేదు
- పేదవాడికి ఇండ్లు దక్కకుండా అన్యాయం చేసింది
- కాంగ్రెస్ ప్రభుత్వం అర్హులైన పేదలకు ఇండ్లను కేటాయించాలని కోరిన బండి సంజయ్ కుమార్

**హైదరాబాద్ వెలుతురు సెప్టెంబర్ 18:**

ప్రధానమంత్రి ఆవాస్ యోజన పథకం కింద తెలంగాణలోని గ్రామీణ ప్రాంతాలకు 2 లక్షల ఇండ్లను కేంద్రం మంజూరు చేసింది. ఈ మేరకు కేంద్ర వ్యవసాయ, గ్రామీణాభివృద్ధి శాఖ మంత్రి శివరాజ్ సింగ్ చౌహాన్ ప్రకటించడంపట్ల కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ హర్షం వ్యక్తం చేశారు. ప్రధానమంత్రి నరేంద్రమోదీ, వ్యవసాయ, గ్రామీణాభివృద్ధి శాఖ మంత్రి శివరాజ్ సింగ్ చౌహాన్ లకు కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ మేరకు ఒక ప్రకటన విడుదల చేశారు. ఇప్పటికే రాష్ట్రంలోని పట్టణ ప్రాంతాల్లోని పేదల కోసం 1.13 లక్షల ఇండ్లను కేంద్రం మంజూరు చేసిందని తెలిపారు. తెలంగాణలోని అర్హులైన పేదలందరికీ ప్రధానమంత్రి ఇందిరా ఆవాస్ యోజన కింద ఇండ్లను మంజూరు చేసేందుకు నరేంద్రమోదీ, శివరాజ్ సింగ్ చౌహాన్ సానుకూలంగా ఉన్నారని తెలిపారు. అందులో భాగంగానే 2 లక్షల ఇండ్లను మంజూరు చేసిందని పేర్కొన్నారు. అయితే కాంగ్రెస్ కార్యకర్తలకు, అనుయాయులకు కాకుండా అర్హులైన,

ఇల్లులేని పేదలకు మాత్రమే ఆయా ఇండ్లను నిర్మించి ఇవ్వాలని కోరారు. గత బీఆర్ఎస్ ప్రభుత్వం పేదలకు ఇండ్లు రాకుండా తీవ్ర అన్యాయం చేసిందన్నారు. కేంద్రం మంజూరు చేసిన ఇండ్ల పైసలను సైతం దారి మళ్లించిందని గుర్తు చేశారు. ఆనాడు తెలంగాణ నుండి ప్రతిపాదనలు పంపితే 10 లక్షల ఇండ్లను సైతం కేంద్రం నుండి మంజూరు చేయించేందుకు సిద్ధమని నాటి బీఆర్ఎస్ ప్రభుత్వాన్ని కోరినా, బీజేపీకి, మోదీకి పేరొస్తుందని ఓర్వలేక కనీసం కేంద్రానికి ప్రతిపాదనలు కూడా పంపలేదని పేర్కొన్నారు.

# రాష్ట్రంలో ఎల్‌నినో పరిస్థితుల వల్ల ఏర్పడిన వర్షపాతం లోటు పరిస్థితిపై ముసాయిదా తీర్మానం – 2026

**• భట్టి విక్రమార్క రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి**

**హైదరాబాద్ వెలుతురు సెప్టెంబర్ 18:**

రాష్ట్రంలో 2026 నైరుతి రుతుపవనాల కాలంలో ఎల్‌నినో పరిస్థితుల కారణంగా తీవ్రమైన వర్షపాతం లోటు తలెత్తింది. సెప్టెంబర్‌లో రుతుపవనాలు మరింత బలహీన పడుతాయని భారత వాతావరణ శాఖ అంచనాలున్నాయి. 2026 జూన్ 1 నుంచి సెప్టెంబర్ 16 వరకు రాష్ట్రంలో సాధారణంగా కురవాల్సిన 664.5 మి.మీ. వర్షపాతానికి గాను 536.5 మి.మీ. మాత్రమే నమోదైంది. 20 శాతం లోటు ఏర్పడింది. రాష్ట్రంలోని 33 జిల్లాల్లో 19 జిల్లాలు వర్షాభావ కేటగిరీలో ఉన్నాయి. కొన్ని ప్రాంతాల్లో తీవ్ర వర్షాభావం నెలకొంది. వర్షపాతం లోటు, వర్షాల మధ్య వ్యవధి ఎక్కువగా ఉండటంతో పంటల సాగు విస్తీర్ణం తగ్గింది. రాష్ట్రంలో వానాకాలం సాధారణ పంటల సాగు విస్తీర్ణం 139.29 లక్షల ఎకరాలుంటే, కేవలం 88 శాతం విస్తీర్ణంలోనే పంటలు సాగయ్యాయి. వరి సాగు విస్తీర్ణం దాదాపు 18 శాతం తగ్గింది. పంట మొలకెత్తకపోవటంతో పలుమార్లు విత్తనాలు వేయాల్సి రావటంతో రైతులు, కౌలు రైతులపై పెట్టుబడి భారం ఎక్కువైంది. 2026 సెప్టెంబర్ 15 నాటికి రాష్ట్రంలోని ప్రధాన జలాశయాల్లో 585 టీఎంసీల సామర్థ్యానికి గాను 241 టీఎంసీల లైవ్ స్టోరేజ్ మాత్రమే ఉంది. గత ఏడాది ఇదే రోజున 497 టీఎంసీల నీటి నిల్వలున్నాయి. ప్రాజెక్టుల్లో నీటి మట్టం తగ్గటంతో, ప్రస్తుతం అందుబాటులో ఉన్న నీటిని తాగునీటి అవసరాలకు రిజర్వు చేసుకోవాల్సి ఉంది. ఇప్పుడున్న నీటి నిల్వలు యాసంగి పంటలకు సాగునీటిని అందించేందుకు సరిపోవు. భూగర్భ జలాలు తగ్గటం, చెరువులు, కుంటల్లో ఆశించిన నీటి లభ్యత లేనందున తాగునీటి కొరత తలెత్తే అవకాశముంది. వర్షాభావ పరిస్థితులు రైతులు, వ్యవసాయ కార్మికులు, గ్రామీణ ఉపాధి, పశుసంపద, పశుగ్రాసం లభ్యతపై ప్రభావం చూపుతున్నాయి. సాగునీరు, తాగునీటి సరఫరాకు భూగర్భ జలాలు, విద్యుత్తుపై ఆధారపడే పరిస్థితి పెరుగుతోంది. ఇప్పుడున్న పరిస్థితిని అంచనా వేసిన రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యామ్నాయ పంటల ప్రణాళిక రూపొందించింది. తాగునీటి సరఫరా, నీటి వనరుల పరిరక్షణ, సాగుకు అవసరమైన విద్యుత్తు సరఫరాకు అవసరమైన ఉపశమన చర్యలు చేపడుతోంది. పరిస్థితుల తీవ్రత దృష్ట్యా రాష్ట్ర ప్రభుత్వానికి కేంద్ర ప్రభుత్వం తగిన సహాయ సహకారాలను అందించాల్సిన అవసరముంది.

**అందువల్ల సభ్యులందరి మద్దతుతో ఈ సభ ఏకగ్రీవంగా తీర్మానిస్తున్న అంశాలు**

**రాష్ట్రంలో నెలకొన్న వర్షభావ పరిస్థితుల నుంచి ఉపశమన చర్యలు, అధిగమించే చర్యలకు కేంద్ర ప్రభుత్వం తక్షణమే తగినంత సహాయం అందించాలని తెలంగాణ శాసనసభ ఏకగ్రీవంగా కోరుతోంది.**

1. ఎల్ నినో పరిస్థితులను క్షేత్రస్థాయిలో అంచనా వేసేందుకు కేంద్ర ప్రభుత్వ ప్రతినిధి బృందాన్ని వీలైనంత త్వరగా రాష్ట్రానికి పంపించాలి. జాతీయ విపత్తు ప్రతిస్పందన నిధి (NDRF) నుంచి తగిన సాయం మంజూరు చేయాలి. రాష్ట్ర విపత్తు ప్రతిస్పందన నిధి (SDRF)లో కేంద్ర వాటాను సత్వరమే విడుదల చేయాలి.

2. పంట నష్టం/ఇన్‌పుట్ సబ్సిడీ, తాగునీరు, పశుగ్రాసం, పశు సంపద పరిరక్షణ, భూగర్భ జలాల పునరుద్ధరణ, చెరువులు, ఇతర జల వనరుల పునరుద్ధరణతో పాటు ఉపశమన చర్యలకు తగిన సహాయం అందించాలి. అవసరమైతే అందుకు వీలుగా నిబంధనలను సడలించాలి.

3. VB-G RAM G పథకంలో 125 రోజుల ఉపాధికి అదనంగా మరో 50 రోజుల ఉపాధి కల్పించాలి. VB-G RAM G పై ఖర్చు పెట్టే వ్యయాన్ని మొత్తం కేంద్ర ప్రభుత్వమే భరించాలి. రాష్ట్రంలో అమల్లో ఉన్న 60 రోజుల సీజనల్ సస్పెన్షన్ కాలాన్ని సడలించాలి. గ్రామీణ కుటుంబాలకు ఉపాధి భద్రత కల్పించేందుకు లేబర్ బడ్జెట్‌ను తగినంతగా పెంచాలి.

4. రాష్ట్రానికి అవసరమైన ఎరువులను తగినంతగా, సకాలంలో కేటాయించాలి. ప్రభావిత జిల్లాలకు ముందుగానే రేక్‌ల ద్వారా సరఫరా చేయాలి. పర్ డ్రాప్ మోర్ క్రాప్ (PDMC) కింద కేటాయింపులను

పెంచి డ్రిప్ ఇరిగేషన్‌ను వేగంగా విస్తరించాలి. మిషన్ ఫర్ ఇంటిగ్రేటేడ్ డెవెలప్మెంట్ ఆఫ్ హార్టికల్చర్ ( MIDH) కింద కూరగాయల సాగు విస్తీర్ణం పెంపునకు ఆర్థిక సహాయం అందించాలి. ప్రత్యామ్నాయ పంటల విత్తనాలను సబ్సిడీపై సరఫరా చేయాలి.

5. తెలంగాణకు అదనంగా 1,500 మెగావాట్ల విద్యుత్తు కేటాయించాలి. కేంద్ర విద్యుత్ ఉత్పత్తి సంస్థల్లో కేటాయించకుండా ఉన్న కోటా నుంచి దీన్ని అందించాలి. విండో–I కింద 5 మిలియన్ టన్నుల బొగ్గు లింకేజీ నిర్ధారించి రాష్ట్ర విద్యుత్ ఉత్పత్తి కేంద్రాలకు రేక్‌ల లభ్యతను పెంచాలి. విద్యుత్తు ట్రాన్స్ మిషన్ ఛార్జీలను సడలించి, అవసరమైన సాయం అందించాలి.

6. తాగు, సాగు నీటి అవసరాలు, కరువు నివారణ చర్యలకు కేంద్ర ప్రభుత్వం రూ.20 వేల కోట్ల ప్రత్యేక సహాయ ప్యాకేజీ మంజూరు చేయాలి. చెరువులు, నీటి వనరుల పునరుజ్జీవనం, పురోగతిలో ఉన్న సాగునీటి ప్రాజెక్టులను వేగంగా పూర్తి చేయడానికి వివిధ కేంద్ర పథకాల కింద తగిన సహాయం అందించాలి.

7. 2026–27 ఆర్థిక సంవత్సరానికి ఎఫ్ఆర్‌బీఎం (FRBM) రుణ పరిమితిని జీఎస్‌డీపీలో 3 శాతం నుంచి 3.5 శాతా నికి పెంచాలి. తద్వారా ఉపశమన, నివారణ చర్యలకు అవసరమైన అదనపు వ్యయాన్ని రాష్ట్రం భరించేందుకు అవకాశం కల్పించాలి.

8. రైతులు, బలహీన వర్గాల కుటుంబాలను ఆదుకోవడంతో పాటు తక్షణ సహాయ చర్యలు చేపట్టేందుకు కేంద్ర పథకాలు, కేంద్ర ప్రాయోజిత పథకాల కింద అదనపు ఆర్థిక సాయం అందించాలి. అందుకు అవసరమైన తీరుగా నిబంధనలను సడలించాలి.

Edited, Printed, Published and Owner by BAKKA YADAIAH, Published & Printed at SRI SHANTHI PUBLICATIONS H.No. 7-2-31/221/2, S.V. Colony, Bairamalaguda, Saroornagar, Mdl.R.R. DIST, Telangana-79. EDITORG BAKKA YADAIAH, R.N.I. TEL TEL /2019 / 78609. Cell:91773 87328, Email: velthurunewspaper@gmail.com